ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

https://prajakalam.com
RNI No.TELTEL/2010/33275

# ప్రజా కలం

PRAJA KALAM Telugu Daily
తెలుగు దినపత్రిక

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds
&
Public Notice
Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్
సంప్రదించండి
9010972526

గురువారం | 10-04- 2025 సంపుటి: 16 , సంచిక: 10, నిజామాబాద్ పేజీలు: 12, వెల: 3/- ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆

Circulated to Hyderabad,Ranagareddy,Nizamabad, Warangal, Mulugu, Shadnagar, Yadadri, Nalgonda, karimnagar, khammam, Medak, Sangareddy, Siddipet, Medchal, Jagityal,Vemulawada



## దేశానికే తెలంగాణ

# ఆదర్శం

### కులగణనకు ఏఐసీసీ అగ్రనేత రాహుల్ కితాబు

అహ్మదాబాద్, ఏప్రిల్ 9 : తెలంగాణలో పూర్తి చేసిన కులగణన దేశానికే ఆద ర్శమని ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. అహ్మదాబాద్ లో జరుగుతున్న కాంగ్రెస్ జాతీయ కార్యవర్గ సమావేశాల్లో ఆయన మాట్లాడా రు. తెలంగాణ రోల్ మోడల్ తో దేశంలోనేఓ అద్భుత చట్టం తెస్తామని చెప్పారు. కులగణన చేపట్టడం వల్ల అనేక విషయాలు తెలిశాయన్నారు. అక్కడి ప్రజల్లో 90% మంది అణగారిన వర్గాలకు చెందిన వారని తేలిందని అన్నారు. చిన్న చిన్న పనులు చేసుకొనే ఎక్కువ మంది బతుకుతున్నారని చెప్పారు. కులగ ణన వల్ల తెలంగాణలోని సంపదంతా కార్పొరేట్ వర్గాల వద్దే ఉందని తేలిందన్నారు. తాము అధికారంలోకి రాగానే దేశ వ్యాప్తంగా కుల గణన చేపడతామని, తెలంగాణ రోల్ మోడల్ గా ఓ అద్భుతమైన చట్టాన్ని తీసుకొస్తామని వివరించా రు. 24 గంటలూ దళితులు, ఆదివాసీలు, ఓబీసీల గురించి మాట్లాడే మోదీ ఆ వర్గాలకు చేసిందేమీ లేదని అన్నారు. తన మిత్రులైన అంబానీ, అదానీకే దేశ సంపదను దోచి పెడుతున్నారని ఆరోపించారు.

తరువాయి 2వ పేజీలో...

మా సీఎం అక్కడ 42% రిజర్వేషన్లు ఇస్తున్నరు
అక్కడ 90% మంది అణగారిన వర్గాల వారే
చిన్న చిన్న పనులతోనే ఎక్కువ మంది బతుకుతున్నరు
మేం అధికారంలోకి వస్తే దేశవ్యాప్తంగా కులగణన చేస్తం
తెలంగాణ రోల్ మోడల్గా ఓ అద్భుతమైన చట్టం తెస్తం
అహ్మదాబాద్ సభలో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ

### ఆంగ్లేయులను తరిమినట్టుగా బీజేపీపై పోరాడుదాం



తెలంగాణలో బీజేపీని అడుగు పెట్టనియ్య
మిగతా రాష్ట్రాల్లోనూ కట్టడి చేయాలె
రాహుల్ ఆలోచనతోనే ముందుకు వెళ్తం
10 నెలల్లో 21 వేల కోట్ల రైతు రుణమాఫీ చేశాం
దేశంలోనే మొదటి సారిగా కులగణన పూర్తి చేశాం
అహ్మదాబాద్ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి

2లో

## ప్రభాకర్‌రావుకు

# బిగుస్తున్న ఉచ్చు

### ప్రభాకర్ రావు పాస్‌పోర్ట్ రద్దు

### క్లైమాక్స్‌కు చేరుకున్న ఫోన్ ట్యాపింగ్ కేసు

హైదరాబాద్, ఏప్రిల్ 9: తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు పాస్‌పోర్ట్ రద్దు అయ్యింది. ఈ మేరకు హైదరాబాద్ పోలీసులకు పాస్‌పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా సమాచారం అందించింది. ప్రభాకర్‌రావుపై రెడ్ కార్నర్ నోటీస్ జారీతో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. అమెరికాలో స్థిరపడేందుకు గ్రీన్‌కార్డు కోసం ప్రభాకర్‌రావు దరఖాస్తు చేసుకున్నారు. గతంలోనే పాస్ పోర్ట్‌ను జప్తు చేస్తున్నట్లు ప్రకటించడంతో గ్రీన్‌కార్డ్ లభించలేదని తెలిసింది. మరోవైపు అమెరికా కాన్సులేట్, కేంద్రం సహకారంతో ఇండియాకు రప్పించేందుకు తెలంగాణ పోలీసులు ఏర్పాట్లు ముమ్మరం చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇప్పటికే జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ పోలీసులు సుదీర్ఘంగా విచారణ కొనసాగిస్తున్నారు. ఈ కేసులో శ్రవణ్‌రావును కీలక సూత్రధారిగా భావించిన పోలీసులు.. ఇప్పటికే మూడు సార్లు ఆయనను విచారించారు. అలాగే ఈ



కేసులో ప్రధాన నిందితుడు ప్రభాకర్ రావు ప్రస్తుతం అమెరికాలో ఉన్నారు. ఆయనను హైదరాబాద్‌కు రప్పించేందుకు అనేక ప్రయత్నాలు చేసినప్పటికీ ఆయన మాత్రం ఇక్కడకు రాలేదు. ఈ క్రమంలో ప్రభాకర్ రావు పాస్ట్‌పోర్టును రద్దు చేస్తున్నట్లు పాస్‌పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా.. హైదరాబాద్ పోలీసులకు సమాచారం ఇచ్చింది.

తరువాయి 2వ పేజీలో...




## ఇసుక అక్రమ రవాణా

# ఆగేదెన్నడు..?

- వీడీసీ ఆధ్వర్యంలో టెండర్లు...
- పట్టించుకోని అధికారులు
- విడిసిల దౌర్జన్యం అరికట్టాలని ప్రజల డిమాండ్
- మామూళ్ల మత్తులో అధికారులు..??

రాయికల్, ఏప్రిల్ 9 (ప్రజాకలం ప్రతినిధి) : రాయికల్ మండలంలో అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట పడడం లేదు. ప్రభుత్వ నిబంధనలు అతిక్రమించి గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో గత రెండు నెలల క్రితం ఇసుక అక్రమ రవాణాకు టెండర్లు వేసిన విషయం తెలిసిందే. అయితే ఇది అధికారులకు తెలిసినప్పటికీ తమకేమీ పట్టనట్టుగా వ్యవహరిస్తున్నారని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. కాగా ప్రభుత్వం ఎన్ని రకాల చట్టాలు తెచ్చినా, ఎన్ని సంస్కరణలు చేసినా గ్రామాల్లో మాత్రం అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట పడడం లేదు. ఇసుకను ఆన్ లైన్ పద్ధతిలో కొనుగోలు చేయాల్సి

తరువాయి 2వ పేజీలో...

## మళ్లీ ముదిరిన మంచు

# ఫ్యామిలీ వివాదం

- మీడియా ముందు మంచు సంచలన వ్యాఖ్యలు
-నాకు న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తా
- సినీ నటుడు మంచు మనోజ్
-మూడు ఎఫ్ఐఆర్లు అయినా ఒక్క ఛార్జ్ షాట్ ఫైల్ చేయలేదు
-జల్‌పల్లిలో మోహన్ బాబు ఇంటి ముందు మనోజ్ ధర్నా
-కుటుంబంతో కలిసి జల్‌పల్లి నివాసానికి మంచు మనోజ్
-మనోజ్ వస్తున్నాడన్న సమాచారంతో భారీ పోలీసు బందోబస్తు
-గతకొన్ని రోజులుగా బయట ఉంటున్న మనోజ్
-తాను ఊరిలో లేనప్పుడు తన వస్తువులన్నీ ఎత్తుకెళ్లారని ఆరోపణ



మహేశ్వరం, ఏప్రిల్ 09,(ప్రజా కలం) మూడు ఎఫ్ఐఆర్లు అయినా పహాడీ షరీఫ్ ఇన్స్పెక్టర్ ఒక్క ఛార్జ్ షాట్ ఫైల్ చేయలేదని మంచు మనోజ్ పోలీసులను ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంచు మనోజ్ మాట్లాడుతూ ఏప్రిల్ 1న పాప పుట్టినరోజు కోసం జైపూర్ వెళ్ళాను.. అదేరోజు నా ఇంట్లో విధ్వంసం చేశారు. ఈ గొడవలను కావాలనే ఫ్యామిలీ గొడవగా మార్చి పిచ్చోల్లను చేస్తున్నారని మంచు మనోజ్ ఆరోపించారు. మాది ఆస్తి గొడవ కాదు. స్టూడెంట్ విషయాల్లో స్టార్ట్ అయిన గొడవ ఇది అని అన్నారు. తన ఇంట్లో జరిగిన బీభత్సంపై పోలీసులకు ఫిర్యాదు చేస్తే మీరు ఇక్కడ ఉండడం లేదు కదా నిర్లక్ష్యంగా మాట్లాడుతున్నారని అన్నారు. ఇప్పటివరకు మూడు ఎఫ్ఐఆర్లు అయినా పహాడీ షరీఫ్ ఇన్స్పెక్టర్ ఒక్క ఛార్జ్ షాట్ ఫైల్ చేయలేదని తెలిపారు.

తరువాయి 2వ పేజీలో...

# సుద్దపూస మాటలొద్దు కేటీఆర్

### హెచ్సీయూకు ఇవ్వాల్సిన 134 ఎకరాలు టీఎన్జీవోలకు ఇచ్చింది కేసీఆర్

### ఇప్పుడు తానే భూమిని కాపాడినట్టు కేటీఆర్ చెప్తుండు - బీజేపీ ఎంపీలు రఘునందన్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి

హైదరాబాద్, ఏప్రిల్ 9 (ప్రజాకలం ప్రతినిధి): హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను తానే కాపాడినట్టు మాజీ మంత్రి కేటీఆర్ సుద్దపూస మాటలు మాట్లాడుతున్నారని బీజేపీ ఎంపీలు రఘునందన్ రావు, కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. హెచ్ సీయూ భూముల విషయంలో చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి నివాసంలో తెలంగాణ బీజేపీ ఎంపీలు సమావేశం అయ్యారు. ఈ మీటింగ్ కు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, రఘునంద న్ రావు, ఈటల రాజేందర్, హెచ్ సీయూ వీసీ జగదీశ్వర్ రావు హాజరయ్యారు. అనంతరం మీడియాతో మాట్లాడిన రఘునందన్ రావు సెంట్రల్ యూనివర్సిటీతో నాటి ఉమ్మడి ఏపీ ప్రభుత్వం 534 ఎకరాలు తీసుకుంటూ అగ్రి మెంట్ చేసుకుందని దాంట్లో 397 ఎకరాలు మాత్రమే



తిరిగి యూనివర్సిటీకి బదలాయిం చిందని అన్నారు. మిగతా 137 ఎకరాలు రిజి స్ట్రేషన్ చేయలేదన్నారు. అయితే యూనివర్సిటీ కి ఇవ్వాల్సిన 134 ఎకరాలను కేసీఆర్ టీఎన్జీవోలకు ఇచ్చారని అన్నారు. నిజంగా బీఆర్ఎస్ కు విద్యార్థులపై, యూనివర్సిటీపై ప్రేమ ఉంటే ఆరోజే ఆ 134 ఎకరాలను వర్సిటీకి ఇచ్చేదని అన్నారు. అప్పుడు ఆ భూమిని ఇవ్వకుండా ఆ తప్పును ఇతరుల మీదకు నెట్టే ప్రయత్నాలను బీఆర్ఎస్ చేస్తోందన్నారు. టీఎన్జీవోలకోసం భూమి ఇచ్చి ఇక్కడ రోడ్డు వేస్తే దానిపై యూ నివర్సిటీ కోర్టుకు వెళ్తే కేసు ఓడిపోయారని చెప్పారు. ఈ కేసు సుప్రీంకోర్టులో నడుస్తోంద ని చెప్పారు. హెచ్ సీయూకు 2,185 ఎకరాల భూమి మాత్రమే ఉందన్నారు. మొన్నటి వరకు వివాదంలో ఉన్న 400 ఎకరాలు కూడా ప్రైవేటు వ్యక్తులది కాదని కోర్టు తేల్చిందని, అలాంటప్పుడు ఆ భూమి హెచ్ సీయూదే అవుతుందని అన్నారు. మొత్తం భూమికి ఫెన్సిగ్ వేసి హెచ్సీ యూకు సీఎం అప్పగించాలని డిమాండ్ చేశారు.

### కేంద్ర పెట్రో సెస్ రాష్ట్రాలకు ఆర్థిక అన్యాయం: కేటీఆర్



8లో

### మహిళా సంఘాలకు కేంద్రం 15 లక్షల వడ్డీ లేని రుణం ఇవ్వాలి : ఎమ్మెల్సీ కవిత



ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
ప్రకటనలకు ఆహ్వానం
క్లాసిఫైడ్స్
లీగల్ నోటీసులు
ప్రారంభోత్సవం
స్వదేశాగమనం
షష్టిపూర్తి మహోత్సవం
జన్మదిన శుభాకాంక్షలు
షష్టిపూర్తి మహోత్సవం
వివాహ మహోత్సవం
శ్రద్ధాంజలి
పదవీ విరమణ
అన్ని రకముల ప్రకటనలకు సంప్రదించండి
94403 52123, 9010972526
79939 41570, 80083 72900
95535 39999, 98490 07793

# దేశానికే తెలంగాణ ఆదర్శం

మొదటి పేజీ తరువాయి...

అంబానీ, అదానీ కంపెనీల్లో పెద్ద ఉద్యోగాల్లో దళితులు ఉన్నారా..? అని ప్రశ్నించారు. అమెరికా విధిస్తున్న సుంకాల వల్ల ఆర్థిక వ్యవస్థలన్నీ చిన్నా భిన్నం అయ్యాయని అన్నారు. మోదీ మిత్రుడు అంటూనే 26% సుంకాలు విధిస్తున్నారని విమర్శిం చారు. మహారాష్ట్రలో బీజేపీ ఎలా గెలిచిందో అక్కడి ప్రజలను అడిగితే తెలుస్తుందని చెప్పారు. దేశంలోని రాజ్యాంగ వ్యవస్థలన్నింటినీ బీజేపీ బంధించిందని ఆరోపించారు. మహారాష్ట్రలో ఓటర్ లిస్ట్ అడిగితే ఈసీ ఇవ్వలేదన్నారు. అందరినీ కలుపుకొని వెళ్లడ మే తమ విధానమని రాహుల్ చెప్పారు.

**బాధ్యత తీసుకోండి లేదా రిటైర్ కండి: నేతలకు ఖర్గే వార్నింగ్**

అహ్మదాబాద్: పార్టీ కోసం పనిచేసేందుకు ఇష్టం లేని వారు విశ్రాంతి తీసుకోవచ్చని, బాధ్యతలు సక్రమంగా నిర్వహించేందుకు సిద్ధంగా లేని వారు రిటైర్ కావచ్చని కార్యకర్తలు, నేతలకు కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే స్పష్టమైన సందేశం ఇచ్చారు. గుజరాత్‌ని అహ్మదాబాద్‌లో బుధవారంనాడు జరిగిన ఏఐసీసీ ప్లీనరీలో ఖర్గే అధ్యకోపన్యాసం చేస్తూ, పార్టీలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుల పాత్ర కీలకమని, వారి నియామకాలు ఏఐసీసీ మార్గదర్శకాలకు అనుగుణంగా కఠినంగా, సజావుగా ఏడాదిలోపు జరుగుతాయని అన్నారు. ఇందులో ఎలాంటి పక్షపాతానికి తావుండదని చెప్పారు. రాహుల్ గాంధీ ఇప్పటికే దేశవ్యాప్తంగా జిల్లా అధ్యక్షులతో మూడుసార్లు సమావేశమయ్యారని తెలిపారు. మునుముందు ఎన్నికలకు అభ్యర్థుల ఎంపిక ప్రక్రియలో జిల్లా అధ్యక్షుల ప్రమేయం కూడా ఉంటుందన్నారు.

**గాంధీ, పటేల్ సిద్ధాంతాలతో..**

కాంగ్రెస్ పార్టీ సైద్ధాంతిక మూలాలపై ఖర్గే స్పష్టతనిస్తూ, మహాత్మాగాంధీ, సర్దార్ పటేల్ సిద్ధాంతాలకు కాంగ్రెస్ కట్టుబడి ఉంటుందని, వారి సిద్ధాంతాలతోనే ముందుకు వెళ్తుందని చెప్పారు. న్యాయమార్గంలో దృఢ సంకల్పం, పోరాటం, అంకితభావంతో పార్టీ ముందుకు వెళుతుందని, ఈ సందేశాన్ని కార్యకర్తలంతా ముందుకు తీసుకువెళ్లాలని అన్నారు. ఇవాల్టి రాజకీయ పోరాటాన్ని మోడ్రన్ డే ఫ్రీడమ్ స్ట్రగుల్‌గా ఆయన పేర్కొన్నారు. "మనం తిరిగి భారతదేశ స్వాతంత్ర్యం కోసం పోరాడుతున్నాం. అన్యాయం, అసమానత్వం, వివక్ష, పేదరికం, మతతత్వమే మన శత్రువులు. ఒకప్పుడు విదేశీయుల అన్యాయంపై పోరాడాం, ఇప్పుడు మన ప్రభుత్వాలే ఆ పని చేస్తున్నారు. కానీ, ఈ పోరాటంలో కూడా మనం గెలవాలి" అని పార్టీ నేతలు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.

**మతపరమైన విభజనలు**

బీజేపీపై ఖర్గే విమర్శలు గుప్పిస్తూ, భవిష్యత్ సవాళ్లను పరిష్కరించే బదులు శతాబ్దాల క్రితం నాటి అంశాలను పైకి తెస్తూ మతపరమైన విభజనలను పెంచుతోందని అన్నారు. అలాంటి ప్రమాదకరమైన ఆలోచనలను పార్టీ కార్యకర్తలు ఎన్నటికీ బలపరచరాదని సూచించారు. పార్టీ కోసం పనిచేయని వారు విశ్రాంతి తీసుకోవచ్చని, బాధ్యతలను నెరవేర్చేందుకు సిద్ధంగా లేని వారు రిటైర్ కావచ్చని తాను స్పష్టంగా చెప్పదలచుకున్నానని అన్నారు.

# ప్రభాకర్‌రావుకు బిగుస్తున్న ఉచ్చు

మొదటి పేజీ తరువాయి...

హైదరాబాద్ నుంచి అమెరికాకు వెళ్లిన ప్రభాకర్ రావు.. ఫోన్ ట్యాపింగ్ కేసు నమోదు అయినప్పటి నుంచి అక్కడే తలదాచుకున్నారు. గతంలో చాలా సార్లు నోటీసులు ఇప్పించినప్పటికీ ప్రభాకర్ రావు ఇండియాకు రాలేదు.. విచారణకు సహకరించలేదు. దీంతో తెలంగాణ సీఐడీ నుంచి సీబీఐకి లేఖ రాసి.. సీఐబీ ద్వారా ఇంటర్‌పోల్‌కు సమాచారం అందించిన తర్వాత ప్రభాకర్ రావుకు రెడ్‌కార్నర్ నోటీసును జారీ చేశారు. రెడ్ కార్నర్ నోటీసు జారీ తర్వాత ప్రభాకర్‌రావు పాస్‌పోర్టును జప్తు చేస్తున్నట్లు ఇప్పటికే పాస్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియ ప్రకటించింది. దీంతో పాస్‌పార్ట్‌ను ప్రభాకర్ రావు సమర్పించాల్సి ఉంటుంది. కానీ హాండోవర్ చేయకుండా పాస్‌పోర్టును తన వద్దే పెట్టుకోవడంతో అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. ప్రభాకర్ రావు పాస్‌పోర్టును రద్దు చేసినట్లు అధికారులు ప్రకటించారు. విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖతో పాటు అక్కడున్న అమెరికా కాన్సులేట్ సహాయంతో ప్రభాకర్‌రావును హైదరాబాద్‌కు తీసుకువచ్చేందుకు అన్ని చర్యలు చేపట్టారు. ఈ కేసులో ప్రభాకర్ రావును విచారిస్తే అసలు వాస్తవాలు బయటపడతాయని పోలీసులు భావిస్తున్నారు. అందులో భాగంగానే ఆయన పాస్‌పోర్టు రద్దు అయ్యింది. ముఖ్యంగా పాస్‌పోర్టును జప్తు చేస్తున్నామని ప్రకటించిన నేపథ్యంలో అమెరికాలో స్థిరపడాలని అనుకుంటున్నానని ప్రభాకర్‌రావు గ్రీన్‌కార్డు కోసం దరఖాస్తు చేసుకున్నారు. అయితే పాస్‌పోర్టు రద్దు అవడంతో గ్రీన్‌కార్డు కూడా రిజెక్ట్ అయినట్లు తెలుస్తోంది. ఇప్పుడు ప్రభాకర్ రావు వేరే దేశానికి వెళ్లాలని అనుకున్నా, ఇండియాకు రావాలనుకున్న వీలులేదు. అమెరికాలో ఉన్న అధికారులు.. ప్రభాకర్‌రావును ఇంటర్‌పోల్‌కు అప్పగిస్తే.. ఇంటర్‌పోల్ సహాయంతో హైదరాబాద్‌కు రప్పేందుకు ఇక్కడి పోలీసులు పూర్తి స్థాయిలో రంగం సిద్ధం చేశారు.

## ఇసుక అక్రమ రవాణా

# ఆగేదెన్నడు..?



మొదటి పేజీ తరువాయి...

ఉండగా ఇక్కడ అలాంటి పరిస్థితి ఏమి కనిపించడం లేదు. గ్రామాల్లో గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఇష్టానుసారంగా ఇసుక వేలం పాటలు నిర్వహిస్తూ ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతూ అక్రమ సంపాదనయే లక్ష్యంగా వీడీసీ నేతలు పెత్తనం చెలాయిస్తున్నారు. బహిరంగంగానే అక్రమ ఇసుక వేలం పాటలు నిర్వహిస్తూ గ్రామాభివృద్ధి పేరిట వసూళ్ళకు పాల్పడుతున్నారు.

**రెండు నెలల క్రితం వీడి ఆధ్వర్యంలో వేలం పాట..**

ఆయా గ్రామాల్లో గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో విచ్చలవిడిగా ఇసుక అక్రమ వేలం పాటలు నిర్వహిస్తున్నారు. జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని ఓ గ్రామంలో గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యుల ఆగడాలు రోజురోజుకు పెచ్చుమీరిపోతున్నాయి. ధనార్జనయే లక్ష్యంగా అక్రమ వ్యాపారాలను ప్రోత్సహిస్తూ వసూలకు పాల్పడుతున్నారు. ప్రధానంగా అక్రమ ఇసుక వ్యాపారంతో పాటు బెల్ట్ షాపులను సైతం ప్రోత్సహిస్తూ ఇష్టారాజ్యాంగా వ్యవహరిస్తున్నారు. సుమారు గత రెండు నెలల క్రితం రాయికల్ మండలం ఓ గ్రామంలో గల పెద్ద వాగు వద్ద గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో అక్రమ ఇసుక రవాణా కోసం టెండర్లు నిర్వహించినట్లు జోరుగా ప్రచారం జరుగుతోంది. గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో రూ. 4.50 లక్షలకు అక్రమ ఇసుక వ్యాపారం కోసం టెండర్ నిర్వహించినట్లు తెలిసింది. గ్రామానికి చెందిన ఓ వ్యక్తి అంత మొత్తాన్ని చెల్లించి టెండర్ దక్కించుకున్నట్టు సమాచారం. అప్పటినుంచి విచ్చలవిడిగా అక్రమ ఇసుక రవాణా జరుగుతున్నప్పటికీ పోలీసులు గాని, సంబంధిత శాఖ అధికారులు కానీ పట్టించుకోవడం లేదు. అయితే ఈ వ్యవహారంలో ఇటు పోలీసులు, అటు సంబంధిత శాఖ అధికారుల కళ్ళు కప్పి మరి అక్రమ ఇసుక రవాణాను జరుపుతున్నట్లు గ్రామంలో గుసగుసలు వినిపిస్తున్నాయి. సదరు గ్రామంలోనే కాకుండా అక్కడి నుండి రాయికల్ వైపు, రామాజీపేట వైపు, జగిత్యాల వైపు ఇలా ఇతర ప్రాంతాలకు సైతం ఇసుకను అక్రమంగా తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఒక్కో ప్రాంతాన్ని బట్టి ఒక్కో ట్రిప్పుకు ఒక్కో రేటును ఫిక్స్ చేసి మరి అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోకుండా ముందస్తుగానే మామూలు సైతం అందిస్తున్నట్లు గ్రామంలో జోరుగా చర్చ జరుగుతోంది.

**పట్టించుకోని పోలీసు అధికారులు...**

గ్రామాల్లో ఇసుక అక్రమ రవాణా జరుగుతున్నప్పటికీ ఈ విషయం తమకు తెలిసినప్పటికీ పోలీసులు సైతం అక్రమ ఇసుక రవాణాను అడ్డుకోవడానికి అవసరమైన దృష్టి సారించడం లేదన్న విమర్శల సైతం వినిపిస్తున్నాయి. అక్రమంగా ఇసుక రవాణా జరుపుతుండడంతో ప్రభుత్వానికి రావలసిన ఆదాయంలో భారీగా గండి పడుతున్నట్లు సమాచారం. పోలీసులకు అక్రమ ఇసుక రవాణాపై సమాచారం ఉన్నప్పటికీ పట్టించుకోవడం లేదన్న విమర్శలు సైతం వ్యక్తం అవుతున్నాయి.

**విడిసిల దౌర్జన్యం అరికట్టాలని ప్రజల డిమాండ్...**

మండలంలోని అన్ని గ్రామాల్లో గ్రామ అభివృద్ధి కమిటీ పేరిట అక్రమ వ్యాపారాలను ప్రోత్సహిస్తున్నారని ఆయా గ్రామాల ప్రజల ఆరోపిస్తున్నారు. గ్రామ అభివృద్ధి పక్కన పెడితే డబ్బు సంపాదించడమే లక్ష్యంగా విడిసి సభ్యులు అక్రమ వ్యాపారాలను ప్రోత్సహిస్తున్నట్లు గ్రామస్తుల ఆరోపిస్తున్నారు.

ఇప్పటికైనా సంబంధిత శాఖ ఉన్నతాధికారులు స్పందించి గ్రామాల్లో గ్రామాభివృద్ధి పేరిట అక్రమ వ్యాపారాలకు వేలం పాటలు నిర్వహించకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని, అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## మళ్లీ ముదిరిన మంచు

# ఫ్యామిలీ వివాదం



మొదటి పేజీ తరువాయి...

అన్ని ఆధారాలు ఉన్న కూడా చార్జ్ షీట్ ఉన్న కూడా ఎందుకు ఫైల్ చేయలేదు అని ప్రశ్నించారు.నేను ఊర్లో ఉన్నప్పుడు నన్ను ఏమీ చేయడం చేతగాక ఊరు దాటిన వెంటనే విష్ణు ప్లానింగ్ తో ఇల్లు ధ్వంసం చేశాడని అన్నారు.రాచకొండ కమిషనర్ బైండోవర్ ను కూడా మంచు విష్ణు క్రాస్ చేశారు..మనోజ్ తప్పు అని చెప్పడానికి విష్ణు దగ్గర ఒక్క ఆధారం చూపించాలన్నారు.నా ఇల్లు ధ్వంసం చేశారు, నా కార్లు రోడ్డు మీదకు తీసుకుని వచ్చి వదిలారు. ఫిర్యాదు చేస్తే పోలీసులు కేసు నమోదు చేయడం లేదని అన్నారు. కన్నప్ప పోటీగా భైరవ సినిమా రిలీజ్ చేస్తున్న అని నాపై కోపంతో ఉన్నారని అన్నారు.కూర్చుని మాట్లాడతాం అని అడుగుతున్న.. విష్ణు ముందుకు రావడం లేదని హైకోర్టు నుండి జల్పల్లి నివాసంలో ఉండటానికి నాకు ఆదేశాలు ఉన్నాయని అన్నారు.కోర్టును తప్పుదోవ పట్టించి కింది కోర్టులో తప్పుడు ఉత్తర్వులు తీసుకుని వచ్చారని అన్నారు.తిరిగి నేను కోర్టును ఆశ్రయించడంతో కిందికోర్టు ఇచ్చిన స్టేను ఎత్తివేసిందని తెలిపారు.జల్ పల్లి ఇంట్లోకి వెళ్లడానికి నాకు అన్ని అనుమతులు ఉన్న పోలీసులు నన్ను వెళ్ళనివ్వడం లేదని ప్రశ్నించారు.నా కుటుంబం నుండి ఒక రూపాయి తీసుకోలేదని విష్ణు కెరియర్ కోసం అమ్మాయి గెటప్ వేసాను అని తెలిపారు.నా ఇంట్లో పెట్స్ ఉన్నాయి కాళ్ళు పట్టుకుంటా అన్న కూడా పోలీసుల కనికరించలేదు.సీఎం డిప్యూటీ సీఎంలను అడుగుతున్న నాకు న్యాయం చేయమని పహాడీ షరీఫ్ పోలీసులు నన్ను ఇంట్లోకి ఎందుకు అనుమతించడం లేదో రాతపూర్వకంగా ఇస్తే కోర్టుకు చెప్పుకుంటా అని అన్నారు.నా జుట్టు విష్ణు చేతికి వెళ్ళాలి అన్నది అతని లక్ష్యం క్యాంపస్ లో జరుగుతున్న అక్రమాలు విష్ణు దొంగతనాల గురించి ప్రశ్నించినందుకు నాపై కోపం ఉన్నారని అన్నారు.నేను కర్మ సిద్ధాంతం నమ్ముతాను.. నన్ను ఇబ్బంది పెట్టిన వాళ్ళు కర్మ అనుభవిస్తారు అని అన్నారు. నాకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తా మంచు మనోజ్ అన్నారు.

# భారత్ గా భారంగా ఓబేసిటీ..



ముంబై : ఊబకాయం ప్రస్తుతం అతిపెద్ద సమస్యగా మారింది. ప్రపంచ వ్యాప్తంగా ఊబకాయుల సంఖ్య పెరుగుతోంది. దీంతో చాలా మంది ఇబ్బంది పడుతున్నారు. అయితే ఇందుకు వైద్యులు అనేక కారణాలు చెబుతున్నారు. భారత దేశంలో 2050 నాటికి భారతదేశంలో అధిక బరువుగల వారి సంఖ్య ఏకంగా 45 కోట్లకు చేరే అవకాశం ఉంది. ఈ సమస్య 15?24 ఏళ్ల యువతలోనూ, 5?14 ఏళ్ల పిల్లల్లోనూ వేగంగా పెరుగుతోంది. ప్రస్తుతం చైనా, అమెరికా తర్వాత భారత్ ఊబకాయ సమస్యలో మూడో స్థానంలో ఉంది. 2021 గణాంకాల ప్రకారం దేశంలో 17.6 కోట్ల మంది అధిక బరువుతో ఉన్నారు. రాబోయే కొన్నేళ్లలో అమెరికాను అధిగమించి, ప్రపంచంలో ఊబకాయుల సంఖ్యలో భారత్ రెండో స్థానంలో నిలిచే అవకాశం ఉందని లాన్సెట్ జర్నల్ తెలిపింది.తెలుగు రాష్ట్రాల్లోనూ ఈ సమస్య వేగంగా విస్తరిస్తోంది. హైదరాబాద్ లోని ఐటీ ఉద్యోగుల్లో ఎక్కువ మంది స్థూలకాయంతో బాధపడుతున్నట్లు సర్వేలు వెల్లడిస్తున్నాయి. ఈ పరిస్థితి మన దగ్గర ప్రమాద సంకేతాలు మోగిస్తోందని అర్థం చేసుకోవాలి. జీవన శైలి, వ్యాయామం లేకపోవడం, వేళాపాల లేకుండా తినడం వంటి కారణాలు ఊబకాయానికి కారణం అంటున్నారు.

ఆహారంలో జాగ్రత్తలు–మైండ్‌ఫుల్ ఈటింగ్ కీలకం

నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఊబకాయానికి ప్రధాన పరిష్కారం 'మైండ్‌ఫుల్ ఈటింగ్'. దీని కోసం కొన్ని సూత్రాలు పాటించాలి. ఆకలి వేసినప్పుడు మాత్రమే తినాలి. సమయం అయిందని అనవసరంగా ఆహారం తీసుకోవడం బరువు పెరగడానికి దారితీస్తుంది. ఒంటరితనం, బాధ లేదా కాలక్షేపం కోసం అతిగా తినడం మానాలి. భోజన సమయంలో టీవీ, మొబైల్ వంటి పరధ్యానాలు లేకుండా, ఏం తింటున్నామో, ఎంత తింటున్నామో శ్రద్ధగా గమనించాలి. ఆహారం రుచిని ఆస్వాదిస్తూ నెమ్మదిగా తినాలి. క్యాలరీలపై అవగాహన ఉంచాలి. ఒక పూట ఎక్కువ తీసుకుంటే, తర్వాతి పూట తగ్గించాలి. సమతుల ఆహారం, క్రమం తప్పని వ్యాయామం, శారీరక శ్రమ, ఆరోగ్యకరమైన జీవనశైలి, తగిన నిద్ర, ఒత్తిడి నియంత్రణ వంటివి ఊబకాయాన్ని అరికట్టడంలో సహాయపడతాయి.

యువత, పిల్లల్లో ఊబకాయం..

'వరల్డ్ ఒబేసిటీ ఫెడరేషన్' ప్రకారం, ప్రాసెస్డ్ మరియు ప్యాక్ చేసిన ఆహారాలు యువత, పిల్లల్లో ఊబకాయానికి ప్రధాన కారణం. అదనంగా, మొబైల్ ఫోన్లు, టీవీలకు అతిగా అలవాటు పడడం, ఆటస్థలాల్లో శారీరక ఆటలు తగ్గిపోవడం కూడా ఈ సమస్యను తీవ్రతరం చేస్తున్నాయి.

ఊబకాయం అంటే ఏమిటి?

శరీరంలో కొవ్వు అధికంగా పేరుకుపోతే దాన్ని ఊబకాయం అంటారు. దీన్ని బాడీ మాస్ ఇండెక్స్ (ఆఓఐ) ద్వారా కొలుస్తారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రమాణాల ప్రకారం..

18.5 కన్నా తక్కువ: తక్కువ బరువు
18.5?24.9: సాధారణ బరువు
25?29.9: అధిక బరువు
30 కన్నా ఎక్కువ: ఊబకాయం

ఊబకాయానికి కారణాలు

జన్యుపరమైన అంశాలు
అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు
శారీరక శ్రమ లేకపోవడం
వాతావరణ కారణాలు
కొన్ని ఔషధాల వాడకం

ఊబకాయం వల్ల వచ్చే అనారోగ్య సమస్యలు

అధిక బరువు ఉన్నవారికి ఇతర ఆరోగ్య సమస్యలు కూడా తలెత్తే ప్రమాదం ఉంది:

టైప్–2 మధుమేహం
అధిక రక్తపోటు
గుండె జబ్బులు
ఫ్యాటీ లివర్
మానసిక ఆరోగ్య సమస్యలు
మహిళల్లో గర్భధారణ సమస్యలు

# బిడ్డను చంపి తల్లి ఆత్మహత్య



**పెద్దపల్లి,ఏప్రిల్ 09: (ప్రజాకలం జిల్లాప్రతినిధి)**

పెద్దపల్లి పట్టణంలోని టీచర్స్ కాలనీలో బుధవారం హృదయ విదారక ఘటన చోటుచేసుకుంది.టీచర్స్ కాలనీకి చెందిన వేణుగోపాల్ రెడ్డి భార్య సాహితి (27) అనే మహిళ తన మూడు సంవత్సరాల కుమార్తె ప్రత్యూష రెడ్డిని హతమార్చి,అనంతరం ఇంట్లోనే ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం,సాహితి తన చిన్నారి బిడ్డను చంపి ఆ తర్వాత తను కూడా ఉరి వేసుకుంది.ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం సృష్టించింది.సమాచారం అందుకున్న పెద్దపల్లి పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలన చేపట్టారు.మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.ఈ ఘటనకు గల కారణాలపై పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు.పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.



గళం మీద కలం మాది

మీ ప్రాంతంలో ఏ సమస్యనైనా పరిష్కరించడానికి 'ప్రజాకలం' మీకు తోడుగా ఉంటుంది. మీ సమస్యల వివరాలను, పోటోలను మాకు వాట్సప్ ద్వారా పంపవచ్చు. లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

జగిత్యాల: 94403 52123
పెద్దపల్లి :9849007793,9121348522
మెట్‌పల్లి : 95535 39999
రుద్రంగి : 86888 05981
బుగ్గారం : 99897 94948
గోదావరిఖని : 99899 35750
సిరిసిల్ల : 9014368563

◆ కరీంనగర్ ◆ జగిత్యాల ◆ పెద్దపల్లి ◆





# ప్రజాకలం

◆ ఉమ్మడి కరీంనగర్ ◆




## అక్రమ కట్టడాలు కూల్చివేత

భీమరం ఏప్రిల్ 9 (ప్రజా కలం ప్రతినిధి)

జగిత్యాల జిల్లా భీమరం మండల కేంద్రంలోని పలు 1308 సర్వే నంబర్ లో గల ప్రభుత్వ భూమిని ఆక్రమించి కొంతమంది సంఘాల పేరిట ప్రభుత్వ భూమిని ఆక్రమించి నిర్మాణాలు చేపట్టారు దీంతో సోమవారం రోజున



భీమరం మండల కేంద్రంలోని పలు కుల సంఘాలు నాయకులు, ప్రజలు ,అందరూ కలిసి స్థానిక ఎమ్మార్వో ఆఫీస్ ఎదుట శాంతియుతంగా ధర్నా చేపట్టారు ప్రభుత్వ స్థలంలో ఎటువంటి అక్రమ నిర్మాణాలు లేకుండా చూడాలని,నిర్మించిన వాటిని తొలగించాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్వో గారికి వినతిపత్రం అందజేశారు. బుధవారం రోజున ఉదయం ఎమ్మార్వో రవి కిరణ్ ఆధ్వర్యంలో పోలీస్ మరియు రెవిన్యూ సిబ్బంది జెసిబితో పలు ప్రాంతాల్లో నిర్మించిన రేకుల షెడ్లు భవనాలను నెలమట్టం చేశారు ఎవరైనా ముమ్ముందు ప్రభుత్వ భూములను ఆక్రమించినట్లయితే కఠిన చర్యలు మరియు న్యాయపరమైన కేసులు పెట్టడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రవి కిరణ్, మేడిపల్లి ఎస్సై శ్యామ్ రాజ్ ఆర్ ఐ రాజారామ్ కిరణ్ కుమార్ రెవెన్యూ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బార్ అధ్యక్ష కార్యదర్శులకు సన్మానం



మెట్ పల్లి ప్రతినిధి, ఏప్రిల్ 09 (ప్రజాకలం) :మెట్ పల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్ లను మెట్ల చిట్టాపూర్ విడిసి ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయపరంగానే కాకుండా సామాజికంగా కూడా చేసిన సేవలు వృధా పోలేవని అన్నారు. ఈ కార్యక్రమంలో విడిసి అధ్యక్షులు దండిక శ్రీనివాస్, ఉపాధ్యక్షులు అమ్మిగల్లా ఆంజనేయులు, కోశాధికారి సదిరెం పెద్ద గంగారాం, నాయకులు గడ్డం పెద్ద సాయిలు, ఎల్ల నరసయ్య, రాజారపు రాజన్న, తంగళ్ళపల్లి సాయిలు, చింతకుంట శంకర్, పులి సంజీవ్ పాల్గొన్నారు.

## సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



బుగ్గారం ప్రజాకలం ప్రతినిధి ఏప్రిల్ 9:

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ పథకం బుధవారం రోజున బుగ్గారం మండల కేంద్రం లో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాలతో, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల సుభాష్ సూచన తో బుగ్గారం స్థానిక నాయకులు కలిసి లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నగునూరి నర్సగౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దనవేణి శంకర్,గ్రామశాఖ అధ్యక్షులు కొడిమ్యాల రాజన్న, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు జంగ శ్రీనివాస్, తాడేపు లింగన్న,మాజీ ఎంపీటీసీ నగునూరి రామగౌడ్,పొనకంటి కైలాసం,నగునూరి పెద్ద రామగౌడ్,దశర్తి పోసన్న,అహ్మద్ షరీఫ్,నక్క శంకర్, ఇల్లంధుల స్వామి,నగునూరి శ్రీనివాస్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## క్షేత్ర స్థాయి లో రైతులకు ఆయిల్ ఫామ్ సాగు కలిగే లాభాల గురించి అవగాహన



ఎండపల్లి, ఏప్రిల్ 09 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం కొండపల్లి మండలం గొడిశెలపేట గ్రామం లో తేదీ 9.04.2025 బుధవారం రోజున వ్యవసాయ మరియు ఉద్యానవన శాఖ లు కలిసి ఎండపల్లి, గోడిశేలపేట గ్రామాల్లో ఆయిల్ పామ్ సాగు మెలకువలు మరియు దాని వలన రైతుల కి కలిగే లాభలు రైతులకి వివరించారు మరియు క్షేత్ర సందర్శనలు చేసి రైతులకి ఆయిల్ పామ్ సాగు అవగాహనా కల్పించారు. ఇందులో వ్యవసాయ అధికారి కమల్ల మహేష్, ఏఈఓ లు సందీప్, మౌనిక,లావణ్య లు, హెచ్ ఇ ఓ యోహాన్, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రామాజీపేట గ్రామంలో ఇంటింటా పోషణ సంబరాలు



రాయికల్ ఏప్రిల్ 09 (ప్రజా కలం ప్రతినిధి)రాయికల్ మండలంలోని రామాజీపేట గ్రామంలో బుధవారం ఇంటింటా పోషణ సంబరాల కార్యక్రమాన్ని ఐసిడియస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. గర్భిణీ స్త్రీలు, బాలింతలు తీసుకునే ఆహారంపై వివరించారు. ప్రతి ఒక్కరు పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు నాగిరెడ్డి లత సూర మమత అంగన్వాడి టీచర్లు జుంబర్తి జమున బొడ్డు పెల్లి రమ మండల నిషిత పాల్గొన్నారు

# విద్యుత్ సిబ్బందికి శిక్షణా తరగతులు

### - లైన్ క్లియరెన్స్ - యాప్ పై అవగాహన




మెట్ పల్లి ప్రతినిధి, ఏప్రిల్ 09 (ప్రజాకలం) :క్షేత్ర స్థాయిలో విధులు నిర్వర్తిస్తున్న విద్యుత్ సిబ్బంది విద్యుత్ ప్రమాదాల పట్ల నిరంతరం అప్రమత్తంగా ఉండాలని లైన్ లలో పని చేస్తున్నపుడు అన్ని ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకొని తమ ప్రాణాలను రక్షించుకోవాలని మెట్ పల్లి డీఈ గంగారాం పేర్కొన్నారు.ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి నూతనంగా ఆవిష్కరించిన ఎల్.సీ– యాప్ ( లైన్ క్లియరెన్స్– అప్లికేషన్) పై డివిజన్ స్థాయి అవగాహనా సదస్సు మెట్ పల్లి లో నిర్వహించి సిబ్బందికి ఎల్సీడీ ప్రొజెక్టర్ ద్వారా శిక్షణ నిచ్చారు.గతంలో ఒక ఫీడర్ పై పని చేయాలంటే సంబంధిత సబ్‌స్టేషన్ ఆపరేటర్ ను ఫోన్ లో సంప్రదించి క్షేత్ర స్థాయి సిబ్బంది లైన్ క్లియరెన్స్ తీసుకునేవారు. కొన్ని సందర్భాల్లో ఒక ఫీడర్ కు బదులు మరో ఫీడర్ బందు చేయడం వల్ల ఎన్నో ప్రమాదాలు జరిగి సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు. వీటన్నిటినీ అధిగమించడానికి ఎల్సీ యాప్ ద్వారా సంబంధిత సిబ్బంది రిక్వెస్ట్ పెడితే ఆ ఫీడర్ పై చేయబోయే పని ఏమిటి, ఎంత సమయం బందు చేయాలి, ఆ ప్రదేశం ఫొటో అప్ లోడ్ చేస్తే, ఆ ఫీడర్ మొదలయ్యే సబ్‌స్టేషన్ ఆపరేటర్ బ్రేకర్ ట్రిప్ చేసి, ఐసోలేటర్ తెరిచిన ఫోటో అప్ లోడ్ చేస్తే పనికి ఉపక్రమించాలి. మరియు ఆ ఫీడర్ కింద మరేదైనా ఫీడర్ అడ్డంగా వెళ్తే ఆ రెండవ ఫీడర్ ను కూడా బందు చేస్తారు. మరియు ఆ ఫీడర్ పోయే మార్గంలో లైన్ ల మధ్య సరియైన నిడివి లేని దుర్బలమైన స్థానాలు కూడా పరిగణలోకి తీసుకుంటారు. ముఖ్యంగా ఈ పని ఆ సెక్షన్ లో పని చేసే సిబ్బంది అందరూ భాగస్వాములై, జట్టు స్ఫూర్తితో బాధ్యతగా పని చేస్తారు. లైన్ క్లియరెన్స్ గంట కంటే ఎక్కువ సమయం కోరితే ఏఈ అనుమతి తీసుకోవాలి. ఈ యాప్ సమర్థ నిర్వహణకు అన్ని సబ్‌స్టేషన్ లకు ఆండ్రాయిడ్ ఫోన్ లు సరఫరా చేస్తామని డీఈ గంగారాం తెలిపారు.ఇలా ప్రతీ విపత్తును క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతనే లైన్ బందు చేయబడుతుంది. చీటికి మాటికి, ఎవరు పడితే వారు ఫీడర్ లు బందు చేయరాదు. తద్వారా విద్యుత్ అంతరాయాలు తగ్గుతాయి. ఇక నుండి ఏ ఒక్కరి ప్రాణం పోకూడదని, అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకున్న తర్వాతనే లైన్ ల నిర్వహణ పనులు చేయాలని, ప్రమాదాలను సున్నా స్థాయికి తీసుకు రావడమే విద్యుత్ సంస్థ లక్ష్యమని డీఈ గంగారాం అన్నారు.ఈ కార్యక్రమంలో ఏడీఈ లు మనోహర్, హరీష్, అంజన్ రావ్, రఘుపతి, ఏఈ లు, సబ్ ఇంజనీర్లు, క్షేత్ర స్థాయి సిబ్బంది సుమారు 200 మంది పాల్గొన్నారు.

## టీడీపీ క్రియాశీల సభ్యత్వం అంటే ఓ గౌరవం

### జిల్లా మాజీ అధ్యక్షుడు అక్కపాక తిరుపతి - కార్యకర్తలకు క్రియాశీల సభ్యత్వ కార్డుల అందజేత



పెద్దపల్లి,ఏప్రిల్ 09:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

పేద ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు ప్రారంభించిన తెలుగుదేశం పార్టీ సభ్యత్వం అంటే ఓ గౌరవమని తెదేపా పెద్దపల్లి జిల్లా మాజీ అధ్యక్షుడు అక్కపాక తిరుపతి అన్నారు.తెదేపా క్రియాశీల సభ్యత్వం నమోదు చేసుకున్న కార్యకర్తలకు జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో బుధ వారం మాజీ జిల్లా అధ్యక్షుడు అక్కపాక తిరుపతి కార్యకర్తలకు క్రియాశీల సభ్యత్వ కార్డులను అందజేశారు.ఈ సందర్భంగా అక్కపాక తిరుపతి మాట్లాడుతూ తెదేపా కార్యకర్తల సంక్షేమానికి ఎల్లప్పుడూ ప్రాధాన్యతనిస్తుందని స్పష్టం చేశారు.పార్టీలో కేవలం రూ.100 చెల్లించి సభ్యత్వం పొందిన ప్రతి కార్యకర్తకు రూ.5 లక్షల బీమా సౌకర్యం లభిస్తుందని ఆయన ప్రకటించారు.పెద్ద సంఖ్యలో కార్యకర్తలు క్రియాశీల సభ్యత్వం తీసుకోవడం పట్ల సంతోషంగా ఉందన్నారు.తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం తీసుకురావడానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

రాష్ట్రంలో రాబోయే ఎన్నికల్లో తెదేపా విజయం సాధించడం ఖాయమని వారు ధీమా వ్యక్తం చేశారు.పేద ప్రజల పక్షాన నిలబడి పోరాడేది తెలుగుదేశం పార్టీ మాత్రమేనని స్పష్టం చేశారు. కార్యకర్తలు మరింత ఉత్సాహంగా పనిచేసి పార్టీని గ్రామస్థాయిలో బలోపేతం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు కోల కిషన్ రావు,కొప్పుల మురళి,పెరిక శ్రీనివాస్,విక్రమ్,పెరిక సుధాకర్,కోరపు సది,కుక్క శంకర్,కుక్క జ్యోతి, బొంకూరి శ్రీధర్,అస్లాం తదితరులు పాల్గొన్నారు.

## గోడలపై రాతలతో బీఆర్ఎస్ రజతోత్సవ సందేశం

### - కన్నాలలో సందడి చేసిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



పెద్దపల్లి,ఏప్రిల్ 09:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపేందుకు మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ సరికొత్త తరహా ప్రచారానికి శ్రీకారం చుట్టారు. పాలకుర్తి మండలం కన్నాల గ్రామంలో ఆయన స్వయంగా రంగంలోకి దిగి,గోడలపై రంగురంగుల వాల్ రైటింగ్స్‌తో పార్టీ రజతోత్సవ సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారు.ఈ నెల 27న వరంగల్‌లో జరగనున్న బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని కోరుతూ ఆయన ఉత్సాహంగా గోడలపై నినాదాలు రాశారు.పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న ఈ ప్రతిష్టాత్మక సభకు అభిమానులు,కార్యకర్తలు,నాయకులు భారీగా తరలిరావాలని ఆయన ఆకాంక్షించారు.మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ స్వయంగా వాల్ రైటింగ్ చేస్తుండటంతో కన్నాల గ్రామస్తుల్లో సందడి నెలకొంది.ఆయన వెంట పార్టీ కార్యకర్తలు కూడా ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ ప్రత్యేక ప్రచారంతో రజతోత్సవ సభపై మరింత ఆసక్తి నెలకొంది.ఈ సందర్భంగా పుట్ట మధూకర్ మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుండి తెలంగాణ ప్రజల కోసం చేసిన కృషిని గుర్తు చేశారు.రాబోయే రోజుల్లో పార్టీ మరింత బలపడాలని,బంగారు తెలంగాణ లక్ష్యాన్ని చేరుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.వరంగల్ సభ విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ,ప్రతి ఒక్కరూ తమవంతు బాధ్యతగా తరలిరావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్ర మంలో బీఆర్ఎస పార్టీ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు

## కేజీబీవీ ఉపాధ్యాయుల స్పాట్ వాల్యుయేషన్ బకాయిలు చెల్లించాలి

### - పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ



జగిత్యాల ప్రతినిధి ఏప్రిల్ 09 (ప్రజా కలం)గత సంవత్సరం జగిత్యాల జిల్లాలో ఎస్ఎస్సి జవాబు పత్రాలు మూల్యాంకనం చేసిన కేజీబీవీ ఉపాధ్యాయుల బకాయిలను వెంటనే చెల్లించాలని జగిత్యాల జిల్లా విద్యాధికారి రాము గారికి ప్రాతినిధ్యం చేసిన పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయినపల్లి ఆనందరావు, యాల్ల అమర్ నాథ్ రెడ్డి. కార్యక్రమంలో పాల్గొన్న డెప్యూటీ క్యాంప్ ఆఫీసర్ దామోదర్ రెడ్డి, రాష్ట్రఅసోసియేట్ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి. తదితరులు పాల్గొన్నారు

## మల్లన్న విగ్రహ ప్రతిష్ఠకు ఆహ్వానం



మెట్ పల్లి ప్రతినిధి, ఏప్రిల్ 09 (ప్రజాకలం) :మేడిపల్లి యాదవ కులస్తులు నూతనంగా నిర్మాణం చేపడుతున్న మల్లన్న దేవాలయంలో వచ్చేనెల మొదటి వారంలో పలు విగ్రహాల ప్రతిష్ఠ కార్యక్రమంలో భాగంగా టీ పిసిసి నాయకులు, వెంకటరావు పేట మాజీ సర్పంచ్, హై కోర్టు న్యాయవాది కొమిరెడ్డి లింగా రెడ్డిని ని ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో మేడిపల్లి మల్లన్న దేవాలయ కమిటీ అధ్యక్షులు పంచాయతీ జలంధర్, మాజీ ఎంపిటిసి గుండెల నాగేశ్, గుండెల జలంధర్, పంచతి స్వామి స్వామి, బైరి ప్రణయ్, హేమంత్, శ్రీకాంత్, విజయ్, యాదవ్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## పాఠశాలకు ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ వితరణ చేసిన మండల విద్యాధికారి



గొల్లపెల్లి ఏప్రిల్ 09 ప్రజా కలం ప్రతినిధి

గొల్లపెల్లి మండలం మల్లన్న పేట గ్రామంలోనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు విద్యార్థులకు మంచినీటి సౌకర్యం కోసం ప్యూరి ఫైడ్ వాటర్ ప్లాంట్ ను మండల విద్యాధికారి పాఠశాల ప్రాధానోపాధ్యాయురాలు జమునదేవి అందజేశారు. వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా మల్లన్న పేట పాఠశాలలో ప్రాధానోపాధ్యారాలుగా పని చేస్తున్న తరుణంలో వచ్చే జూన్ లో ఉద్యోగ పదవి విరమణ చేస్తున్నందున విద్యార్థులకు మంచి త్రాగు నీరు అందించాలనే ఉద్దేశంతో 40,000 రూపాయలు విలువ గల ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ ను కొనుగోలు చేసి పాఠశాల కు అందిస్తున్నట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అమర్ నాథ్ రెడ్డి, కరుణాకర్, సుధాకర్, రాజేశం, హరికృష్ణ, సత్య,రవీందర్, బాలచంద్రుడు, కుమారస్వామి, చంద్రశేఖర్, శరత్ చందర్, విజయ, స్రవంతి, నందయ్య, రాజనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న హనుమాన్ విజయ యాత్ర

### - పాల్గొన్న కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్

మెట్ పల్లి ప్రతినిధి, ఏప్రిల్ 09 (ప్రజాకలం):విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన వీర హనుమాన్ విజయాత్ర బైక్ ర్యాలీ భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. పెద్ద సంఖ్యలో హనుమాన్ భక్తులు, పట్టణ ప్రజలు పాల్గొని జై శ్రీరామ్, జై వీర హనుమాన్ నినాదలతో పట్టణంలోని పలు పురవీధులు నినాదాలుతో హోరెత్తించారు. మెట్పల్లి కాశి బాగ్ హనుమాన్ మందిరం నుండి అయ్యప్ప స్వామి మందిరం వరకు వీర హనుమాన్ విజయ యాత్ర బైక్ ర్యాలీ ఘనంగా నిర్వహించారు. హనుమాన్ దీక్ష సాములు, ప్రజలు,విశ్వహిందూ పరిషత్, ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్, బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు సురభి నవీన్ పాల్గొన్నారు.



## పిఆర్‌టియు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 9 (ప్రజా కలం ప్రతినిధి ) మండల కేంద్రంలో పి.ఆర్.టియు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవా వేడుకలు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గౌరవ.వ్యవస్థాపక అధ్యక్షులు గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి, మార్గదర్శకత్వంలో రాష్ట్ర సంఘ సూచనల మేరకు జగిత్యాల జిల్లా శాఖ పక్షాన జగిత్యాల జిల్లా అధ్యక్షులు గాదె నర్సింగరావు.ఆధ్వర్యంలో.ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో ఘనంగా పి ఆర్ టి యు తెలంగాణ.ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గాదే నర్సింగరావు . మాట్లాడుతూ మలిదశ తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణలోని ఉపాధ్యాయులను ఏకతాటిపై తీసుకువస్తూ ఉపాధ్యాయుల్లోకాన్ని ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో భాగస్వాములుగా చేస్తూ 2011 ఏప్రిల్ 9న ఏర్పాటు చేసిన నాటి నుంచి నేటి వరకు హర్షవర్ధన్ రెడ్డి సారథ్యంలో.ప్రభుత్వాలు ఏవి ఉన్నా ఉపాధ్యాయుల శ్రేయస్సే లక్ష్యంగా ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ ధ్యేయంగా, ఉపాధ్యాయ హక్కులను పరిరక్షిస్తూ, అనునిత్యం ముందుకు సాగుతూ రాష్ట్రంలోని సబ్బండ వర్గాల ఉపాధ్యాయ, అధ్యాపకుల మన్ననలను పొందుతూ, సంఘం అంటే ఈ విధంగా ఉండాలి అనే విధంగా అందరి చేత మన్ననలను పొందుతూ, నానాటికి బలోపేతం అవుతున్నటువంటి.పి ఆర్ టి యు. తెలంగాణ రానున్న రోజుల్లో హర్షవర్ధన్ రెడ్డి.సారథ్యంలో మరిన్ని సమస్యల పరిష్కార దిశగా ముందుకు సాగుతుందని ఉపాధ్యాయ, అధ్యాపకులు అందరూ, నిబద్ధత కలిగిన నిస్వార్థ, మరియు ఏ రకమైన ప్రలోభాలకు గురికాని సంఘంలో కలిసి పనిచేయుటకు ముందుకు రావాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో టి.ఎం.టి.యు. మర్రి మహేష్. స్టేట్ మీడియా కన్వీనర్. ఎం స్వర్ణలత. జగిత్యాల టౌన్ వింగ్ సెక్రటరీ. ఇల్లెందుల ప్రభాకర్. ఆకుతోట నరేష్. ఆకు రాజేందర్. ఉజ్వల జో ప్లే. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ఆవిరవుతున్న కుబేరుల సంపద

ట్రంప్ టారిఫ్ ఎఫెక్ట్ దేశంలో అన్ని రంగాలపై క్రమంగా పడుతోంది. స్టాక్ మార్కెట్ నేల చూపుల విషయం కాసేపు పక్కనబెడదాం. రేపటి రోజుల ఇంకా ఎలాంటి టారిఫ్ విధిస్తారోనన్న భయం బిజినెస్‌మేన్లను వెంటాడుతోంది. అమెరికా-చైనా మధ్య సుంకాల యుద్ధం, ఆర్థిక మాంద్యం భయం స్టాక్ మార్కెట్ పెట్టుబడిదారులను కదిలించాయి, స్టాక్ మార్కెట్ దాదాపు 5 శాతం క్షీణతను చవిచూసింది. దీనివల్ల పెట్టుబడిదారులు రూ. 20 లక్షల కోట్లకు పైగా నష్టపోయారు. సెన్సెక్స్ 3,939.68 పాయింట్లు క్షీణించింది. అదే సమయంలో, నిఫ్టీ కూడా 1,160 పాయింట్లకు పైగా క్షీణించింది. 2024 లోక్‌సభ ఎన్నికల ఫలితాల రోజున సంభవించిన క్షీణత తర్వాత ఈ క్షీణతను అతిపెద్ద క్షీణతగా పరిగణిస్తున్నారు ఆర్థిక నిపుణులు. స్టాక్ మార్కెట్ దాదాపు 6 శాతం క్షీణతను నమోదు చేసింది. ఒక్క రోజులోనే పెట్టుబడిదారులు రూ. 31 లక్షల కోట్లు నష్టపోయారు. గత 3 దశాబ్దాలకు పైగా, స్టాక్ మార్కెట్లో ఇలాంటి సందర్భాలు చాలా ఉన్నాయి. చైనా వస్తువులపై సుంకాలు విధించడం ద్వారా అమెరికా ఏకపక్షంగా వ్యవహరిస్తోందని, ప్రపంచ ఆర్థిక వ్యవస్థను అస్థిరపరుస్తోందని చైనా సోమవారం ఆరోపించింది. అమెరికా ఈ సుంకాల విధానం అంతర్జాతీయ వాణిజ్య నియమాలను విస్మరించడమే. ఇది ప్రపంచంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతోంది. చైనా వస్తువులపై ట్రంప్ 34 శాతం అదనపు సుంకాన్ని ప్రకటించారు. అమెరికాకు ప్రతిస్పందిస్తూ, చైనా కూడా అమెరికన్ వస్తువులపై అదే రేటుతో సుంకం విధిస్తున్నట్లు ప్రకటించింది. అయితే, ఈ సుంకాల యుద్ధ వాతావరణంలో హాంకాంగ్, షాంఘై స్టాక్ మార్కెట్లు క్షీణతను చూశాయి.. చైనాలో 2015 భయాందోళనలు కారణంగా ఆగస్టు 24, 2015 షేర్ మార్కెట్ క్రాష్ అయ్యింది. సెన్సెక్స్ 1,624 పాయింట్లు (5.94%) క్షీణత నమోదు చేసుకుంది. చైనా యువాన్ పతనం, ప్రపంచ మార్కెట్లలో భయాందోళనలు. బ్రెక్సిట్ భయాందోళనలు, చౌకైన చమురును ఆర్థికంగా దెబ్బతీశాయి. భారతదేశం కూడా ఈ క్షీణతలో చిక్కుకుంది. దాని కారణంగా ఒక్క రోజులోనే 7 లక్షల కోట్ల రూపాయలు నష్టపోయాయి. ఇది ఒక హెచ్చరిక. రెండు వైపులా ప్రపంచ సంబంధాలు దెబ్బతిన్నాయి. ట్రంప్ దెబ్బకు ఒక్కరోజులో నలుగురు భారతీయుల కుబేరుల సంపద 10.3 బిలియన్ డాలర్లు క్షీణించింది. ఈ విషయాన్ని ఫోర్బ్స్ రియల్ టైమ్ బిలియనీర్ లిస్ట్ వెల్లడించింది. భారతీయుల సంపన్నుల జాబితాలో తొలి నాలుగు స్థానాల్లో ఉన్నారు ప్రముఖ వ్యాపారవేత్తలు. వారిలో ముకేశ్ అంబానీ, గౌతమ్ అదానీ, సావిత్రి జిందాల్ ఫ్యామిలీ, శివ్ నాడార్. సోమవారం స్టాక్ మార్కెట్ కుప్పకూలాయి. దాని దెబ్బకు ఆయా వ్యాపారవేత్తల సంపద ఒక్క రోజు భారీగా తగ్గింది. ఫోర్బ్స్ రియల్ టైమ్ బిలియనీర్ లిస్ట్ స్వయంగా వెల్లడించింది. దాదాపు 10.3 బిలియన్ డాలర్లు సంపద క్షీణించినట్లు వెల్లడించింది. దేశంలో అత్యంత ధనికుడు రిలయన్స్ అధినేత ముకేశ్ అంబానీ. ఆయన సంపద విలువ ఒక్కరోజు 3.6 బిలియన్ డాలర్లు తగ్గిపోయింది. ప్రస్తుతం ఆయన సంపద 87.7 బిలియన్ డాలర్లకు పడిపోయింది. ఇక అదానీ గ్రూప్‌ను నడుపుతున్న గౌతమ్ అదానీ సంపదలో 3 బిలియన్ల డాలర్ల తగ్గుదల స్పష్టంగా కనిపించింది. ఆయన నికర విలువ ఇప్పుడు 57.3 బిలియన్లు డాలర్లకు చేరింది. జిందాల్ గ్రూప్ యజమానులైన సావిత్రి జిందాల్ ఫ్యామిలీ 2.2 బిలియన్లు డాలర్లను కోల్పోయింది. ప్రస్తుతం వారి సంపద 33.9 బిలియన్లు పడిపోయింది. ప్రపంచ ధనవంతుల జాబితాలో 45వ స్థానంలో ఉన్నారు ఆమె. హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ వ్యవస్థాపకురాలు శివ్ నాడార్ ఈ జాబితాలోకి చేరిపోయారు. సోమవారం ఒక్కరోజు ఆయన సంపద 1.5 బిలియన్ డాలర్లు నష్టాన్ని చవిచూసింది. దీంతో ఆయన సంపద విలువ ప్రస్తుతానికి 30.9 బిలయన్లు డాలర్లుగా ఉంది. ప్రపంచ వ్యాప్తంగా స్టాక్ మార్కెట్లు అమ్మకాల ఒత్తిడితో కుప్పకూలాయి. దీంతో వ్యాపారవేత్తల సంపద ఆవిరైపోయింది. పెరుగుతున్న వాణిజ్య ఉద్రిక్తతలు, అమెరికాలో మాంద్యం భయాల కారణంగా పెట్టుబడిదారులు ఆలోచనలోపడ్డారు. సోమవారం రోజు బీఎస్ఈ సెన్సెక్స్ 2,200 పాయింట్లు పడిపోయింది. అటు నిఫ్టీ కూడా 700 పాయింట్లు పైగానే కోల్పోయింది. సెన్సెక్స్ బోర్డులో మదుపరులు అమ్మకాలకు మొగ్గు చూపడంతో అన్ని సూచీలకు సెగ తగిలింది. ప్రపంచ కుబేరుల పరిస్థితికి వద్దాం. 2025లో వారెన్ బఫెట్ సంపద 12.7 బిలియన్ డాలర్లు పెరిగి 155 బిలియన్ డాలర్లకు చేరింది. ఎలాన్ మస్క్ సంపద 130 బిలియన్ డాలర్లు తగ్గి 302 బిలియన్ డాలర్లకు పడిపోయింది. జెఫ్ బెజోస్ సంపద 45.2 బిలియన్ డాలర్లు తగ్గి 193 బిలియన డాలర్లకు చేరుకుంది. మార్క్ జూకర్ బర్గ్ సంపద 28.1 బిలియన్ డాలర్లు తగ్గి 179 బిలియన్ డాలర్లు చేరింది. బెర్నార్డ్ ఆర్నాల్ట్ సంపద 18.6 బిలియన్లు తగ్గి 158 బిలియన్ డాలర్లకు పడిపోయింది. బిల్ గేట్స్ సంపద సైతం 3.38 బిలియన్ డాలర్లు క్షీణించింది. 155 బిలియన్ డాలర్లుగా ఉన్నట్లు ఫోర్బ్స్ రియల్ టైమ్ బిలియనీర్ లిస్ట్ తెలిపింది.

## తాటి చెట్టు పైనుంచి పడి గీత కార్మికుడికి గాయాలు



పెద్దపల్లి,ఏప్రిల్ 09:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) పెద్దపల్లి మండలం ముత్తారం గ్రామానికి చెందిన గీత కార్మికుడు బాలసాని జంపయ్య (46) బుధవారం ప్రమాదవశాత్తు తాటిచెట్టుపై నుండి కిందపడి తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనలో ఆయన తలకు,కాళ్లు చేతులకు బలమైన గాయాలు కావడంతో అపస్మారక స్థితికి చేరుకున్నారు. ముత్తారం కల్లు గీత పారిశ్రామిక సంఘం అధ్యక్షుడు తీగల శ్రీనివాస్,ఇతర సభ్యులు వెంటనే స్పందించి జంపయ్యను హుటాహుటిన పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వైద్యులు ఆయనకు చికిత్స అందిస్తున్నారు. ఈ సందర్భంగా గీత పారిశ్రామిక సంఘం అధ్యక్షుడు తీగల శ్రీనివాస్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన జంపయ్యను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు.



## రైతులకు ఊరట చివరి తడికి నీరు విడుదల

### నేటి నుండి ఎస్సారెస్పీ నీరు విడుదల - ఎమ్మెల్యే విజయరమణ రావు



పెద్దపల్లి,ఏప్రిల్ 09:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

పెద్దపల్లి జిల్లాలోని వివిధ మండలాలకు,పెద్దపల్లి నియోజకవర్గం చివరి ఆయకట్టు వరకు చివరి తడి కింద ప్రత్యేకంగా D-83, D-86 ప్రధాన కాల్వల ద్వారా ఈనెల 10 నుండి ఎస్సారెస్పీ నీటిని విడుదల చేస్తున్నట్లు ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు తెలిపారు. బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే వాజయరమణా రావు మాట్లాడుతూ ప్రభుత్వం గతంలో నిర్ణయించిన సాగునీటి సరఫరా గడువు ముగిసినప్పటికీ, అక్కడక్కడా వరి,మొక్కజొన్న పంటలకు నీటి అవసరం ఉందని గుర్తించి,ఐటీ మంత్రి శ్రీధర్ బాబు,జిల్లా ఇన్చార్జి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. వారి సహకారంతో ముఖ్యమంత్రిని ఒప్పించి చివరి తడి కోసం నీటిని విడుదల చేయిస్తున్నామని ఆయన వెల్లడించారు. నాలుగు రోజుల పాటు ఈ రెండు ప్రధాన కాల్వల ద్వారా ఎస్సారెస్పీ నీరు సరఫరా చేయబడుతుందని,రైతులు నీటిని పొదుపుగా వాడుకోవాలని కోరారు. ఎస్సారెస్పీ ప్రాజెక్టులో నీరు తక్కువగా ఉన్నందున,ఇకపై కేవలం తాగునీటి అవసరాలకే వినియోగిస్తారని ఆయన స్పష్టం చేశారు. అయినప్పటికీ, మంత్రుల సహకారంతో రైతుల కోసం చివరి ప్రయత్నంగా నీటిని విడుదల చేయడానికి ముఖ్యమంత్రిని ఒప్పించామని ఆయన అన్నారు. నీటి సరఫరాకు అంగీకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క,మంత్రులు శ్రీధర్ బాబు,ఉత్తమ్ కుమార్ రెడ్డి లకు ఎమ్మెల్యే విజయరమణ రావు కృతజ్ఞతలు తెలిపారు.

## కోడిపుంజులపల్లి ప్రాథమిక పాఠశాల కు విరాళం ఇచ్చిన వారికి శాలువాతో సన్మానం





ఎండపల్లి, ఏప్రిల్ 09 : ( ప్రజా కలం ప్రతినిధి )

జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం గుల్లకోట గ్రామపంచాయతీ పరిధిలో కోడిపుంజులపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లో బుధవారం రోజున పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాలోతు జ్యోతి, ఎండపల్లి ఎంఈఓ గుండేటి రామచంద్రం ఆధ్వర్యం లో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లో చదువుకున్న జల్లెల కిరణ్ ప్రస్తుతం జీవనోపాధి కోసం దోహకత్తర్ లో ఉంటున్నాడు చదువుకున్న పాఠశాలకు ఏదో రకంగా డెవలప్మెంట్ పరంగా సహాయం చేయాలని ఉద్దేశంతో ఒక్క లక్ష 100000 రూపాయలను పాఠశాల పంపీయడంతో పాఠశాలల్లో రేకులు, సీసీ, పెయింటింగ్, మెయింటెనెన్స్ లో భాగంగా పనిచేయడం జరిగిందని హెచ్‌ఎం జ్యోతి తెలిపారు జల్లెల్ల కిరణ్ అందుబాటులో లేనందున వారి యొక్క తల్లిదండ్రులకు చిరు సన్మానం అలాగే శిలాఫలకం వేయడం జరిగిందని జల్లెల్ల కిరణ్ తల్లి తండ్రి జల్లెల్ల పద్మ-కొమురయ్య అక్క కవిత లకు ఘనంగా సన్మానించి మేమోంటో ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఈఓ గుండేటి రామచంద్రం గుల్లకోట గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు కారోబార్ రామగిరి వెంకటేష్ ప్రధానోపాధ్యాయురాలు మాలోతు జ్యోతి ఉపాధ్యాయురాలు తాటికొండ అరుణ అంగన్ వాడి టీచర్ కొప్పుల పుష్పల ఆయా చీకటి శ్యామల విద్యా కమిటీ చైర్మన్ గుండ గంగయ్య మూల శ్రీనివాస్ గర్వంద అంజయ్య జల్లెల రాజు గర్వంద మల్లేశం జక్కుల స్వామి జల్లెల్ల స్వామి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నట్లు ప్రధానోపాధ్యాయురాలు మాలోతు జ్యోతి తెలిపారు.

## కేంద్రం కుట్రలను తిప్పికొట్టాలి

### రాజ్యాంగ పరిరక్షణ కోసం కాంగ్రెస్ పాదయాత్ర - ఎమ్మెల్యే విజయరమణ రావు




పెద్దపల్లి,ఏప్రిల్ 09:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) రాజ్యాంగ సవరణ పేరుతో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రిజర్వేషన్లకు ముప్పు తెచ్చే ప్రయత్నం చేస్తోందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ఆరోపించారు. అభివృద్ధి, సంక్షేమాన్ని విస్మరించి కుల,మతాల మధ్య చిచ్చు పెట్టడమే బీజేపీ ఎజెండా అని ఆయన దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పిలుపు మేరకు రాజ్యాంగ పరిరక్షణ కోసం ఎలిగేడు మండలం ర్యాకల్ దేవుపల్లి గ్రామం నుండి రాములపల్లె గ్రామం వరకు బుధవారం సాయంత్రం కాంగ్రెస్ నాయకులతో కలిసి ఎమ్మెల్యే విజయరమణ రావు పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లనే ఇప్పటికీ బలహీన వర్గాలకు ప్రయోజనం కలుగుతోందని అన్నారు. పెద్ద కుబేరుల కోసమే రాజ్యాంగ సవరణకు కేంద్రం ప్రయత్నిస్తోందని విమర్శించారు. ఈ కుట్రలను తిప్పి కొట్టాల్సిన బాధ్యత ప్రతి పౌరునిపై ఉందని ఆయన పిలుపునిచ్చారు. ఏఐసీసీ అగ్రనేత చేపట్టిన రాజ్యాం పరిరక్షణ యాత్రకు ప్రజలు,ముఖ్యంగా అనగారిన వర్గాలు మద్దతు ఇవ్వాలని కోరారు. నల్లధనాన్ని వెలికితీస్తామని హామీ ఇచ్చి బీజేపీ మాట తప్పిందని,వారికి నల్లధనాన్ని తెల్లధనంగా మార్చుకునే అవకాశం ఇచ్చారని ఆరోపించారు. జన్ ధన్ ఖాతాల్లో డబ్బులు జమ చేస్తామని చెప్పి ఒక్క పైసా కూడా వేయలేదని విమర్శించారు. కుల,మతాల మధ్య విభేదాలు సృష్టించి రాజకీయ లబ్ధి పొందడమే బీజేపీ విధానమని ఆయన అన్నారు. కోట్లాది ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన ప్రధాని మోడీ ఆ దిశగా కనీసం ఆలోచన కూడా చేయడం లేదని విమర్శించారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉపాధి హామీ పథకం ద్వారా పేదల కడుపు నింపిందని గుర్తు చేశారు. రాష్ట్రంలో నిధుల కొరత ఉన్నప్పటికీ సీఎం రేవంత్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని కొనియాడారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా పేరుగాంచిన భారతదేశ రాజ్యాంగాన్ని మార్చేందుకు కేంద్రం కుట్ర చేస్తోందని ఆరోపించారు. కేంద్రం కుట్రలను ప్రజలకు వివరించి వారిని చైతన్యవంతులుగా చేసేందుకు రాహుల్ గాంధీ గ్రామ గ్రామాన పాదయాత్ర చేయాలని నిర్ణయించారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు,వ్యవసాయ మార్కెట్ చైర్మన్లు, సింగిల్ విండో చైర్మన్లు,డైరెక్టర్లు,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు, ఎలిగేడు మండల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కేసుల ఛేదనలో సీసీ కెమెరాల పాత్ర కీలకం : డీఎస్పీ రఘు చందర్



గొల్లపెల్లి ఏప్రిల్ 09 ప్రజా కలం ప్రతినిధి మండల కేంద్రంలోనీ కల్యాణ రామచంద్రస్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన ఎనిమిది సి సి కెమరాలను జగిత్యాల డిఎస్పీ రఘుచందర్ ప్రారంభించారు. డిఎస్పీ మాట్లాడుతూ నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని, నేరాలను కట్టడి చేయవచ్చని కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా ప్రార్థన మందిరాల్లో దొంగతనాల నివారణ కోసం జిల్లా పోలీసుల విజ్ఞప్తి మేరకు కళ్యాణ రామచంద్రస్వామి ఆలయంలో ఏర్పాటు చేశారనీ ప్రతి ఒక్కరూ సిసి కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావడం ద్వారానే నేర రహిత సమాజ నిర్మాణం సాధ్యమని,నేరాల నియంత్రణ, శాంతి భద్రతలు కాపాడేందుకు సీసీ కెమెరాలు ఎంతగానో దోహదపడతాయని సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలను అదుపు చేయవచ్చని, దొంగతనాలు నివారించేందుకు అవకాశం ఏర్పడుతుందన్నారు. రోడ్డు ప్రమాదాలు, దొంగతనాలు తదితర ఘటనలు జరిగిన పరిస్థితుల్లో సీసీ కెమెరాల ద్వారా వారిని గుర్తించి పట్టుకోవడానికి పోలీసులకు మూడో నేత్రంగా ఉపయోగపడుతుందన్నారు. గొల్లపల్లి మండలంలోని ప్రజలు తమ వ్యక్తిగత భద్రత కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు లో ముందుకు వచ్చి పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. ఈ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంలో కృషి చేసిన వారిని డీఎస్పీ అభినందించారు . ఈ కార్యక్రమంలో ధర్మపురి సి.ఐ రాం నరసింహారెడ్డి , గొల్లపెల్లి ఎస్ఐ చిర్ర సతీష్, బుగ్గారం ఎస్ఐ శ్రీధర్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ భూమయ్య,ఆలయ కమిటీ సభ్యులు, హనుమాన్ దీక్షాపరులు, గొల్లపెల్లి ప్రజలు , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్ఎస్ యుఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి



మంగపేట ఏప్రిల్ 09 (ప్రజా కలం ప్రతినిధి)

ములుగు జిల్లా మంగపేట మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోకన్న ఆదేశాల మేరకు, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇస్సార్ ఖాన్, ఎన్ఎస్ యుఐ జిల్లా అధ్యక్షులు మామిడిశెట్టి కోటి సూచనల మేరకు ఎన్ఎస్ యుఐ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మంగపేట మండల ఎన్ఎస్ యుఐ అధ్యక్షుడు బోడ జయరాజ్ ఆధ్వర్యంలో మంగపేట మండల కేంద్రం లోని వైస్సార్ విగ్రహం వద్ద ఎన్ఎస్ యుఐ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ముఖ్య అతిధిగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి విచ్చేసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమం లో... జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యానయ్య, జిల్లా కార్యదర్శి తుడి భగవాన్ రెడ్డి, మండల కార్యదర్శి ఎంపెల్లి సమ్మయ్య, మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు... పగిడిపల్లి వెంకటేశ్వర్లు, ఎంపెల్లి వీరస్వామి, ఎడ్ల నరేష్, యూత్ గౌరవ అధ్యక్షుడు జంగం భానుచందర్,పల్లె శోభన్, కాటూరి నాగయ్య,చందా మల్లయ్య, దాసరి ఎల్లయ్య, ఎల్ పి కిరణ్, తదితరులు పాల్గొన్నారు....

## పురుగుల మందు తాగిన వ్యక్తిని ప్రభుత్వ హాసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి

### - కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ఎస్ఐ ఆర్ ఉమాసాగర్

ఎండపల్లి, ఏప్రిల్ 09 : ( ప్రజా కలం ప్రతినిధి )

జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం గొడిశెలపేట గ్రామనికి చెందిన అల్లే లచ్చయ్య వయస్సు(58) సంవత్సరాలు తండ్రి రాయమల్లు కులం యాదవ్ అను వ్యక్తి కూలి పని చేసుకుంటూ జీవిస్తాడు అతనికి గత 15 సంవత్సరాలుగా శరీరంలో కుడి భాగం వైపు నొప్పి తో బాధ పడేవాడు వివిధ హాస్పిటల్ లో చికిత్స తీస్కున్నపటికి తన ఆరోగ్యం బాగు కాలేదు దీంతో జీవితం పై విరక్తి చెంది తేదీ 07.04.2024 రోజున రాత్రి 08:00 నుండి 11:00 మధ్యన గడ్డిమందు త్రాగగా గమనించిన కుటుంబ సభ్యులు జగిత్యాల ప్రభుత్వ హాస్పిటల్ తరలించగా చికిత్స పొందుతూ తేది 08.04.2025 రోజున మధ్యాహ్నం 2:00 గంటల సమయంలో చనిపోయాడు మృతుడికి ఒక్క కుమారుడు (20) కుమార్తె(18) సంవత్సరాల వయసు వారు ఉన్నారు మృతుని భార్య అల్లె విజయ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని పంచనామా నిర్వహించి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఆర్ ఉమాసాగర్ తెలిపారు.

## గిరిజన యువకుడు దారుణ హత్య

### గొడ్డలితో నరికి చంపిన దుండగులు



మంగపేట ఏప్రిల్ 09 (ప్రజా కలం ప్రతినిధి)

ములుగు జిల్లా వాజేడు మండలం పేరూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని కొత్త టేకులగూడెం గ్రామానికి చెందిన గిరిజన యువకుడు వాసం విజయ్ 28 సంవత్సరాలు గుర్తు తెలియని దుండగులు తలపై గొడ్డలితో మోది అతి దారుణంగా హత్య చేశారు ఈ సంఘటన వివరాలు తెలుసుకున్న వెంకటాపురం సిఐ బండార్ కుమార్ పేరూరు ఎస్సై గుర్రం కృష్ణ ప్రసాద్ సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. తదనంతరం కుటుంబ సభ్యుల నుండి వివరాలు సేకరించి విచారణ ప్రారంభించారు గుర్తు తెలియని వ్యక్తులు ఇంతటి దారుణానికి ఒడిగట్టడంతో టేకులగూడెం గ్రామంలో అలజడి మొదలైంది ఈ హత్యకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. హత్య పైన పలు అనుమానాలు రేకెత్తుతున్నాయి.

## ఫిట్స్ రావడంతో ప్రమాదవశాత్తు బావిలో పడి వ్యక్తి మృతి

### - జగదేవ్ పేట లో శుభకార్యానికి వచ్చిన వ్యక్తి కానరాని లోకాలకు వెళ్లిన మహేష్

ఎండపల్లి, ఏప్రిల్ 09 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం జైన గ్రామానికి చెందిన సంగెపు మహేష్ వయస్సు (40) సంవత్సరాలు తండ్రి లింగయ్య కులం రజక అను అతను ఉపాధి నిమిత్తం ముంబాయ్ లో కూలి పని చేసుకుంటూ జీవిస్తాడు అతడు గత 10 సంవత్సరాలుగా ఫీట్స్ వ్యాధితో బాధపడుతూ ఉండేవాడు తేదీ 07.04.2025 రోజున వెల్గటూర్ మండలం జగదేవ్ పేట లో తన బంధువుల ఇంటిలో శుభకార్యం ఉండగా అతను కుటుంబం తో కలసి వచ్చినాడు తేదీ 09.04.2025 రోజున ఉదయం 5:00 గంటల సమయాన బహుర్భుమి తీర్చు కోవడం కొరకు గ్రామ శివారు లోని గుగ్గిళ్ల మల్లేశం వ్యవసాయ బావి వద్దకు వెళ్లగా ఆ సమయం లో అతడికి ఫీట్స్ రావడం తో ప్రమాదవశాత్తు అట్టి బావిలో పడి చనిపోయినాడు మృతుడి భార్య సంగెపు మంగ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని పంచనామా నిర్వహించి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఆర్ ఉమాసాగర్ తెలిపారు.



# వినోద్ రెడ్డి దాతృత్వంతో మళ్లీ వెలిగిన లాండ్రీ షాపు

**- ఎమ్మెల్యే విజయ రమణారావు చేతుల మీదుగా లాండ్రీ షాపు ప్రారంభం**



పెద్దపల్లి,ఏప్రిల్ 09:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

నిరాశ్రయులకు సహాయం చేయడం గొప్ప విషయమని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. పెద్దపల్లి పట్టణంలోని భూంనగర్‌లో ఇటీవల షార్ట్ సర్క్యూట్ కారణంగా లాండ్రీ షాపు కాలిపోయి జీవనోపాధి కోల్పోయిన కుటుంబానికి విజ్ఞన్న యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు అల్లం వినోద్ రెడ్డి అండగా నిలిచారు. ఆయన సొంత ఖర్చులతో రూ. 10 వేలు వెచ్చించి అదే ప్రాంతంలో కొత్త లాండ్రీ షాపును ఏర్పాటు చేయించారు. బుధవారం ఈ షాపును ఎమ్మెల్యే విజయ రమణారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సామాజిక సేవలో వినోద్ రెడ్డి చేస్తున్న కృషిని అభినందించారు. ఒక కుటుంబానికి అండగా నిలిచి వారికి ఉపాధి కల్పించడం అభినందనీయమని కొనియాడారు. ప్రతి ఒక్కరూ తమకు తోచిన విధంగా సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. అంతకుముందు, అల్లం వినోద్ రెడ్డి ఎమ్మెల్యే విజయ రమణారావుకు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం నాయకులు ఎమ్మెల్యేను పూలమాల మరియు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దొడ్డపల్లి జగదీష్,తూముల సుభాష్ రావు,బొడ్డుపల్లి శ్రీనివాస్,భూతగడ్డ సంపత్,అమ్రేష్, డివిఎస్ మూర్తి,అస్లాం తదితరులు పాల్గొన్నారు.

# సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలు అరికట్టవచ్చు

**- గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల నేరాలు అరికట్టే అవకాశం ఉంటుంది**
**- నవాబుపేట్ ఎస్సై కే అరుణ్ కుమార్**
**- మైతాఫ్ ఖాన్ గూడ లో సీసీ కెమెరాల అవగాహన కార్యక్రమం**



వికారాబాద్ జిల్లా ఏప్రిల్ 9 ( ప్రజా కలం ప్రతినిధి :)

గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల నేరాలు అరికట్టే అవకాశం ఉందని నవాబుపేట్ ఎస్సై కే అరుణ్ కుమార్ అన్నారు. మండల పరిధిలోని మైతాఫ్ ఖాన్ గూడ గ్రామంలో బుధవారం ఎస్ఐ అరుణ్ కుమార్ ఆధ్వ ర్యంలో సీసీ కెమెరాల ఏర్పాటుపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసుల తో సమానమని, సీసీ కెమెరాల వల్ల భద్రత ప్రమాణాలు మెరుగుపడతాయని తెలిపారు. అలాగే రోడ్డు ప్రమాదాలు, దొంగతనాల నివారణకు రోడ్డు ప్రమాదాల్లో వాహనాలను గుర్తించేందుకు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగప డతాయని తెలిపారు. గ్రామంలోని ప్రధాన రహదారులు బస్టాండ్ చౌరస్తాలో ఏర్పాటు చేస్తే నేరాలను అరికట్టవచ్చని తెలిపారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు గ్రామ పెద్దలు, దాతలు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామస్తులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామస్థాయిలో బీజేపీ బలోపేతమే లక్ష్యం

**- తల్లాడ మండల అధ్యక్షులు చల్లా నాగులు**



తల్లాడ, ఏప్రిల్ 9 (ప్రజా కలం న్యూస్): పార్టీ ఆవిర్భావ వేడుకలను పురస్కరించుకొని గావ్ చలో బస్తి చలో అభియాన్ కార్యక్రమం ప్రతి బూత్ స్థాయిలో కార్యకర్తలు రాష్ట్ర పార్టీ ఇచ్చిన కార్యక్రమాలను నిర్వహించాలని ఈరోజు తల్లాడ మండల అధ్యక్షులు చల్లా నాగులు అధ్యక్షతన భారతీయ జనతాపార్టీ పట్టణ కార్యవర్గ సమావేశం జి ఎన్ ఆర్ గార్డెన్ నందు తల్లాడ లో నిర్వహించటం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా ఖమ్మం జిల్లా పార్లమెంటరీ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు ఆపతి వెంకట రామారావు , నంబూరి రామలింగేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి బూత్ స్థాయి లో కార్యకర్తలు సైనికుల్లా పని చెయ్యాలి అని సూచన చేశారు, అదే విధంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టె పదకాలను జనంలోకి తీసుకోని వెళ్లేలాని, రాబోయే స్థానిక ఎలక్షన్లో వార్డ్కి, సర్పంచ్ ల కీ, ఎంపీటీసీ లకి, జడ్పీటీసీ లకి పోటీలో ఉండాలని సూచించారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె కృష్ణారావు, పులి వెంకటేశ్వర్లు, మలేడి వెంకటయ్య, ఉద్దగిరి రామారావు,రాయల రమేష్, యద్దనపూడి శ్రీనివాసు, సంగీతం సాయి చందు, గుండేల గురునాథం, వీరేందర్, నాగేశ్వరరావు, ఎల్లంకి సుధాకర్, కామేపల్లి వీరయ్య,యేము అశోక్, పెరిక కిరణ్, చల్లా నరేష్, చల్లా రాము చల్లా నరసింహారావు గొల్లమందల నరేష్ పాల్గొన్నారు.



## ఎల్కతుర్తిలో రజతోత్సవ సభను

# విజయవంతం చేయాలి

**- సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య..**

తల్లాడ, ఏప్రిల్ 9 (ప్రజాకలం న్యూస్):

తల్లాడ మండలం బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రెడ్డం వీరమోహన్ రెడ్డి గృహం నందు వీర మోహన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన మండల ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా సండ్ర వెంకటవీరయ్య మాట్లాడుతూ ఈ నెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ రజతోత్సవ సభను పండుగలా నిర్వహించాబోతున్నామని,. ఈ కార్యక్రమానికి ముఖ్య నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని సండ్ర పిలుపునిచ్చారు. ఈ నెల 27న జరగనున్న రజతోత్సవ సభపై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు,మండల ప్రధాన కార్యదర్శి దుర్గిదేవర వెంకటలాల్,టౌన్ అధ్యక్షుడు జీవిఆర్ , మైనారిటీ నాయకులు షేక్ ఈసుబ్, తల్లాడ మండల బి ఆర్ ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు శీలం శ్రీనివాస్ రెడ్డి, జోనల్ ఛైర్మెన్ లు బద్దం కోటిరెడ్డి, దగ్గుల శ్రీనివాస్ రెడ్డి, కేతినేని చలపతిరావు, దిరిశాల దాసు రావు, వైరా మార్కెట్ కమిటి మాజీ డైరెక్టర్ నాయుడు శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ లు తూము శ్రీనివాసరావు, వజ్రాల రామిరెడ్డి, శెట్టిపల్లి లక్ష్మణరావు, ఇంజం కృష్ణార్జున రావు, చంద్రరావు, కాంపల్లి వంశీ, ఆయిలూరి శివారెడ్డి , ఇనపనురి అంబేద్కర్ , వనిగండ్ల అశోక్, వరపర్ల ఉదయ్, జొన్నలగడ్డ కిరణ్ , వైస్ ప్రెసిడెంట్ గుండ్ల వెంకటేశ్వరావు, ఇజ్జీగాని గోవిందరావు, గరిడిపల్లి రాము, కంపాటీ జమలయ్య, అద్దంకి వెంకటేశ్వరావు, నరసింహ, రామిరెడ్డి, పోతులూరి వెంకట్, తాళ్లూరి నరసింహారావు,వజ్రాల రామిరెడ్డి, అంబేద్కర్,



ఉదయ్, సీతారామరెడ్డి, చావ నాగేశ్వరరావు, కట్టా రామారావు,విశనేపల్లి వీరయ్య, రఘు, సత్తుపల్లి నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ సోషల్ మీడియా విభాగం అధ్యక్షులు వినుకొండ వెంకటేశ్వరావు యూత్ నాయకులు యూసేన్ , తల్లాడ మండల బి ఆర్ ఆర్ యువజన విభాగం కార్యదర్శి కంపాటి శశి కుమార్, తల్లాడ బి ఆర్ ఎస్ పార్టీ టౌన్ ఉపాధ్యక్షులు సంగసాని శ్రీను మండల బి ఆర్ ఎస్ పార్టీ సోషల్ మీడియా పమ్మి కృష్ణారావు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అన్నారుగూడెంలో నేడు అంకమ్మ జాతర ప్రారంభం

**- ఐదు రోజులపాటు అంబరాన్ని తాకేలా మహా జన జాతర**
**- ప్రత్యేక వాలంటీర్ టీం నిఘా పర్యవేక్షణలో అమ్మవార్ల ఊరేగింపు**
**- సుదూర ప్రాంతాల నుండి వేలాది మంది భక్తులు జాతరకు హాజరు**
**- దేవాలయ కమిటీ చైర్మన్ దొడ్డ శ్రీనివాసరావు వెల్లడి**



తల్లాడ ఏప్రిల్ 09 ( ప్రజా కలం న్యూస్):

తల్లాడ మండలం, అన్నారుగూడెం గ్రామంలో అంకమ్మ,మద్దిరావమ్మ, మహాలక్ష్మమ్మల మహా జాతర. నేటి నుండి ప్రారంభమని దేవాలయ కమిటీ చైర్మన్ దొడ్డ శ్రీనివాసరావు ఒక ప్రకటనలో వెల్లడి చేశారు. ఈనెల 10 వ తారీకు నుండి 14 వ తారీకుఖు వరకు గురు,శుక్ర,శని,ఆది,సోమ వారాలలో జరగనుందని ఈ జాతర మహోత్సవాలకు సుదూర ప్రాంతాల నుండి అనగా ఆంధ్రప్రదేశ్,తెలంగాణ రాష్ట్రాల నుండి ముఖ్యంగా హైదరాబాద్, విజయవాడ,కంచికచర్ల, భద్రా చలం,వాజేడు, కుక్కునూరు,కూనవరం ఇల్లందు,మహబూబాద్, వరంగల్, కొత్తగూడెం, సత్తుపల్లి,తిరువూరు, ఖమ్మం,కోదాడ,మధిర, ఎర్రుపాలెం,జూలూరుపాడు, చంద్రుగొండ,కారేపల్లి, కామేపల్లి,ఏన్కూర్ తదితర ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఐదు రోజులు పాటు జరిగే ఈ జాతర మహోత్సవాలు కని,విని ఎరగని రీతిలో జరుగుతాయని. అనేక సాంస్కృతిక కార్యక్రమాలు, అమ్మవార్లకు ప్రత్యేక అభిషేక పూజా కార్యక్రమాలు ఉంటాయని. జాతరలో ఎటువంటి అవాంతరనీయమైన సంఘటనలు జరగకుండా ప్రత్యేక వాలంటీర్స్ బృందాలను ఏర్పాటు చేశామని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. అంతేకాకుండా 12,13,14 ఈ మూడు రోజులు పాటు మహా అన్నదాన కార్యక్రమం ఉంటుందన్నారు. భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక హెల్ప్ డెస్క్,హెల్త్ క్యాంపు తదితర ఏర్పాట్లు చేసామని ప్రతి ఒక్కరు ఈ సదుపాయాలను వినియోగించుకోవాలని భక్తులను ఆయన కోరారు. బుధవారం ముందస్తుగా జాతర ఏర్పాట్లను ఆయన పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం జాతర షెడ్యూల్ ను పత్రికా విలేకరులకు ఆయన తెలియజేశారు. గురువారం ఉదయం ఆలయ ప్రధాన అర్చకులు సుబ్రహ్మణ్యశ్వర శర్మ మంత్రోచ్చారణతో ఆలయ ప్రాంగణం తోరణపాకులతో అలంకరణ చేయబడుతుందని అదేవిధంగా అమ్మవార్లకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఉంటాయన్నారు. గురువారం సాయంత్రం 6.0 గంటల నుండి శుక్రవారం సాయంత్రం 8.0 గంటల వరకు దాదాపు 24 గంటలకు పైగా అమ్మవార్ల మహా ఊరేగింపు కార్యక్రమం నిర్విరామంగ భారీ భక్త జన సందోహంతో పెద్ద ఎత్తున జరుగుతుందని,తదుపరి షెడ్యూల్ యధావిధిగా ఉంటాయని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు,జాతర కమిటీ వాలంటీర్స్,అంకమ్మ తల్లి భక్త బృందం,గ్రామ పెద్దలు,కుల మతాలకతీతంగా అన్ని వర్గాల ప్రజలు, పాల్గొన్నారు..

# కాంగ్రెస్ సీనియర్ నాయకుడుకి నివాళ్ళు అర్పించిన పార్టీ నేతలు.

పాలేరు ఏప్రిల్ 09( ప్రజా కలం న్యూస్)

గట్టుసింగారం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు చంద్రు సీతారాంరెడ్డి గుండెపోటుతో మృతి చెందారు. ఆయన కుమారుడు చంద్రు వీరారెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకుడిగా మండలంలో పనిచేస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న కూసుమంచి మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు గట్టుసింగారం గ్రామం వెళ్ళి సీతారామ్ రెడ్డి మృతదేహానికి శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు ఓదార్చారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మహ్మద్ హాఫిజుద్దీన్, పెంద్ర అంజయ్య, కొండా శ్రీనివాస్ రావు, నెల్లూరి వీరభద్రం, చాట్ల పరుశురాం, ఆలేటి



రాంబాబు, వాకా సుధారాణి, మునిగంటి రాములు, చాట్ల సత్యనారాయణ, గుండా భూపాల్ రెడ్డి, బెల్లంకొండ సాయికిరణ్, గుండా బుచ్చిరెడ్డి, గుండా లింగారెడ్డి, శేషిరెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# గావ్ ఛలో..బస్తీ ఛలో కార్యక్రమం పై సమావేశం



కాల్వశ్రీరాంపూర్,ఏప్రిల్ 09:(ప్రజాకలం ప్రతినిధి) భారతీయ జనతా పార్టీ గావ్ ఛలో,,బస్తీ ఛలో కార్యక్రమం పై బిజెపి క్రియాశీల సభ్యుల సమావేశం బుధవారం మండల కేంద్రంలోని పాండవుల గుట్ట ఆలయ సమీపంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పార్టీ ఆవిర్భావ కార్యక్రమాల ఇన్చార్జ్ ఊషణ అన్వేష్ పాల్గొని. గావ్ ఛలో,,బస్తీ ఛలో కార్యక్రమం పై దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అన్వేష్ మాట్లాడుతూ భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రంలో రాబోయేది బిజెపి ప్రభుత్వం అని మొన్న జరిగిన ఎమ్మెల్సీ ఎలక్షన్స్ లో బిజెపి కార్యకర్తలు ఎంతో కష్టపడి బిజెపిని గెలిపించుకున్నారని అన్నారు. అదే విధంగా ఏప్రిల్ 10,11,12 న గ్రామాలలో జరిగే గావ్ ఛలో,,బస్తీ ఛలో కార్యక్రమం గురుంచి పార్టీ సంస్థాగతంగా చర్చించుకోవడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు గూడెపు జనార్ధన్ రెడ్డి,ములుకోజు వెంకన్న,చల్ల చంద్రమౌళి,శంకరా చారి,సల్వాల బాలు,కొమ్ము లక్ష్మణ్,ఎండి రఫీ,రాగుల రాజకుమార్, నరేష్,కూస రాజు,సల్వాల సది,చిక్కుల శివ,ఓర్పుల శ్రీనివాస్,జంగ శ్రీనివాస్,కల్వల సంపత్,కిరణ్ రెడ్డి,మహేందర్,కొమ్ము రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు మన అగ్రిటెక్ స్టోర్‌ను

# సద్వినియోగ పరచుకోవాలి

**- జెడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి - మండల కేంద్రంలో మన అగ్రిటెక్ స్టోర్ ను ప్రారంభించిన మాజి జెడ్పిటిసి**



కాల్వశ్రీరాంపూర్,ఏప్రిల్ 09:(ప్రజాకలం ప్రతినిధి)రైతులు మన అగ్రిటెక్ స్టోర్ ను సద్వినియోగపరుచుకోవాలని మాజీ జడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి రైతులను కోరారు. బుధవారం మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన మన అగ్రిటెక్ స్టోర్ ను నిర్వహితులతో కలిసి ప్రారంభించారు.రైతులకు అవసరాల రీత్యా పనిముట్లు కొరకు సుదూర ప్రాంతాలకు వెళ్లకుండా అగ్రిటెక్ సంస్థ వారు మండల కేంద్రంలో బ్రాంచ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.రైతులకు నూతన వ్యవసాయ పనిముట్లు అగ్రిటెక్ స్టోర్ లో లభిస్తాయని మండలంలోని రైతులందరూ ఇట్టి అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలనివారు కోరారు. ఈ కార్యక్రమంలోమనఅగ్రిటెక్ నిర్వాహకులు పిన్నింటిశ్యామ్ రెడ్డి,పిన్నింటి లక్ష్మారెడ్డి,సింగిల్‌విండో ఛైర్మన్ చదువు రాంచంద్రారెడ్డి, పుప్పల నాగార్జున రావు,బండ రవీందర్ రెడ్డి,గూడపు జనార్దన్ రెడ్డి,జెట్టి దేవయ్య,ఆకారపు శ్రీనివాస్ రెడ్డి,కర్ణాకర్ రావు,రైతులు తదితరులు ఉన్నారు.

# ఈవో పై తగిన చర్యలు తీసుకోవాలి

ఖమ్మం/ తల్లాడ/ఏప్రిల్‌లి9(ప్రజా కలం న్యూస్):

తల్లాడ మేజర్ గ్రామపంచాయతీ కాంప్లెక్స్ గదులు బహిరంగ వేలం నిర్వహించాల్సి ఉండగా, గుట్టుచప్పుడు కాకుండా ఈవో స్వార్థంతో సంగీతం గదులు అద్దెకు తీసుకున్న వారితో కుమ్మక్కై, రహస్య పాటలు నిర్వహించారని, వ్యాపారాలు చేసుకునేవారు పంచాయతీ కాంప్లెక్స్ పాటలు ఎప్పుడు నిర్వహిస్తారని ఎదురుచూస్తున్న సమయంలో, గుర్తుచప్పుడు కాకుండా పాటలు నిర్వహించి పాతవారికి ప్రజలు కేటాయించడం ఏమిటని వ్యాపారస్తులు ప్రశ్నిస్తున్నారు, గ్రామపంచాయతీకి రావాల్సిన ఆదాయానికి గండికోడుతూ ఈవో తీసుకున్న నిర్ణయం గ్రామ పంచాయతీకి తీరని లోటున్న మిగిల్చింది, ఈ విషయమై బిజెపి మండల ఉపాధ్యక్షుడు సాయిచంద్, బుధవారం, డిపిఓ, డి ఎల్ పి ఓ లకు, వినతి పత్రం సమర్పించారు, వద్దులే విషయం పరిశీలించి చర్య తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చినట్లు సాయిచంద్ తెలిపారు.



# ఎంపీ రఘురాంరెడ్డిచే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందుకున్న షేక్. యాకూబ్ పాషా..

ఖమ్మం తల్లాడ ఏప్రిల్ 9 (ప్రజా కలం న్యూస్ ):

ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి చేతులమీదుగా బుధవారం తల్లాడ మండలానికి చెందిన ఇరువురికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. తల్లాడ మండలంలోని పాత పినపాక గ్రామానికి చెందిన ఇరువురు మహిళలకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు రావడంతో కాంగ్రెస్ పార్టీ తల్లాడ ముస్లిం మైనార్టీ సెల్ నాయకులు షేక్ యాకుబ్ పాషా చేతుల మీదుగా లబ్ధిదారులకు ఎంపీ అందించారు. ఈ సందర్భంగా ఎంపీతో పాషా కొద్దిసేపు మాట్లాడారు. రాజీవ్ వికాసంకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేయాలన్నారు. దీంతో స్పందించిన ఎంపీ అర్హులైన అందరికీ నిబంధనల ప్రకారం అందిస్తామని పేర్కొన్నారు. దీంతో ఎంపీకి పాషా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లబ్దిదారులు పాల్గొన్నారు.



# క్రికెట్ క్రీడలో ప్రత్యర్థులకు సింహస్వప్నం



పాలేరు ఏప్రిల్ 09( ప్రజా కలం న్యూస్ )
క్రికెట్ ఆటలో
చిరుతపులి చెలరేగిన చందం
పరుగుల వరదపారించే వీరుడు
క్రికెట్ ఆటకే వన్నెతెచ్చిన క్రీడాకారుడు
వరల్డ్ చాంపియన్ బ్యాట్స్ మేన్
సచిన్ టెండూల్కర్ చరిత్రను తిరగరాసిన బ్యాట్స్ మేన్
ఎన్నెన్నో మార్లు ఇండియన్ టీమ్ ఓటమి అంచుల నుంచి గట్టెక్కించిన మేటి క్రీడాకారుడు,
వీక్షించే హృదయాలను ఉర్రూతలూగించే ఆటగాడు
ప్రపంచ దిగ్గజ బ్యాట్స్ మేన్ ల గుండెల్లో సింహస్వప్నం
ఉరుములు మెరుపుల వానలా ఆడే క్రీడాకారుడు
పరుగుల వేగంలో పిడుగుల వీరుడు
ఒక్కో బ్యాట్స్ మేన్ అవుటయ్యి పోతున్నా ప్ భరోసా నేను చాలదా ఇండియా గెలిచేందుకు
దేశాలకు దేశాలు ఓటమి పాలవడానికి మూలం
అతనొక్కడే ఆటంతా తానై మైదానమంతా తానై
తన బ్యాటు ఆయుధమై కొడితే ఫోర్లు సిక్స్ లు అలవోకగా
మత్తపు ఏనుగుల్లాంటి టీమ్ లను మట్టికరిపించే సింహం
తాను మైదానంలో అత్యుత్సాహంగా ఉంటూ తోటి క్రీడాకారులను ఉత్సాహపరిచే క్రీడాకారుడు,%ఇ
%అతనే అతనే విరాట్ కోహ్లీ,
భారత్ గర్వించదగ్గ మేటి క్రికెట్ దిగ్గజం,
సబ్బు నాగయ్య ప్రజా కవి
సెల్:-9573996828, ఖమ్మం జిల్లా, కూసుమంచి మండలం
రాజుపేట గ్రామం.

# ఎంపీ క్యాంప్ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

### - 50 మందికి రూ. 17.23 లక్షల మేరకు లబ్ధి.



ఖమ్మం ఏప్రిల్ 09( ప్రజా కలం న్యూస్ ) ఖమ్మం నగరంలోని బుధవారం ప్రైవేటు, కార్పొరేట్ హాస్పిటళ్లలో అత్యవసర వైద్య చికిత్సలు పొందిన పేదలను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్ ) చెక్కులను ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి నగరంలోని గట్టయ్య సెంటర్ లో గల క్యాంప్ కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. ఎంపీ సిఫారసు మేరకు ఖమ్మం నియోజకవర్గానికి సంబంధించి మొత్తం 50 మందికి రూ. 17.23 లక్షల మేరకు లబ్ధి చేకూరింది. ఈ సందర్భంగా ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ.సీఎంఆర్ఎఫ్ పేదల పాలిట వరం లాంటిదని, అందుకే వేగవంతంగా ప్రభుత్వం చెక్కులు మంజూరు చేస్తోందని అన్నారు. అర్హులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు స్వామి రమేష్, కొప్పుల చంద్రశేఖర్, నాయకులు ముస్తఫా, మిక్కిలినేని నరేందర్, మాజీద్, గౌసుద్దీన్, షరీఫ్, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# కుర్నవల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం..



తల్లాడ, ఏప్రిల్ 9 ( ప్రజా కలం న్యూస్):
కుర్నవల్లి సొసైటీలో గ్రామంలో వడ్లు కొనుగోలు కేంద్రలను పూజా కార్యక్రమం నిర్వహించి ప్రారంభించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్, ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు క్వింటాకు 500 రూపాయలు బోనస్ ఇస్తుందని ప్రభుత్వం నిర్ణయించిన ధరకి రైతులందరూ వడ్లను అమ్ముకొని అధిక లాభం పొందాలని దళారులను నమ్మి మోసపోవద్దని చెప్పడం జరిగింది. సొసైటీలో రైతులకు కావాల్సిన బస్తాలను రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అందుబాటులో ఉంచిందని రైతులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ ఆయిలూరి ప్రదీప్ రెడ్డి, వ్యవసాయ అధికారి ఎండి తాజుద్దీన్ ఏఈఓ త్రివేణి డైరెక్టర్లు శీలం వెంకటేశ్వర్ రెడ్డి పోతురాజు కోటయ్య, గోరెంట్ల హక్కులు, అన్నం కోటారెడ్డి ఐలూరు శ్రీనివాస్ రెడ్డి గంటల వెంకటాచారి కట్టా దుర్గారావు కుర్నవల్లి రైతు సోదరులు, సొసైటీ అధికారులు,ఐకేపీ సంఘాల మహిళలు, వ్యవసాయ శాఖ అధికారులు, తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# రూ. 41.50 లక్షల గంజాయి కాల్చివేత

### - ఐదు ఎక్సైజ్ స్టేషన్లలోని 32 కేసుల్లో పట్టుబ డిన గంజాయి దాహనం

ఖమ్మం ఏప్రిల్ 09( ప్రజా కలం న్యూస్ )ఖమ్మం జిల్లాలోని బుధవారం ఐదు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ల పరిధిలో పట్టుబ డిన 83 కిలోల గంజాయిని బుధవారం కాల్చివేశారు. ఖమ్మం, ఖమ్మం2, సత్తుపల్లి, మధిర, నేలకొండపల్లి



ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ల పరిధిలో 32 కేసుల్లో పట్టుబ డిన 83 కిలోల గంజాయిని కాల్చివేయాలని డిస్పోజల్ అధికారి, ఖమ్మం డిప్యూటి కమిషనర్ జనార్ధన్‌రెడ్డి ఇచ్చిన అదేశాల ఇచ్చారు. ఈ మేరకు ఆయా స్టేషన్ల ఎస్‌హెచ్‌లు ఖమ్మం జి ల్లాలోని తల్లేడ మండలం గోపాల్‌పేట్‌లో ప్రభుత్వ ఆమోదం పొందిన ఏ డబ్ల్యు ఎం ప్రైవేట్ లిటెడ్ కంపెనీలు గంజాయిని కాల్చి వేశారు.కాల్చివేసిన గంజాయి విలువ రూ. 41.50 లక్షలు ఉంటుందని అధికారులు అంచనాలు వేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ వారు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కూసుమంచిలో జై బాపు జై భీమ్ ర్యాలీ

### - అంబేద్కర్, రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసిన దుర్గాప్రసాద్, దయాకర్ రెడ్డి




పాలేరు ఏప్రిల్ 09( ప్రజా కలం న్యూస్ )
కూసుమంచి మండల కేంద్రంలో బుధవారం కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి ముఖ్యఅతిథిగా మంత్రి క్యాంప్ కార్యాలయం ఇంచార్జ్ తుంబూరి దయాకర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ భీంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి హాజరై ర్యాలీని ప్రారంభించారు. కూసుమంచిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి కూసుమంచి చౌరస్తా వరకు జై భీమ్, జై బాపు,జై సంవిధాన్ అను పేరుతో ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ సెంటర్లో ఉన్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అంబేద్కర్ ను అవమానిస్తుందని, దేశంలోనే విద్యా వ్యవస్థలను భ్రష్టు పట్టిస్తున్నారని అన్నారు. అహింసా పద్ధతిలో పోరాటం చేస్తూ ప్రపంచానికి ఆదర్శంగా నిలిచి స్వాతంత్రం సిద్ధింపచేసిన మహాత్మా గాంధీతో పాటు ప్రజల స్వేచ్ఛ,సమానత్వం కోసం రాజ్యాంగం రచించిన బాబా సాహెబ్ అంబేద్కర్ లను బిజెపి, ఆర్ఎస్ఎస్ అవమానపరుస్తున్నాయని మండిపడ్డారు.పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అంబేద్కర్ కు వ్యతిరేకంగా చేసిన వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనం అన్నారు. మహనీయుల ఆశయాలను కాపాడటంతో పాటు ప్రజలకు స్వేచ్ఛను ప్రసాదించిన రాజ్యాంగాన్ని పరిరక్షించడానికి కాంగ్రెస్ అగ్రనేత లోకసభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మరియు ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ అభియాన్ ర్యాలీ నిర్వహిస్తుందన్నారు.. ఈ పాదయాత్ర ద్వారా రాజ్యాంగ గొప్పతనాన్ని ప్రజలకి తెలియజేయడంతో పాటు మహనీయులను స్మరించేందుకు వారు చేసిన సేవలను నేటి తరానికి తెలియజేయపరిచే ఉద్దేశంతో ఈ బృహత్తర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు మట్టె గురవయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు జొన్నలగడ్డ రవికుమార్, మాజీ ఎంపీటీసీ మాదాసు ఉపేందర్ రావు, జిల్లా నాయకులు పెండ్ర అంజయ్య, మంకెన వాసు, బందారుపల్లి శ్రీనివాస్, బెల్లంకొండ శరత్, దామోదర్ రెడ్డి, పెంద్ర అంజయ్య, మహమ్మద్ రఫీ, జర్పుల శ్రీనివాస్, గుండా భూపాల్ రెడ్డి, ముద్ర బోయిన సత్యనారాయణ,బయ్య వినయ్, సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ ,పెట్రోల్ ,డీజిల్ ధరలు తగ్గించాలి




పాలేరు ఏప్రిల్ 09( ప్రజా కలం న్యూస్ )
కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్, పెట్రోల్ డీజిల్ ధరలు 50 రూపాయలు పెంచడాన్ని వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ బుధవారం ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం బచ్చోడు గ్రామంలో అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐపీకే ఎంఎస్) ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ చిన్న స్కూలు సెంటర్లో కాకరవాయి రోడ్ లో దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్(ప్రజాపంథ) జిల్లా నాయకుడు అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐపీకేఎంఎస్) ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తిమ్మిడి హనుమంతరావు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం మరోసారి దేశ ప్రజలపై కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు ప్రజలకు నష్టం చేసే విధంగా ఉన్నాయని ఆయన మండిపడ్డారు.ఒకపక్క పేద ప్రజలకి అన్ని రకాలుగా ఆదుకుంటున్నామని చెబుతున్న కేంద్ర ప్రభుత్వం మూలుగే నక్క పై తాటి పండు పడ్డ చందంగా వంట గ్యాస్, పెట్రోల్ ,డీజిల్ పెంచి మధ్యతరగతి ప్రజల పై భారాన్ని మోపిందని సందర్భంగా మండిపడ్డారు. దేశ ప్రజల శ్రేయస్సు మా శ్రేయస్ అని గొప్పలు చెప్పుకుంటున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం వ్యవసాయ కూలీలపై భారాలు మోపుతూ నిత్యవసర వస్తువులు ధరలు కూడా పెంచుతూ ప్రజల్ని ఆర్థికంగా నష్టపరుస్తూ మధ్యతరగతి కుటుంబాలను ఎదగనీయకుండా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం చేస్తుందని ఇప్పటికైనా పెంచిన పెట్రోల్ డీజిల్ వంట గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని ఈ సందర్భంగా హనుమంతరావు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .లేని పక్షంలో భవిష్యత్తులో మరింత ఆందోళన కార్యక్రమాల్ని ఉధృతం చేస్తామని తిమ్మిడి హనుమంతరావు కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాస్ లైన్ నాయకుడు బానోతు లింగ,పి ఓ డబ్ల్యు నాయకురాలు పులిపలుపుల వెంకటమ్మ, ఉమా, చింతల ఎల్లమ్మ, అంగిరేకుల నాగమణి, గుజ్జ ఉప్పమ్మ, చింతల నిర్మల, గుజ్జ అనసూర్య, కొండ కందయ్య, పిడిఎస్యు నాయకుడు తిమ్మిడి రఘుబాబు, రామనబోయిన వెంకటమ్మ, గుజ్జ లక్ష్మి, ఆడెపు ఉప్పమ్మ, చింతల సైదమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ అద్దె గదుల వేలం పాటలో ఈవో చేతివాటం

### - వేలంపాట నిర్వహించకుండానే పాతవారికి కేటాయింపు
### - భారీగా డబ్బులు చేతులు మారినట్లు సమాచారం
### - పంచాయతీ ఆదాయానికి గండి - చోద్యం చూస్తున్న స్పెషల్ ఆఫీసర్




తల్లాడ, ఏప్రిల్ 9 (ప్రజా కలం న్యూస్):
పంచాయతీకి నిధులు సమకూర్చి పంచాయతీని అభివృద్ధి పథంలో నడిపించాల్సిన అధికారి పంచాయతీ ఆదాయానికి గండి కొట్టినట్లు సమాచారం.. అసలే తూతూ మంత్రంగా నడిచే తల్లాడ మేజర్ పంచాయతీకి అధికారి రూపంలో మొండి చెయ్యి మిగిలింది. పంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అద్దె గదుల వేలంపాటలో ఈవో చేతివాటం ప్రదర్శించినట్లు తెలుస్తుంది. అద్దె గదులు లబ్ధిదారులకు ఒక సంవత్సరానికి వేలంపాట నిర్వహించి వేలంపాటలో ఎక్కువ మొత్తంలో పాల్గొన్న వాళ్లకు కేటాయిస్తారు. ప్రతి సంవత్సరం 5 శాతం లేదా 10 శాతం పెంచుతూ వేలంపాట నిర్వహిస్తారు కానీ వాటికి విరుద్ధంగా పంచాయతీ అధికారి వేలంపాట నిర్వహించి పంచాయతీ ఆదానికి భారీగా గండి కొట్టారు. వేలంపాట నిర్వహిస్తున్నట్లు ఇటువంటి పత్రిక ప్రకటన కానీ, మైకు సమాచారం కానీ ఇవ్వకుండా తూతూ మంత్రంగా ఎవరికి తెలియకుండా వేలంపాట నిర్వహించారు. కొత్తగా గదులు పొందాలి అనుకుని వారికి మొండి చేయి చూపిస్తూ వారు అడిగితే ఎమ్మెల్యే పాత వారికి కేటాయించమన్నారని అని దురుసుగా సమాచారం ఇస్తూ అడిగిన వాళ్లపై కోపంగా మాట్లాడుతున్నారు. అడిగితే వేలంపాట నిర్వహించామని చెబుతూ ఆధారాలు ఇవ్వమని అడిగితే వారి మీద గురుసుగా ప్రవర్తిస్తూ పొంతన లేని సమాధానాలు చెబుతున్నారు. పంచాయతీ ఆదాయానికి గండి కొట్టిన అధికారిపై చర్యలు తీసుకుంటారా లేదా అని స్థానిక ప్రజలు చర్చించుకోవడం విశేషం.







# పలు గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం...

ఎల్లారెడ్డి ఏప్రిల్ 09 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి సొసైటీ పరిధిలోని మీసానిపల్లి, భిక్కనూర్, శివనగర్ గ్రామాల్లో బుధవారం సొసైటీ చైర్మన్ ఏగుల నర్సింలు డైరెక్టర్లతో కలిసి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కొబ్బరికాయలు కొట్టి, లక్ష్మీదేవి చిత్రపటాలకు పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యాన్ని మాశ్చర్ వచ్చేవరకు ఆరబెట్టాలని, తర్వాతే కాంటా చేయబడు తుందని సూచించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారి ముఖీద్, డైరెక్టర్లు సాయిలు, ప్రకాష్, సుఖేందర్ రెడ్డి, సొసైటీ సీఈవో విశ్వనాథం, సొసైటీ సిబ్బంది సత్యనారాయణ, మల్లేష్, సెంటర్ల ఇన్చార్జ్ లు పాల్గొన్నారు.

# ఇవిఎం గోడౌన్ వద్ద పటిష్ట నిఘా ఉండాలి

### - జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఖమ్మం, ఏప్రిల్ 09( ప్రజా కలం న్యూస్ )
ఇవిఎం గోడౌన్ వద్ద పటిష్ట నిఘాతో భద్రతా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి, కలెక్టరేట్ ఆవరణలోని ఇవిఎం గోడౌన్ నెలవారీ తనిఖీ చేశారు. ఇవిఎం గోడౌన్ సీళ్లను కలెక్టర్ పరిశీలించారు. అగ్నిమాపక పరికరాలు, సిసి కెమెరాలను పరిశీలించి, పనిచేస్తున్నవి, లేనిది అడిగి తెలుసుకున్నారు. భద్రతా సిబ్బంది షిఫ్ట్ ల వారి విధుల గురించి అడిగి తెలుసుకున్నారు. భద్రతా లోపాలు లేకుండా చూడాలన్నారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ సిహెచ్. స్వామి, ఎన్నికల డిటి అన్సారీ, అధికారులు తదితరులు ఉన్నారు.



# వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో చలివేంద్రం



పాలేరు ఏప్రిల్ 09(ప్రజా కలం న్యూస్)
వాసవి క్లబ్బులు ఎల్లప్పుడూ సామాజిక సేవా కార్యక్రమాలలో ముందు వరుసలో ఉంటాయని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ మల్టిపుల్ ఆఫీసర్ గుమ్మడవెల్లి శ్రీనివాసరావు అన్నారు. కూసుమంచి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వాసవి యూత్ క్లబ్ నకరికంటి జనార్దన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వేసవి కాలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యం చూపించుకునేందుకు వచ్చే మండల ప్రజల దాహాన్ని తీర్చడానికి వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం హర్షనీయమని అన్నారు. చలివేంద్రం నిర్వహణలో ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ కొత్తూరు కిషోర్, రీజియన్ చైర్ పర్సన్ కొత్త రమేష్, డిస్టిక్ ఇంచార్జ్ ఆఫీసర్ అర్వపల్లి రామక్రిష్ణ, రీజియన్ సెక్రటరీ బోనగిరి యుగంధర్, జోర్ చైర్ పర్సన్ కందిబండ వెంకటేశ్వర్లు, వాసవి క్లబ్ పెద్దలు అర్వపల్లి సత్యనారాయణ, వాసవి క్లబ్ అధ్యక్షులు నకరికంటి జనార్ధన్, కార్యదర్శి బౌవిరిశెట్టి పూర్ణచంద్రరావు, కోశాధికారి గుడిపాటి రామ్మూర్తి, వైద్యాధికారి సాయికుమార్, హాస్పిటల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# తుక్కుగూడలో చలివేంద్రం ను ప్రారంభించిన బిజెపి తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి తూళ్ల వీరేందర్ గౌడ్

మహేశ్వరం, ఏప్రిల్ 09,(ప్రజా కలం)
మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలో




దేవేంద్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రం ను బిజెపి తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి తూళ్ల వీరేందర్ గౌడ్ తో పాటు తుక్కుగూడ మున్సిపాలిటీ మాజీ చైర్పర్సన్ బరిగెల హేమలత రాజు గౌడ్ ప్రారంభించడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో అధికంగా ఎండలు కొట్టడం వలన ప్రయాణించే ప్రజలకు నీళ్ల దోహాన్ని తీర్చడం కొరకు ఏర్పాటు చేయడం జరిగింది... ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్స్ నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు...

# ప్రజలను చైతన్యవంతం చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నాం:కోలన్

ప్రజాకలం/ జగద్గిరిగుట్ట
ఏఐసిసి అత్యంత ప్రతిష్టాత్మకంగా దేశవ్యాప్తంగా తీసుకున్న జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఇంచార్జ్ కాంగ్రెస్ పార్టీ కోలన్ హన్మంత్ రెడ్డి ఆదేశాల మేరకు 127 డివిజన్ రంగారెడ్డినగర్ అధ్యక్షులు బుయ్యని శివ అధ్వర్యంలో ఆదర్శ్ నగర్ ఎన్ టీఆర్ విగ్రహం నుండి సుమిత్ర నగర్ వరకు పాదయాత్ర నిర్వహించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డితో కలిసి పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్మన్ జైరామ్, మేడ్చల్ జిల్లా ఓబీసీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ తైలం శ్రీనివాస్ ముదిరాజ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎల్లయ్య కాక, మైనార్టీ నాయకులు జలీల్ ఖాన్, మొహ్మద్ ఉస్మాన్, కార్యం ప్రకాష్, కె.శ్యామ్ బాబు, పాషాభాయ్, డివిజన్ మహిళా అధ్యక్షురాలు మాధవి రాణి, చిన్నమ్మ, లక్ష్మీ రెడ్డి, లక్ష్మీ, లీలా తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ... కేంద్రంలో ఉన్న భాజపా ప్రభుత్వం దేశ రాజ్యాంగాన్ని మార్చే కుట్రలను ప్రజలందరికీ తెలియచేస్తూ, జాతిపిత మహాత్మా గాంధీ, రాజ్యాంగ రచయిత అంబేద్కర్ త్యాగాలను తెలియచేస్తు ప్రజలను చైతన్యవంతం చేయడం కోసమే జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని ప్రారంభించినట్టు తెలిపారు.





## కోడిపుంజులపల్లి ప్రాథమిక పాఠశాల కు విరాళం ఇచ్చిన వారికి శాలువాతో సన్మానం

### ప్రధానోపాధ్యాయురాలు మాలోతు జ్యోతి, ఎంఈఓ గుండేటి రామచంద్రం ఆధ్వర్యంలో

ఎండపల్లి, ఏప్రిల్ 09 : ( ప్రజా కలం ప్రతినిధి )

జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం గుల్లకోట గ్రామపంచాయతీ పరిధిలో కోడిపుంజులపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లో బుధవారం రోజున పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాలోతు జ్యోతి, ఎండపల్లి ఎంఈఓ గుండేటి రామచంద్రం ఆధ్వర్యం లో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లో చదువుకున్న జల్లెల కిరణ్ ప్రస్తుతం జీవనోపాధి కోసం దోహకత్తర్ లో ఉంటున్నాడు చదువుకున్న పాఠశాలకు ఏదో రకంగా డెవలప్మెంట్ పరంగా సహాయం చేయాలని ఉద్దేశంతో ఒక్క లక్ష 100000 రూపాయలను పాఠశాల పంపీయడంతో పాఠశాలల్లో రేకులు, సీసీ, పెయింటింగ్, మెయింటెనెన్స్ లో భాగంగా పనిచేయడం జరిగిందని హెచ్ఎం జ్యోతి తెలిపారు జల్లెల్ల కిరణ్ అందుబాటులో లేనందున వారి యొక్క తల్లిదండ్రులకు చిరు సన్మానం అలాగే శిలాఫలకం వేయడం జరిగిందని జల్లెల్ల కిరణ్ తల్లి తండ్రి జల్లెల్ల పద్మ-కొమురయ్య అక్క కవిత లకు ఘనంగా సన్మానించి మేమోంటో ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఈఓ గుండేటి రామచంద్రం గుల్లకోట గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు కారోబార్ రామగిరి వెంకటేష్ ప్రధానోపాధ్యాయురాలు మాలోతు జ్యోతి ఉపాధ్యాయురాలు తాటికొండ అరుణ అంగన్ వాడి టీచర్ కొప్పుల పుష్పల ఆయా చీకటి శ్యామల విద్యా కమిటీ చైర్మన్ గుండ గంగయ్య మూల శ్రీనివాస్ గర్వంద అంజయ్య జల్లెల రాజు గర్వంద మల్లేశం జక్కుల స్వామి జల్లెల్ల స్వామి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నట్లు ప్రధానోపాధ్యాయురాలు మాలోతు జ్యోతి తెలిపారు.

## సిటీ స్టైల్ జిమ్ లో పవర్ లిఫ్టింగ్ పోటీలను ప్రారంభించిన భద్రాచలం ఎమ్మెల్యే

### - జిల్లా జనరల్ సెక్రెటరీ జివిరామిరెడ్డి

ప్రజాకలం ప్రతినిధి భద్రాచలం ఏప్రియల్ 09

భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ లో జిల్లా పవర్ లిఫ్టింగ్ ఎంపిక పోటీలను భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాదులో ఏప్రిల్ నెలలో 18, 19 తారీకులలో రామంతపూర్ లో క్లాసిక్ పవర్ లిఫ్టింగ్ పోటీలకు, మే నెలలో మేడ్చల్ లో ఎక్విప్డ్ పోటీలకు, మన జిల్లా నుండి పవర్ లిఫ్టింగ్ క్రీడాకారులను ఎంపిక చేయుటకు గాను, ఈరోజు భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ లో పవర్ లిఫ్టింగ్ జిల్లా అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని తెలిపారు. అంతేకాకుండా ప్రతి ఒక్కరూ ఈ పోటీలలో పాల్గొని విజయం సాధించాలని తెలిపారు. భద్రాచలంలో అత్యాధునిక పరికరాలతో ఏర్పాటుచేసిన సిటీ స్టైల్ జిమ్ సెంటర్ ను అందరూ ఉపయోగించుకోవాలని పట్టణ ప్రజలకు ఈ సందర్భంగా సూచించారు. ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా వ్యాయామం



చేయడం ద్వారా అనారోగ్యం బారిన పడకుండా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు భోగాల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా జనరల్ సెక్రటరీ జీవి రామిరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్, రాష్ట్ర ఉపాధ్యక్షులు వి మల్లేష్, లకావత్ వెంకటేశ్వర్లు, భీమవరపు వెంకటరెడ్డి , గాదె మాధవరెడ్డి, కురునాల వెంకటేశ్వర్లు, రంగారావు మరియు క్రీడాకారులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బెల్ట్ షాపులను అరికట్టాలి

నరసాపురం : మద్యం బెల్టు షాపులు తక్షణ అరికట్టాలని ఆంధ్రప్రదేశ్ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుత్తిగా నరసింహమూర్తి డిమాండ్ చేశారు ఈరోజు నరసాపురం ఎక్సైజ్ కార్యాలయం వద్ద కల్లుగీత కార్మికులు మోకులు ధరించి ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జుత్తిగ నరసింహమూర్తి మాట్లాడుతూ జిల్లాలో ఐదు వేలకు పైగా రాష్ట్రంలో 70 వేలకు పైగా బెల్ట్ షాపులు ఉన్నాయని ఎక్సైజ్ డిపార్ట్మెంట్ చోద్యం చూస్తుందని. రాష్ట్రంలో అక్రమ మద్యం వరదల పారుతుంటే అరికట్టాల్సిన కూటమి ప్రభుత్వం ఏం చేస్తుందని ప్రశ్నించారు. తాటికల్లు అమ్మకాలు లేకుండా మా బ్రతుకులను నాశనం చేస్తున్న బెల్ట్ షాపులను వెంటనే అరికట్టాలని. కల్లుగీత కుటుంబాలను ఆదుకోవాలని. వృత్తి చేస్తున్న వారందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బెల్ట్ షాపులు రాత్రి పగలు అని తేడా లేకుండా రోడ్డు పక్కనే కుర్చీలు టేబుల్స్ వేసుకుని యదేచ్ఛగా అమ్ముతుంటే అరికట్టే ధైర్యం ప్రభుత్వానికి లేదా అని ముఖ్యమంత్రి ఎక్సైజ్ మంత్రి బెల్ట్ షాపులు నిర్వహిస్తే బెల్టు తీస్తామని హెచ్చరికలు ఏమయ్యాయి అని. నరసాపురం ఏరియాలో మంచినీరు లేక గ్రామాలు ఎన్నో ఉన్నాయని బెల్టు షాపులు లేని గ్రామం కానీ. మద్యం దొరకని గ్రామం కానీ ఎన్నో ఉన్నాయని అన్నారు .ఈ కార్యక్రమంలో నరసాపురం డివిజన్ కార్యదర్శి రాష్ట్ర ఉపాధ్యక్షులు బొక్క చంటి తదితర కల్లుగీత కార్మికులు పాల్గొన్నారు. అనంతరం ఎక్సైజ్ సీఐ రాంబాబుకు మెమెరండం అందించారు.

# రజతోత్సవ సభకు అడగడుగునా అడ్డంకులు

వరంగల్ :గులాబీ పార్టీ పెట్టి 25ఏళ్లు అయింది. పార్టీ రజతోత్సవ సభను లక్షలాది మందితో నభూతో నభవిష్యత్ అన్న రీతిలో గ్రాండ్‌గా నిర్వహించాలనుకుంది బీఆర్ఎస్ అధిష్టానం.. ఐతే వరంగల్ గడ్డపై ప్లాన్ చేసిన భారీ బహిరంగసభపై నీలినీడలు కమ్ముకున్నాయి.. ప్రభుత్వం వరంగల్‌లో తాజాగా తీసుకొచ్చిన పోలీస్ యాక్ట్ గులాబీ ఉత్సాహంపై నీళ్లు చల్లిందనే వార్తలు చక్కర్లు కొడుతున్నాయి..24 ఏళ్లు పూర్తి చేసుకుని 25వ వసంతంలోకి అడుగు పెడుతోన్న బీఆర్ఎస్ రజతోత్సవాలకు బిగ్ ప్లాన్ చేసుకుంది.. ఏప్రిల్ 27న వరంగల్ గడ్డపై భారీ భహిరంగ సభ నిర్వహించాలని నిర్ణయించారు పార్టీ అధినేత కేసీఆర్.హన్మకొండ జిల్లా ఎల్కతుర్తిలో 10 లక్షల మందితో రజతోత్సవ మహాసభ నిర్వహించేలా ఏర్పాట్లు మొదలుపెట్టింది ఆ పార్టీ.. మొన్నటి సార్వత్రిక ఎన్నికల ఓటమి తర్వాత పార్టీ నిర్వహిస్తున్న మొట్ట మొదటి భారీ బహిరంగ సభ కావడంతో దీనిని విజయవంతం చేసేందుకు గులాబీ శ్రేణులు రెడీ అవుతున్నాయి. భారీ బహిరంగ సభ నిర్వహణకు పార్టీ జిల్లా అధ్యక్షుడు వినయ్ భాస్కర్ పోలీస్ కమిషనరేట్‌లో లిఖితపూర్వకంగా అనుమతి కోరారు.. ఇంతలోనే బీఆర్ఎస్ పార్టీకి వరంగల్ పోలీసులు షాక్ ఇవ్వడం ఆసక్తికరంగా మారింది.ఃఖీూ రజతోత్సవ బహిరంగ సభ జరగనున్న వరంగల్ పోలీస్ కమిషరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్-30 అమల్లోకి తెచ్చారు పోలీసు అధికారులు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నెల రోజులపాటు ర్యాలీలు, సభలు, ఊరేగింపులను నిషేధిస్తున్నట్టు వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఉత్తర్వులు ఇచ్చారు. ఈ ఉత్తర్వులు ఈ నెల 6 నుంచి మే 5వరకు నెల రోజుల పాటు అమల్లో ఉంటాయని పేర్కొన్నారు. దీంతో బీఆర్ఎస్




బహిరంగ సభ నిర్వహణకు ఆటంకం ఏర్పడింది.. అటు సభ ఏర్పాట్లు, ఇటు జన సమీకరణపై దృష్టిసారించిన గులాబీ లీడర్లు పోలీస్ యాక్ట్‌తో అయోమయంలో పడ్డారంట.. రజతోత్సవ సభకు సమయం తక్కువగా ఉండడంతో వాట్ నెక్ట్స్ అనే విషయమై గులాబీ బాస్ కేసీఆర్ పార్టీ శ్రేణులతో సమాలోచనలు చేస్తున్నారంట. తమ పార్టీ సిల్వర్ జూబ్లీని అడ్డుకోవాలనే దురుద్దేశ్యంతోనే పోలీస్ యాక్ట్ తీసుకొచ్చారని గుస్సా అవుతున్న బీఆర్ఎస్ న్యాయపోరాటానికి సిద్ధమైనట్లు తెలుస్తోంది.. బహిరంగ సభకు అనుమతి కోరుతూ 10 రోజుల క్రితమే దరఖాస్తు చేసుకున్నామని, కానీ సభను అడ్డుకోవాలన్న కుట్రతోనే పోలీస్ యాక్ట్ తీసుకొచ్చారని అంటున్న బీఆర్ఎస్ ఇదే విషయాన్ని కోర్టు దృష్టికి తీసుకెళ్లనుందని సమాచారం..వరంగల్ బహిరంగ సభకు కోర్టు నుంచి కూడా సానుకూలత రాకపోతే వరంగల్ పోలీసు కమిషనరేట్ పరిధి బయట సభ నిర్వహణపై అన్వేషణ మొదలుపెట్టిందట బీఆర్ఎస్.. అంతేకాదు కరీంనగర్‌లో సిల్వర్ జూబ్లీ సభ నిర్వహిస్తే ఎలా ఉంటుందన్న కోణంలో సమాలోచనలు చేస్తున్నారట గులాబీ బాస్ కేసీఆర్.అంతే కాకుండా హైదరాబాద్ శివారు ప్రాంతమైన ఘట్ కేసర్‌లో సభ నిర్వహించే అంశాన్ని సైతం పరిశీలిస్తున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అయితే ఏప్రిల్ 27కు మరో 20 రోజుల సమయం మాత్రమే ఉండటంతో త్వరితగతిన కోర్టును ఆశ్రయించి ఓ నిర్ణయం తీసుకోవాలని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ భావిస్తున్నారట. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించినా పార్టీ సిల్వర్ జూబ్లీ సభను భారీ సక్సెస్ చేసి చూపించాలనే పట్టుదలతో ఉన్నారట బీఆర్ఎస్ నేతలు.


**Canara Bank** A Government of India Undertaking | సిండికేట్ Syndicate

నిజాంపేట బ్రాంచ్, రికవరీ సెక్షన్, రీజినల్ ఆఫీస్, హైదరాబాద్ సౌత్, ఫోన్: 040 -23208655, 8332940061

రిఫ్ నెం. HYD/13071/NIZAMPET/13071/APR-2025 తేది: 03-04-2025

**విముక్తి నోటీసు**

To, **రుణగ్రహీతలు: శ్రీమతి చింతకింద రజని భర్త చింతకింద వంశీ కృష్ణ,** ఇం.నం. 3147/43, మహాలక్ష్మి నిలయం, శ్రీనివాస్ హౌసింగ్ సొసైటీ, నిజాంపేట్, హైదరాబాద్-500090. **శ్రీ చింతకింది వంశీ కృష్ణ, తండ్రి వెంకటేశం,** ఇం .నం. 3147/43, మహాలక్ష్మి నిలయం, శ్రీనివాస్ హౌసింగ్ సొసైటీ, నిజాంపేట్, హైదరాబాద్-500090.

ప్రియమైన సర్/మేడమ్,

విషయం: SARFAESI 2002 చట్టంలోని సెక్షన్ 13 (8) ప్రకారం విముక్తి హక్కును వినియోగించుకోవడానికి నోటీసు.

తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించి హైదరాబాదులోని గౌరవనీయమైన హై కోర్ట్ ఆఫ్ జ్యుడికేచర్ నిర్దేశించిన ప్రిపోజిషన్‌కు అనుగుణంగా, సేల్ నోటీసును ప్రచురించే తేదీకి ముందు, సెక్యూర్డ్ ఆస్తులను రీడీమ్ చేయడానికి తనఖాదారునికి 30 రోజుల ప్రత్యేక నోటీసు ఇవ్వడం ద్వారా, ఈ నోటీసు జారీ చేయబడింది.

మీకు తెలిసినట్లుగా, కెనరా బ్యాంక్ అధీకృత అధికారి, హైదరాబాద్ నిజాంపేట్ బ్రాంచ్ హైదరాబాద్ ఫాలోఅప్ కోసం, 21.01.2025న రూ. రూ. చెల్లించాలని డిమాండ్ చేస్తూ డిమాండు నోటీసు జారీ చేశారు. రూ. 50,39,257.44 (రూపాయిలు. యాభై లక్షల ముప్పై తొమ్మిది వేల రెండు వందల యాభై ఏడు మరియు నలభై నాలుగు పైసలు మాత్రమే) వడ్డీతో పాటు 21.01.2025 నుండి పూర్తిగా గ్రహించిన తేదీ వరకు మరియు ఖర్చు మొదలైనవి.

మీరు పైన పేర్కొన్న డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, కెనరా బ్యాంక్ అధీకృత అధికారి 2403 2025 నాటి స్వాధీనం నోటీసులో వివరించిన సురక్షితమైన ఆస్తులను సింబాలిక్/ఫిజికల్ స్వాధీనం చేసుకున్నారు మరియు మన తెలంగాణ (తెలుగు) & ది ఇండియన్ మెయిల్ (ఇంగ్లీష్ 205 నిబంధనలు 2025)లో పొసెషన్ నోటీసును ప్రచురించారు. చట్టం.

తేదీ రూ. 50, 01,460.35 (రూపాయిలు. యాభై లక్షల వెయ్యి నాలుగు వందల అరవై మరియు ముప్పై ఐదు పైసలు మాత్రమే) వడ్డీతో 0304 2025 నుండి పూర్తిగా రియలైజ్ అయిన తేదీ వరకు, ఖర్చులు మరియు ఖర్చులు మొదలైనవి, ఈ నోటీసు తేదీ నుండి 30 రోజులలోపు, మరియు ఈ నోటీసు తేదీ నుండి 30 రోజులలోపు మరియు విక్రయించబడిన ఆస్తులను తిరిగి పొందండి. దిగువ పేర్కొన్న క్రింది మోడ్‌లలో ఒకదాన్ని పేర్కొంటుంది.

(ఎ) సారూప్యమైన సురక్షిత ఆస్తులతో వ్యవహరించే లేదా ఆస్తులను కొనుగోలు చేయడానికి ఆసక్తి ఉన్న వ్యక్తుల నుండి కొటేషన్లు పొందడం ద్వారా; లేదా (బి) ప్రజల నుండి టెండర్లను ఆహ్వానించడం ద్వారా; లేదా (సి) ఇవేలం విధానంతో సహా బహిరంగ వేలం నిర్వహించడం ద్వారా; లేదా (డి) ప్రైవేట్ ఒప్పందం ద్వారా.

SARFAESI చట్టంలోని సెక్షన్ 13 (8) ప్రకారం, వార్తాపత్రికలలో అమ్మకపు నోటీసును ప్రచురించే తేదీకి ముందు ఎప్పుడైనా సురక్షిత ఆస్తులను రీడీమ్ చేసుకోవడానికి మీకు అర్హత ఉంది, లేని పక్షంలో సెక్షన్ 13(8) ప్రకారం ఆస్తిని రీడీమ్ చేసుకునే మీ హక్కు ఆపివేయబడుతుంది.

ఆస్తి వివరాలు: నిజాంపేట్ గ్రామం మరియు గ్రామ పంచాయితీ, బాచుపల్లి మండలం, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, తెలంగాణ. సర్వే నం. 261 నుండి 266 & 290 లోని మొత్తం 1064.0 చదరపు అడుగుల RCC వైశాల్యం మరియు 117.0 చదరపు గజాల భూమి లేదా దాని సమానమైన 97.81 చ.మీ. ప్లాట్ నెం.43/భాగంలో ట్రిప్లెక్స్ హౌస్ నెం.3147/43, గ్రౌండ్ ఫ్లోర్‌లో 448 చదరపు అడుగుల విస్తీర్ణం, మొదటి అంతస్తులో 385 చదరపు అడుగుల విస్తీర్ణం, రెండో అంతస్తులో 231.0 చదరపు అడుగుల విస్తీర్ణం. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం.43/భాగం, దక్షిణం: 25'0" వెడల్పు రోడ్డు, తూర్పు: 25'0" వెడల్పు రోడ్డు, పశ్చిమం: ప్లాట్ నెం.57.

ఈ విశయం చట్టం లేదా అమలులో ఉన్న మరే ఇతర చట్టం ప్రకారం బ్యాంక్‌కు అందుబాటులో ఉన్న ఇతర హక్కులకు ఎటువంటి పక్షపాతం లేకుండా ఉంటుంది.

తేది: 03-04-2025, ప్రదేశం: హైదరాబాద్ | అధీకృత అధికారి, కెనరా బ్యాంక్


# మినాక్షి ఎంట్రీతో మారుతున్న సెంట్రల్ వర్శిటీ సీన్



హైదరాబాద్ : తెలంగాణలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వ్యవహారం రోజురోజుకి వివాదాస్పదమవుతోంది. కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూములను కాంగ్రెస్ ప్రభుత్వం అమ్మకానికి పెట్టారన్న వార్తలపై రాష్ట్రంలో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. సెంట్రల్ వర్శిటీ విద్యార్థుల నుంచి మొదలుకొని ప్రతిపక్షాలు, పర్యావరణవేత్తలు, సినీ రంగ ప్రముఖుల వరకు అంతా కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. అంతేకాదు ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తున్నారు. ఈ క్రమంలో విద్యార్థుల ఆందోళనతో పాటు విషయం సుప్రీంకోర్టు వరకు వెళ్లడంతో వ్యవహారం కాస్త సీరియస్ అయ్యింది. దీంతో రేవంత్ సర్కార్ మంత్రుల కమిటీని వేసి దిద్దుబాటు చర్యలు చేపట్టినా అప్పటికే జరగరాని నష్టం జరిగిపోయిందని.. ఈ విషయంలో పరిస్థితి చేయిదాటిపోయిందనే వార్తలు పొలిటికల్ సర్కిల్స్ లో విన్పించాయట. సున్నితమైన వ్యవహారాన్ని సీఎం రేవంత్ స్మూత్ గా డీల్ చేయలేదంటూ వచ్చిన విమర్శల నేపథ్యంలో హైకమాండ్ దూతగా.. రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ఎంట్రీ ఇచ్చారనేది పార్టీ ఇన్‌సైడ్ టాక్.తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జీ మీనాక్షీ నటరాజన్ భూముల వివాదంపై సీరియస్ గా దృష్టి సారించారట. హైకమాండ్ దూతగా నేరుగా సచివాలయానికి వెళ్లి మంత్రులతో సమీక్ష నిర్వహించారు మీనాక్షి. ప్రభుత్వం నియమించిన మంత్రుల కమిటీతో సమావేశమై కంచె గచ్చిబౌలి భూముల వివాదంపై ఆరా తీశారట. భూముల యాజమాన్య హక్కుల నుంచి మొదలు వివాదం వరకు అన్ని విషయాలను మంత్రులను అడిగి తెలుసుకున్నారట. ఇక కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థతో, ఆ తరువాత ప్రజా సంఘాలతో వరుస సమావేశాలు నిర్వహించిన మీనాక్షీ నటరాజన్ దీనిపై అధిష్టానానికి నివేదిక ఇచ్చేందుకు సిద్ధమయ్యారట. ఇంతవరకు బాగానే ఉన్నా..మీనాక్షీ నటరాజన్ వ్యవహారం ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలను ఆందోళనకు గురిచేస్తోందట. గాంధీ భవన్ కు పరిమితం కావాల్సిన మీనాక్షి.. ఏకంగా అధికారిక సచివాలయానికి రావడంపై సీఎం రేవంత్ రెడ్డి సహా మంత్రులు విస్మయం వ్యక్తం చేస్తున్నారన్న చర్చ జరుగుతోంది. భూముల వ్యవహారంపై ప్రభుత్వం నియమించిన మంత్రుల కమిటీతో అధికారికంగా ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించాల్సి ఉంటుంది.కానీ కేవలం పార్టీ ఇంచార్జీగా ఉన్న మీనాక్షీ నటరాజన్ మంత్రుల కమిటీతో సమీక్ష నిర్వహించడం అదీ అధికారిక సచివాలయంలో జరగడం ఏంటని అంతా అవాక్కవుతున్నారనే టాక్ వినిపిస్తోంది. ఢిల్లీ పెద్దల ఆదేశాలతోనే మీనాక్షీ ఇలా చేశారా.. లేదంటే తనంతకు తానే ఈ నిర్ణయం తీసుకున్నారా అని మంత్రులు ఆరా తీస్తున్నారంట. అసలు సచివాలయంలో మీటింగ్ వెనుక ఏం జరిగింది.. దానికి దారితీసిన పరిస్థితులను తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారంట మంత్రులు.పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జీగా ఉన్న మీనాక్షీ నటరాజన్.. సచివాలయానికి వచ్చి మరీ అధికారిక సమీక్ష నిర్వహించారంటే తమ ప్రభుత్వ సమర్ధతపై అధిష్టానానికి నమ్మకం లేదా అన్న సందేహాన్ని వ్యక్తం చేస్తున్నారట మంత్రులు. అందులోను భూముల వ్యవహారాన్ని సరైన పద్ధతిలో తాము డీల్ చేయలేకపోయామా అన్న డైలమాలోనూ పడ్డారట అమాత్యులు.అయితే మీనాక్షీ నటరాజన్..అధికారిక కార్యక్రమాల్లో కలగజేసుకోవడం.. భూముల వ్యవహారానికే పరిమితం అవుతారా.. లేదంటే ఇకపై అన్ని ప్రభుత్వ వ్యవహారాల్లో ఆమె తలదూరుస్తారా అనే అనుమానాలను వ్యక్తం చేస్తున్నారట మంత్రులు. ఇలా పార్టీ ఇంచార్జీ సచివాలయానికి వచ్చి అధికారిక సమీక్ష నిర్వహించడంతో ఇప్పటికే ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు వెళ్తున్నాయని ఆందోళన చెందుతున్న ప్రభుత్వ పెద్దలు, మంత్రులు.. ఇలాగే కంటిన్యూ అయితే మాత్రం కష్టమేనన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారంట.మొత్తానికి భూముల వ్యవహారంలో అధిష్టాన దూతగా మీనాక్షి నటరాజన్ ఎంట్రీతో రాబోయే రోజుల్లో ఏం జరగబోతుందన్న చర్చ పార్టీ వర్గాల్లోనే ప్రభుత్వంలోనూ చర్చ నడుస్తోంది. పార్టీ వ్యవహారాల ఇంచార్జీ గాంధీ భవన్ కు పరిమితం కాకుండా సెక్రెటరియేట్ వరకు వచ్చారంటే ప్రభుత్వ సమర్ధతపై నమ్మకంలేకనా? లేదంటే తమ పాలనపై ఢిల్లీ పెద్దలకు అనుమానమా అనే ఆందోళన మంత్రుల్లో కనిపిస్తోందంట.. మరి ఈ విషయం ఎటు నుంచి ఎటు వెళ్తుందో చూడాలి..

రాహూల్ ఆరా

మరోవైపు ప్రతిపక్ష బీఆర్ఎస్ నేతలు కూడా కంచ గచ్చిబౌలి భూముల రచ్చను రాహుల్ గాంధీకి చేరవేశారు. ఎక్స్ వేదికగా కేటీఆర్ ట్వీట్ చేయగా.. హరీశ్‌రావు నేరుగా రాహుల్‌గాంధీకి లేఖ రాశారు. ఈ పరిణామాలతో కంచ గచ్చిబౌలి భూవివాదం ఢిల్లీ ఏఐసీసీ భవనాన్ని టచ్ చేసింది.అసలు తెలంగాణలో ఏం జరుగుతుందో తెలుసుకునేందుకు నేరుగా రాహుల్ గాంధీ రంగంలోకి దిగారట. హెచ్‌సీయూతో రాహుల్‌కు ప్రత్యేక అనుబంధం ఉండటంతో పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్‌కు ఫోన్ చేసి విషయంపై ఆరా తీశారట. రాహుల్ గాంధీ ఆదేశాలతో మీనాక్షి వెంటనే హైదరాబాద్‌కు వచ్చి మంత్రుల దగ్గర ఆ వివరాలు సేకరించారు.తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ వాస్తవానికి ఏప్రిల్ 16న హైదరాబాద్ వచ్చేందుకు షెడ్యూల్ ప్రిపేర్ చేసుకున్నారు. కానీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆదేశాలతో ఆగమేఘాల మీద మీనాక్షి శుక్రవారం రాత్రే మధ్యప్రదేశ్ నుంచి రైల్లో బయలుదేరి హైదరాబాద్ వచ్చారు. శనివారం మీనాక్షి నటరాజన్ మౌనవ్రతం ఉన్నా.. తెలంగాణ సచివాలయంలో మంత్రులతో సమావేశమయ్యారు. హెచ్‌సీయూ భూముల విషయంలో ఏం జరుగుతోంది. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలేంటి? హెచ్‌సీయూ విద్యార్థుల వాదన ఏంటి? ఇలా అన్ని వివరాలను సేకరించారు మీనాక్షి నజరాజన్.


इंडियन बैंक | Indian Bank | इलाहाबाद | ALLAHABAD

**ఇండియన్ బ్యాంక్**

శ్రీనగర్ కాలనీ బ్రాంచ్ 127, తన్మయీ అపార్ట్‌మెంట్స్ శ్రీనగర్ కాలనీ హైదరాబాద్-500073 Ph:04023745281

**వాహనము యొక్క వేలం అమ్మకపు ప్రకటన**

| క్ర సం | రుణగ్రహీత పేరు చిరునామ | వాహన రకము | రిజిస్ట్రేషన్ నం. & సం | రిజర్వు ధర (రూ.) | బయానా ధర (రూ.) |
|---|---|---|---|---|---|
| 1 | M/s SRVC ఎంటర్‌ప్రైజెస్ | మోడల్: Eicher Pro 5035 Type of Body: Tanker Type of Fuel: Diesel Colour : NP Colour | TS-08-UF-7091 Engine No.,E624CDJM256095 Chasis No. MC2T5DRCOJM013732 | 4.85 లక్షలు | 0.49 లక్షలు |
| 2 | M/s సుసానిక ఎంటర్‌ప్రైజెస్ | మోడల్: Eicher Pro 5035 Type of Body: Tanker Type of Fuel: Diesel Colour : NP Colour | TS-08-UF-7092 Engine No., E624CDJM256081 Chasis No.MC2T5DRCOJM013727 | 4.85 లక్షలు | 0.49 లక్షలు |
| 3 | సుబావత్ విజవ కుమరి | మోడల్: Eicher Pro 5035 Type of Body: Tanker Type of Fuel: Diesel Colour : White | TS-09-UC-4244 Engine No., E624CDJM253459 Chasis No. MC2T5DRCOJM013746 | 4.93 లక్షలు | 0.49 లక్షలు |
| 4 | కొమ్ము సాయి కిరణ్ | మోడల్: Eicher Pro 5035 Type of Body: Tanker Type of Fuel: Diesel Colour : White | TS-09-UC-3690 Engine No., E624CDJM255979 Chasis No. MC2T5DRCOJM013869 | 4.85 లక్షలు | 0.49 లక్షలు |
| 5 | CS మధుసూధన్ | మోడల్: Eicher Pro 5035 Type of Body: Tanker Type of Fuel: Diesel Colour : White | TS-09-UC-4081 Engine No., E624CDJM256076 Chasis No. MC2T5DRCOJM013729 | 4.76 లక్షలు | 0.48 లక్షలు |
| 6 | M/s GKRK ఎంటర్‌ప్రైజెస్ | మోడల్: Eicher Pro 5035 Type of Body: Tanker Type of Fuel: Diesel Colour : New Dazzling White | TS-10-UB-8830 Engine No., E624CDJM256180 Chasis No. MC2T5DRC0JM013740 | 4.25 లక్షలు | 0.43 లక్షలు |

వేలములో పాల్గొనుటకు **తేది: 15.04.2025న. మ 2.00** గం॥లలోగా బయానాగా **ఇండియన్ బ్యాంక్, శ్రీనగర్ కాలనీ బ్రాంచ్, హైదరాబాద్ వారి పేరున డిడి/పే ఆర్డర్ ద్వారా డిపాజిట్ చేసిన వారికి బహిరంగ వేలము నిర్వహించబడును. వేలం తేది & సమయం: 15.04.2025న సా. 04.00 గం॥ నుండి 05.00 గం॥లకు. మరిన్ని వివరాల కొరకు సంప్రదించండి. కె. మహేంద్ర చీఫ్ మేనేజర్ ఇ-మెయిల్ : srinagarcolony@indianbank.co.in.** విజయవంతమైన బిడ్డరు ఆఫరులోని మిగిలిన మొత్తమును RTGS/NEFT/బ్యాంక్ ట్రాన్స్ఫర్ ద్వారా అదే రోజున చెల్లించవలెను. సదరు వాహనమును ఎక్కడ ఎలా ఉందో అలానే నిబంధనపై వేలం వేయబడును. తదుపరి వివరములు, నియమనిబంధనల కొరకు ఆసక్తి గల బిడ్డర్లు **ఇండియన్ బ్యాంక్, శ్రీనగర్ కాలనీ బ్రాంచ్,** వద్ద సంప్రదించవచ్చును. ఏ కారణం తెలుపకుండనే ఏదేని ఆఫర్ను అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు అధీకృత అధికారికి పూర్తి హక్కులు కలవు.

ప్రదేశం: హైదరాబాద్, తేది: 09.04.2025, | సం/-చీఫ్ మేనేజర్ ఇండియన్ బ్యాంక్


# బీజేపీ బాస్‌గా డీకే అరుణ..?

హైదరాబాద్ : బీజేపీ రాష్ట్ర అధ్యక్ష రేసులో ఇప్పటి వరకు చాలా పేర్లు వినిపించాయి. అందులో ప్రధానంగా ఈటల రాజేందర్, బండి సంజయ్, ధర్మపురి అరవింద్, రాం చరందర్ రావు, మురళీధర్ రావు, రఘునంధన్ రావు పేర్లు ఉన్నాయి. కొంతకాలంగా మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ పేరు కూడా వినిపిస్తుంది. అయితే బీజేపీ జాతీయ నాయకత్వం డీకే అరుణ పేరును చాలా సీరియస్ గా పరిశీలిస్తుందంట.దేశాన్ని యూనిట్ గా తీసుకుంటే వాటిలో కొన్ని రాష్ట్రాలకు మహిళా అధ్యక్షురాళ్లను సైతం పెట్టాలన్నది బీజేపీ జాతీయ నాయకత్వం ఆలోచనలో ఉందట. దానికి రాష్ట్రంలో ఉన్న ఈక్వేషన్స్ కూడా తోడు కావడంతో డీకే అరుణ రాష్ట్ర అధ్యక్ష రేసులో ముందున్నట్టు బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో గుసగుసలు వినిపిస్తున్నాయి.తెలంగాణ బీజేపీలో రాష్ట్ర అధ్యక్ష పదవి కోసం పోటీ పడుతున్న నేతలతో పాటు పార్టీ శ్రేణులు కూడా వివిధ గ్రూపులుగా విడిపోయారంట. తమకే అధ్యక్ష పదవి ఇవ్వాలని నాయకులు అంటుండగా.. తమ నాయకుడు అయితేనే పార్టీని సమర్ధవంతంగా నడపగలడని పార్టీ శ్రేణులు వాదించుకుంటున్నారంట . డీకే అరుణ పేరును తెరపైకి తీసుకుని రావడం ద్వారా ఒక మహిళా నేతకు రాష్ట్ర బాధ్యతలు అప్పగించినట్టు ఉంటుందని జాతీయ నాయకత్వం వద్ద చర్చ ఉందట.దీనికి తోడు డీకే అరుణకు ఇప్పటికే బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలిగా అధిష్టానం దృష్టిలో మంచి మార్కులు కొట్టేయడంతో ఆమె పేరు బలంగా వినిపిస్తుందంట. డీకే అరుణకు రాష్ట్ర బాధ్యతలు అప్పగిస్తే మిగతా నేతలు ఎవరూ వ్యతిరేకించరన్న చర్చ సైతం రాష్ట్ర కార్యాలయంలో సాగుతోందంట.డీకే అరుణకు రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు అప్పగించే అంశంలో పార్టీ అంతర్గత అంశాలతో పాటు రాష్ట్ర రాజకీయాలు కూడా ఆమెకు కలిసి వస్తున్నాయట. సీఎం రేవంత్ రెడ్డి సొంత జిల్లా కావడం, అక్కడ నుంచి కాంగ్రెస్ కు చెక్ పెట్టి మహబూబ్ నగర్ పార్లమెంట్ నుంచి ఎంపీగా గెలవడం డీకే అరుణకు కలిసి వస్తుందట. కాంగ్రెస్ హోల్డ్ లో ఉన్న రెడ్డి సామాజిక వర్గాన్ని సైతం దగ్గర చేసుకునేందుకు డీకే అరుణకు అధ్యక్ష బాధ్యతలు అప్పగించే ఆలోచనలను పరిశీలిస్తున్నారట.అనుకుంటే ఫ్లోర్ లీడర్ గా ఉన్న మహేశ్వర్ రెడ్డిని పక్కన పెట్టి బీజేపీలో ఉన్న బీసీ ఎమ్మెల్యేగా ఉన్న పాయల్ శంకర్ ను నియమించే అవకాశాలు ఉన్నట్టు చర్చ సాగుతోంది. డీకే అరుణకు రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు ఇవ్వడం ద్వారా మహిళలను సైతం ఆకట్టుకోవాలన్న ఆలోచనలో ఉన్నట్టు



చర్చ సాగుతోంది. మరి జాతీయ నాయకత్వం డీకే అరుణను అధ్యక్షురాలిగా నియమించిందంటే ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి.

# మహిళా సంఘాలకు కేంద్రం 15 లక్షల వడ్డీ లేని రుణం ఇవ్వాలి : ఎమ్మెల్సీ కవిత



హైదరాబాద్, ఏప్రిల్ 9 (ప్రజాకలం ప్రతినిధి) :మహిళలకు స్వావలంభన కల్పించడానికి కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదని, మహిళా సంఘాలకు రూ. 15 లక్షల వరకు వడ్డీ లేని రుణాలను కేంద్ర ప్రభుత్వం అందించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. కార్పొరేట్ కంపెనీలకు రూ. 16.5 లక్షల మేర రుణమాఫీ చేసిన కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి మహిళలకు ఇవ్వడానికి మాత్రం మనసు రావడం లేదని ధ్వజమెత్తారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మాయమాటలు చెబుతూ మహిళలను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నదని మండిపడ్డారు.

బుధవారం నాడు తెలంగాణ మహిళా సాధికారత సమాఖ్య సంఘం సభ్యులు ఎమ్మెల్సీ కవితను తన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ కేసీఆర్ హయాంలో ఎప్పుడూ తాము అబద్దం చెప్పలేదని, మహిళా సంఘాలకు రూ. 5 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు ఇస్తున్నామనే చెప్పామని, కానీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం రూ. 20 లక్షల వరకు వడ్డీ లేని రుణం ఇస్తున్నట్లు అబద్దాలు చెబుతున్నదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా రూ. 5 లక్షల మేర వడ్డీ లేని రుణాలు ఇస్తున్నదని, కానీ అబద్దాలు చెప్పి మహిళలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నదని ధ్వజమెత్తారు. రాష్ట్రాలు ఏ చిన్న పని చేసినా కేంద్ర ప్రభుత్వం తమ భాగస్వామ్యం కూడా ఉందని చెప్పుకుంటుందని, ప్రతీ చిన్న పనికి నిధులు ఇచ్చే కేంద్ర ప్రభుత్వం మహిళలకు మాత్రం ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని నిందించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం రూ.5 లక్షల వరకు వడ్డీ లేని రుణం ఇస్తున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం రూ.15 లక్షల వరకు వడ్డీ లేని రుణం ఇవ్వాలని డిమాండ్ చేశారు. బ్యాంకులకు రుణాలు ఎగవేసి లూటీ చేసే పెద్ద పెద్ద వ్యాపారవేత్తలకు రూ. 16.5 లక్షల మేర రుణాలను కేంద్ర ప్రభుత్వం మాఫీ చేసిందని, కానీ మహిళలకు మాత్రం రుణాలు ఇవ్వడానికి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి మనసు రాకపోవడం శోచనీయమని అన్నారు. నిజంగా మహిళల అభివృద్ధి పట్ల చిత్తశుద్ధి ఉంటే మహిళల కోసం ప్రభుత్వం ప్రత్యేక పథకాలను ప్రకటించాలని సూచించారు. మహిళల సంక్షేమాన్ని విస్మరించిన కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం గ్యాసు ధరను రూ. 50 పెంచి గుదిబండను మోపిందని మండిపడ్డారు. అంతర్జాతీయంగా ధరలు తగ్గుతుంటే ఇక్కడ పెంచడమేంటని నిలదీశారు. ఎందుకు పెంచుతున్నారని ప్రశ్నిస్తే ప్రధాని మోదీ ఇంత గొప్పోడు అంత గొప్పోడు అని బీజేపీ నాయకులు అంటున్నారని, ఇలా ఇష్టమున్నట్లు ధరలు పెంచితే మోదీ ఎంత గొప్ప వ్యక్తి మాకేంటి అని అన్నారు. ఈ కార్యక్రమలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాయకులు మర్రిపల్లి మాధవి మరియు పెద్దయెత్తున మహిళలు పాల్గొన్నారు

# తమిళనాడే లక్ష్యంగా కమల దళం

చెన్నై : దక్షిణాదిలో పాగా వేసేందుకు స్కెచ్ వేస్తోంది బీజేపీ. అందులో భాగంగానే తమిళనాడులో గత కొన్నిరోజులుగా పొలిటికల్ డ్రామాకు తెరతీస్తోంది. తమిళనాడులో పాతమిత్రుడితో కలిసి అధికారమే లక్ష్యంగా పావులు కదుపుతోంది బీజేపీ.తమిళనాడులో ఏడాదిలోపే అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. అధికారంలో ఉన్న డీఎంకే కాంగ్రెస్ సహా మిత్ర పక్షాలు కలిసి ఈసారి కూడా కూటమిగా బరిలోకి వెళ్ళాలని భావిస్తోంది. ఇక నటుడు విజయ్ సొంత పార్టీని ఏర్పాటు చేసి తాను ఒంటరిగా పోటీ చేస్తానని ఇప్పటికే ప్రకటించారు. ముందుగా ఏఐడీఎంకేతో కలిసి పోటీ చేసి అధికార భాగస్వామ్యంతో డిప్యూటీ సీఎంగా ఉండేలా ఒప్పందం కుదిరినట్లు వార్తలు వచ్చాయి.. ఏపీలో టీడీపీ-జనసేన ఫార్ములా లోనే విజయ్ కూడా రాజకీయాల్లో తన ప్రయత్నాలను మొదలు పెడతారని జోరుగా చర్చ జరిగింది. అధికార ఆటఐను గద్దెదించేందుకు పక్కా ప్రణాళికతో వెళ్తోంది.తమిళనాడులో రాజకీయం రసవత్తరంగా మారింది.. అధికార డిఎంకె ను గద్దె దించడమే లక్ష్యంగా ప్రతిపక్షాలు గట్టి ప్రయత్నాలు చేస్తున్నాయి.. అందుకు గట్టి ఓటు బ్యాంకు కలిగిన పార్టీలతో కలిసి వెళ్తేనే అది సాధ్యమని విశ్లేషకులు చెబుతుంటే.. విపక్షాల వ్యూహాలను డిఎంకె మాత్రం ఏ మాత్రం లెక్క చేయడంలేదు. బీజేపీ ఈసారి దక్షిణాన కొట్టి తీరాలన్న కసితో చేస్తున్న ప్రయత్నాలు అన్నీ ఇన్ని కావు. అలా బీజేపీ వేస్తున్న ఎత్తులకు డీఎంకే ఎత్తుకు పైఎత్తు వేస్తూ.. జనంలో సెంటిమెంట్‌ను రెచ్చగొడుతూ ప్రతిపక్షాలకు ఎక్కడా అందడం లేదు.తమిళనాడులో పాగా వేయాలన్న ప్రయత్నాల్లో ఉన్న భారతీయ జనతా పార్టీ వ్యూహంతో ముందుకు వెళుతోంది. అయితే ఎక్కడో తేడాగా ఉందన్న చర్చ జరుగుతోంది. పొత్తు కోసం ఏఐడీఎంకే నుంచి దూరమైన అందరినీ కలిపేలా బీజేపీ ప్లాన్ చేస్తోందని తెలుస్తోంది. పొత్తులను సెట్ చేయడం.. మాజీ ముఖ్యమంత్రులు ఓ పన్నీర్ సెల్వం, పళనిస్వామి, శశికళను కలిపి బీజేపీ చేస్తున్న కూటమి ప్రయత్నాలకు ఏఐడీఎంకే షరతులు పెడుతోంది. అలా పెట్టె షరతుల్లో కొన్ని విషయాల్లో తగ్గుతున్నా మరి కొన్ని అంశాల్లో బీజేపీ ఏమాత్రం తగ్గడం లేదు.తమిళనాడులో ప్రధాన ప్రతిపక్షమైన ఏడీఎంకే సహా మరి కొన్ని పార్టీలను కలిపి కూటమిగా ఏర్పాటు చేసి అధికారంలోకి రావాలని బీజేపీ గట్టి ప్రయత్నాలు చేస్తోంది. ఐదేళ్ల వరకు రాష్ట్రంలో డీఎంకేతో సమానంగా బలమైన పార్టీగా ఉన్న ఏఐడీఎంకేలో చీలికతో కాస్త బలహీన పడింది. గతంలో జయలలిత జైలుకెళ్లిన సందర్భంలో నమ్మినబంటుగా ఉన్న ఓ పన్నీరు సెల్వం పార్టీ నుంచి బయటకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. అలాగే జయలలిత నచ్చులి శశికళ కూడా పార్టీకి దూరమైంది. మాజీ ముఖ్యమంత్రి ఎడపాడి పళనిస్వామి పార్టీని లీడ్ చేస్తున్నారు. మునుపటిల పార్టీకి బాగుండాలంటే ఈ ముగ్గురు కలవాల్సిన అవసరం ఉందని భావించిన బీజేపీ అందర్నీ కలిపే ప్రయత్నం మొదలుపెట్టింది.ఇటీవల పొత్తుల విషయంపై చర్చించేందుకు ఏఐడీఎంకే ప్రధాన కార్యదర్శి మాజీ ముఖ్యమంత్రి పలని స్వామి ఢిల్లీ వెళ్లి అమిత్ షా సహా పలువురు ముఖ్యనేతలను కలిశారు. అయితే ఆ సమయంలో బీజేపీకి ఏఐడీఎంకే తరఫున పళని స్వామి కొన్ని షరతలు పెట్టినట్టు తెలుస్తోంది. అందులో ముఖ్యమైనది తమిళనాడు బీజేపీ చీఫ్ గా ఉన్న అన్నమలైను ఆ బాధ్యతల నుంచి పక్కన పెట్టాలని విధించినట్టు తెలుస్తోంది. అందులో భాగంగానే ఇటీవల అన్నమలై పార్టీ చీఫ్ పదవికి రాజీనామా చేశారు. అలాగే ఏఐడీఎంకే పార్టీలోకి పన్నీరు సెల్వం మళ్లీ తీసుకొచ్చే ప్రతిపాదనను కూడా ఆయన విభేదించినట్లు తెలుస్తోంది. తమిళనాడులో జరిగిన ప్రధాని నరేంద్ర మోదీ పర్యటనలో పొత్తుల విషయమై మాట్లాడేందుకు మాజీ ముఖ్యమంత్రులు ఈపీఎస్-ఓపిఎస్ ఇద్దరికీ వేరువేరుగా మోదీ అపాయింట్‌మెంట్ ఫిక్స్ అయింది. ఓపిఎస్‌కూ కూడా అపాయింట్‌మెంట్ దక్కడం పట్ల ఈపిఎస్ కినుక వహించినట్టు తెలుస్తోంది.

# కేంద్ర పెట్రో సెస్ రాష్ట్రాలకు ఆర్థిక అన్యాయం: కేటీఆర్

హైదరాబాద్, ఏప్రిల్ 9 (ప్రజాకలం ప్రతినిధి) : కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రో, గ్యాస్ ధరలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కేంద్ర పెట్రోలియం మంత్రి హార్దీప్ సింగ్ పూరికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లేఖ రాశారు. ఇంధన ధరల పెంపు వలన దేశ పౌరుల జీవితాలు అతలాకుతలం అవుతాయని, భూటాన్, పాకిస్తాన్, శ్రీలంకలో కంటే ఇండియాలోనే పెట్రో రేట్లు ఎక్కువగా ఉన్నాయని పేర్కొన్నారు. అంతర్జాతీయంగా క్రూడ్ ధరలు తగ్గినా దేశంలో ధరలను కేంద్రం పెంచుకుంటూ పోతుందని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదేనా కేంద్రం చెప్పిన అచ్చే దిన్ అంటూ కేటీఆర్ ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వ పెట్రో సెస్ వలన రాష్ట్రాలకు జరుగుతున్న ఆర్థిక అన్యాయంపై తీవ్రంగా మండిపట్టారు. మినిమం గవర్నమెంట్, మాక్సిమం గవర్నన్స్ అన్న కేంద్ర ప్రభుత్వ నినాదం మాక్సిమం టాక్సేషన్, మినిమం రిలీఫ్ గా మారిందని ఎద్దేవా చేశారు. పెట్రో రేట్లను సెస్సుల రూపంలో పెంచుతూ మోడీ ప్రభుత్వం తీవ్రమైన ఆర్థిక దోపిడికి పాల్పడుతూ రాష్ట్రాల హక్కులను కబళిస్తోందని కేటీఆర్ ఆరోపించారు. వసూలైన సెస్సులతో మౌలిక సదుపాయాలను కల్పించకుండా తమ సొంత రాజకీయ అజెండా ప్రచారాల కోసం వినియోగిస్తున్నారని మండిపడ్డారు. పన్నుల్లో రావాల్సిన న్యాయమైన వాటాను రాష్ట్రాలకు ఇవ్వకుండా దేశ సమాఖ్య వ్యవస్థను నిర్వీర్యం చేసే కుట్రలకు మోడీ ప్రభుత్వం పాల్పడుతుందని విమర్శించారు. దేశ ఆర్థిక వ్యవస్థ పురోగతికి గణనీయంగా సహకరిస్తున్న తెలంగాణ వంటి రాష్ట్రాలు నిధుల కొరతతో అల్లాడుతుంటే అక్రమంగా వసూలు చేస్తున్న సెస్సులతో సమకూరుతున్న ఆదాయంతో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలపై పెత్తనం చెలాయిస్తుందన్నారు.



ఆకాశాన్నంటుతున్న పెట్రో ధరలపై కేంద్ర పెట్రోలియం,సహజ వాయువు మంత్రి హార్దీప్ సింగ్ పూరీ కి బహిరంగ లేఖ రాసిన కేటీఆర్, ఇంధన ధరల్లో ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన దేశాల్లో ఒకటిగా మనదేశం నిలిచిందని విమర్శించారు. భూటాన్, పాకిస్తాన్, ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిన శ్రీలంకలో కూడా పెట్రో, డిజిల్, ఎల్.పి.జి ధరలు భారత్ లో కంటే చౌకగా ఉన్నాయని ఎద్దేవా చేశారు. ఎల్పీజీ సిలిండర్ ధర రూ.1,100 దాటడం పేద, మధ్యతరగతి ఆడపడుచులకు భరించలేని భారంగా మారిందన్నారు కేటీఆర్. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉజ్వల యోజన ఒక క్రూరమైన జోక్ గా మారిందన్నారు. ఒకప్పుడు ఉజ్వల యోజన కింద సిలిండర్లు తీసుకున్న మహిళలు, పెరిగిన గ్యాస్ ధరలతో మళ్లీ కట్టెలపైనే వంట చేస్తున్నారని చెప్పారు. గతంలో అంతర్జాతీయంగా క్రూడ్ ఆయిల్ ధరలు 100 డాలర్లు దాటినప్పుడు కూడా ఇప్పటితో పోలిస్తే దేశంలో ఇంధన ధరలు తక్కువగా ఉన్నాయని, ఇప్పుడు క్రూడ్ ధరలు తగ్గినప్పటికీ ప్రజలపై భారం పెంచడం దేనికి సంకేతమని కేటీఆర్ ప్రశ్నించారు.

కేంద్ర ప్రభుత్వంలోని మంత్రులతో పాటు బిజెపి నేతలు అంతా గతంలో పెట్రో ధరలు తగ్గించమని ఆందోళన కార్యక్రమాలు చేసిన విషయాన్ని కేటీఆర్ తన లేఖలు ప్రస్తావించారు. కేంద్రం పెంచుతున్న పెట్రోల్ గ్యాస్ ధరల వలన పేద ప్రజల జేబులు ఖాళీ అవుతుండగా ఆయిల్ కంపెనీలకు వేలకోట్ల రూపాయలు చేరుతున్నాయన్నారు. ఎన్నికల సమయంలో ధరలు స్థిరంగా ఉంచి, ఓట్ల పండగ అయిపోగానే పెంచడం ప్రజల్ని వంచించడమే అని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మినిమం గవర్నమెంట్, మాక్సిమం గవర్నన్స్ అన్న కేంద్ర ప్రభుత్వ నినాదం “మాక్సిమం టాక్సేషన్, మినిమం రిలీఫ్”గా మారిందని విమర్శించారు. మోడీ చెప్పిన “అచ్చే దిన్” అంటే ఈఎంఐలు కట్టలేక, ఇంధన బిల్లుల భారం భరించలేక మిడిల్ క్లాస్ సతమతమవడం, సిలిండర్ తెచ్చుకోవాలా?, సరుకులు కొనుక్కోవాలా?అన్న మీమాంసలో పేదలు ఉడిపోవడం, రాష్ట్రాలు తమ స్వయంప్రతిపత్తిని కోల్పోవడమేనా అని కేటీఆర్ పశ్నించారు.

దేశంలోని కోట్లాది ప్రజల తరపున రాసిన ఈ లేఖలో, ప్రజల తరపున కొన్ని డిమాండ్లను కేంద్రమంత్రి ముందు కేటీఆర్ ఉంచారు. ఇంధన ధరల పెంపును వెంటనే ఉపసంహరించుకోవాలని, కేంద్ర ఎక్సైజ్ సుంకాలను గణనీయంగా తగ్గించి, రాష్ట్రాలకు ఇవ్వని సెస్‌లను పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అంతర్జాతీయ క్రూడ్ ధరలకు అనుగుణంగా పారదర్శక ధరల విధానం అమలు చేయాలన్నారు. ఇంధన పన్నులు, సెస్ వినియోగం, ఆదాయ వాటా వివరాలతో కూడిన శ్వేతపత్రం విడుదల చేయాలని, ఆర్థిక కేంద్రీకరణ విధానాలను విడనాడి, నిజమైన సహకార ఫెడరలిజాన్ని పునరుద్ధరించాలని సూచించారు. దేశ ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకోవాల్సిన సమయం కేంద్రప్రభుత్వానికి వచ్చిందన్నారు కేటీఆర్. ఆకట్టుకునే నినాదాల వెనుక దాక్కోవడం మాని, అసలైన పని చేయాలన్నారు.

# మళ్లా ఆగిన కేబినెట్ విస్తరణ



హైదరాబాద్, ఏప్రిల్ 9 (ప్రజాకలం ప్రతినిధి) : రేపోమాపో తెలంగాణ కేబినెట్ విస్తరణ విస్తరణ జరగబోతోందన్న ప్రచారం ఊపందుకున్న వేళ అదంతా ఉత్తిదేనన్న కొత్త ప్రచారం తెరమీదకొచ్చింది.నిజానికి పదిరోజుల ముందే.. మంత్రివర్గ విస్తరణపై నిర్ణయం ఫైనల్ అయిపోయిందనే ముచ్చట రాజకీయవర్గాల్లో బలంగా వినిపించింది. రాష్ట్ర కాంగ్రెస్ ముఖ్యులతో సమావేశమైన రాహుల్‌గాంధీ అందరి అభిప్రాయాలు తీసుకున్నారనీ, ఎప్రిల్ 3న మంత్రి వర్గ విస్తరణ ఉంటుందనీ.. హస్తం నేతలే లీకులిచ్చారు. కానీ, ఆ తేదీ దాటిపోయినా కేబినెట్ విస్తరణపై హైకమాండ్ నుంచి ఎలాంటి నిర్ణయమూ రాలేదు.. ప్రస్తుతం తెలంగాణ మంత్రిమండలిలో మరో ఆరుగురికి అవకాశం ఉంది. కానీ, ఆశావహుల సంఖ్య మాత్రం అరవై ఆరుకు మించి ఉండొచ్చు. పార్టీ పెద్దలు ఎంత ప్రయత్నించినా? జిల్లా ,సామాజిక సమీకరణలు ఎంత బేరీజు వేసుకున్నా? అంతమందిని ఈ ఆరుపదవుల్లో సర్దేయడం అంత వీజీ కాదు. అందుకే, విస్తరణ విషయంలో కాంగ్రెస్ పెద్దలు ఆచితూచి వ్యవహరిస్తున్నట్టు తెలుస్తోంది. ముఖ్యంగా కేబినెట్‌లో స్థానం కోసం కోసం రెడ్డి సామాజిక వర్గం నుంచి ఎక్కువగా పోటీ ఉంది. పరిస్థితి చూస్తుంటే.. ఆరు పదవుల్లో ఒకటి మాత్రమే రెడ్డి నేతకు ఇచ్చే అవకాశం ఉందట. దీంతో, ఎటూ తేల్చుకోలేని పరిస్థితుల్లో కాంగ్రెస్ హైకమాండ్ ఉందట. నల్గొండ జిల్లా నుంచి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, నిజామాబాద్ నుంచి సుదర్శన్‌రెడ్డి, హైదరాబాద్- రంగారెడ్డి జిల్లాల నుంచి మల్‌రెడ్డి రంగారెడ్డిలు.. బలంగా ప్రయత్నాలు చేస్తున్నారు. దీంతో వీరిలో ఎవరికి ఇచ్చినా మిగితావారి అసంతృప్తిని కంట్రోల్ చేయడం కష్టసాధ్యమైన విషయం. అందుకే విస్తరణవైపు జాగ్రత్తగా అడుగులు వేస్తోంది కాంగ్రెస్ హైకమాండ్.కేబినెట్‌లో సామాజిక సమతుల్యత అనే అంశం.. ఇప్పుడు కీలకంగా మారింది. బీసీ,ఎస్సీ, ఎస్టీ సాజిక వర్గాలకు చెందిన ఎమ్మెల్యేలు ఎవరికివారుగా హైకమాండ్‌కు లేఖలు రాస్తుండటం మంత్రివర్గ విస్తరణను మరింత సంక్లిష్టంగా మారుస్తోంది. వాకిటి శ్రీహరి, ఆది శ్రీనివాస్‌లపేర్లు బీసీ సామాజిక వర్గంనుంచి పరిశీలనలో ఉన్నట్టు ప్రచారం జరుగుతుండగా.. మాదిగ, లంబాడా ఎమ్మెల్యేలు తమకు కూడా అవకాశం ఇవ్వాలంటూ.. మూకుమ్మడిగా కాంగ్రెస్ హైకమాండ్‌కు లేఖలు రాశారు. ప్రాంతాలవారీగా విడిపోయిన నేతలు తమకు అవకాశం ఇవ్వాలం టూ ఢిల్లీవెళ్లి మరీ విజ్ఞాపనలు అందజేస్తున్నారు. ఇప్పటివరకూ హైదరాబాద్, రంగారెడ్డి నేతలకు కేబినెట్‌లో చోటు ఇవ్వలేదనీ.. ఈదఫా అవకాశం కల్పించాలనీ ఖర్గేను కలిసి మరీ విజ్ఞప్తి చేశారు ఆ ప్రాంత ఎమ్మెల్యేలు. ఓవైపు లేఖలు.. మరోవైపు విజ్ఞప్తులు ఇంకోవైపు సామాజిక లెక్కలు..

అంతకంతకూ పెరిగిపోతున్న ఆశావహులు వెరసి కాంగ్రెస్ హైకమాండ్‌కు ఏం చేయాలో పాలుపోవడం లేదన్న ముచ్చట వినిపిస్తోంది. అందుకే, కేబినెట్ విస్తరణను మరోసారి వాయిదా వేసినట్టు ప్రచారం జరుగుతోంది.మంత్రివర్గ విస్తరణపై జరుగుతున్న హడావుడి అంతా ఒకెత్తయితే.. సీనియర్ నేత జానారెడ్డి హైకమాండ్‌కు రాసిన లేఖ మరో ఎత్తు అన్నట్టుగా మారింది. హైదరాబాద్ రంగారెడ్డి జిల్లాకు ఛాన్సివ్వాలని ఖర్గేకు, కేసీ వేణుగోపాల్‌కు రాసిన లేఖలో విజ్ఞప్తి చేసిన ఈ సీనియర్ నేత.. నల్గొండ జిల్లాకు మూడో మంత్రి పదవి విషయంలో ఏవిధంగానూ స్పందించకపోవడం ఆసక్తిరేపుతోం ది. దీంతో, ఆ జిల్లానుంచి భారీ స్థాయిలో ఉన్న ఆశావహుల్లో ఆందోళన మొదలైందట. ఇప్పటికే ఆ జిల్లా నుంచి రాజగోపాల్‌రెడ్డి, అద్దంకి దయాకర్, పద్మావతి, శంకర్ నాయక్, బాలూనాయక్.. ఈ రేసులో ఉన్నారు. విస్తరణలో ఒక రెడ్డినేతకు అవకాశం ఇస్తామంటూ ఇటీవల రాష్ట్రనేతలకు చెప్పిన హైకమాండ్ పెద్దలు.. ఎవరికివ్వాలో తేల్చిచెప్పాలని అడిగారట. రాజగోపాల్‌రెడ్డికి ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేయగా కొందరు అభ్యంతరం వ్యక్తం చేయడంతో మళ్లీ మాట్లాడుదామంటూ.. మీటింగ్‌ను ముగించారంట పెద్దలు ఉమ్మడి వరంగల్ నుంచి దొంతి మాధవ రెడ్డి, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నుంచి పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. సుదర్శన్ రెడ్డి కోసం సీఎం రేవంత్‌రెడ్డి పట్టుబడుతుండగా, దొంతి మాధవరెడ్డి కోసం ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రయత్నాలు చేస్తున్నారట.ఇలాఎవరికివారు చేస్తున్న ప్రయత్నాలతో హైకమాండ్ కన్ఫ్యూజన్‌లో పడిపోయినట్టు తెలుస్తోంది. వేసుకున్న లెక్కలేవీ వర్కవుట్ కాకపోవడంతో.. ఎప్పటికప్పుడు నేడే విడదుల అనడం తప్ప కేబినెట్ విస్తరణ మాత్రం కార్యరూపం దాల్చేలా కనిపించడం లేదు. మరి ఈ ఎపిసోడ్‌ను ఏఐసీసీ పెద్దలు ఎన్నాళ్లు సాగదీస్తారన్నదే ఇప్పుడు పొలిటికల్ సస్పెన్స్‌గా మారింది.


విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ,
పాఠకుల విశేష ప్రజాదరణ పొందుతూ
విజయవంతంగా రెండు తెలుగు రాష్ట్రాలలో నడపబడుతున్న
'ప్రజాకలం' తెలుగు దినపత్రికకు
జర్నలిజంపై ఆసక్తి, తెలుగు భాష పట్ల అవగాహన కలిగి
వ్రాయడం, చదవడంతో పాటు ప్రస్తుత సమాజం పట్ల బాధ్యత
కలిగిన విలేకరులు అన్ని జిల్లాల నుండి బ్యూరో ఇన్‌చార్జ్‌లు, స్టాఫ్
రిపోర్టర్లు మండలాల వారిగా కావలెను.

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
తెలుగు దినపత్రిక

తెలంగాణలో జిల్లాల వారిగా ఇంఛార్జ్ కావలెను



సంప్రదించాల్సిన నంబరు:
+91 95535 39999

ఆంధ్రప్రదేశ్‌లో జిల్లాల వారిగా ఇంఛార్జ్ కావలెను

## బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

ఏర్గట్ల ఏప్రిల్ 09 (ప్రజా కలం)

వరంగల్‌లో ఈ నెల 27న జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని బుధవారం భారాస మండల అధ్యక్షుడు రాజపూర్ణానందం పార్టీ కార్యాలయంలో



సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు, మాజీ మంత్రి బాల్కొండ శాసన సభ్యుడు వేముల ప్రశాంత్ రెడ్డి సూచనల మేర భారాస పార్టీ రజతోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయడానికి చేపట్టాల్సిన ఏర్పాట్లపై ఈ సమావేశాన్ని నిర్వహించినట్లు తెలిపారు. 25 ఏండ్ల బీఆర్ఎస్ ప్రస్థానాన్ని రజతోత్సవ సభ ద్వారా భావితరాలకు స్ఫూర్తి కలిగించేలా జరుగనుందని చెప్పారు. కాంగ్రెస్ సంక్షేమ పథకాలు అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందని, కేసీఆర్ ప్రాధాన్యత, బీఆర్ఎస్ అవసరం ప్రజలకు తక్కువ సమయంలోనే తెలిసి వచ్చిందని వివరించారు. అన్ని గ్రామాల్లో బీఆర్ఎస్ జెండాని ఆవిష్కరించి సభకు హాజరై విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఉపేందర్ రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో అర్ధరాత్రి మిషన్ చబుత్ర

### - అర్ధరాత్రి రోడ్లపై అకారణంగా కనిపించిన వారికి పోలీసుల కౌన్సెలింగ్..

నిజామాబాద్ జిల్లా : ప్రతినిధి ఏప్రిల్ 09 (ప్రజా కలం)

నగరంలో రహదారులపై అర్ధరాత్రి వరకు హల్చల్ చేస్తున్న యువతను కట్టడి చేసేందుకు పోలీసులు రంగంలోకి దిగారు. అందులోభాగంగా మంగళవారం అర్ధరాత్రి ఆపరేషన్ చబుత్రా పేరుతో తనిఖీలు నిర్వహించారు. యువకులు అర్ధరాత్రి రోడ్లపై అకారణంగా కనిపిస్తే చర్యలు తీసుకుంటామని నార్త్ రూరల్ సీఐ శ్రీనివాస్ హెచ్చరించారు. ఆపరేషన్ చబుత్రాలో భాగంగా సిపి సాయి చైతన్య ఆదేశాల మేరకు మంగళవారం రాత్రి పట్టణంలోని పలు ప్రదేశాల్లో 50 మంది కానిస్టేబుల్ టీమ్ లతో పోలీసులు తనిఖీలు నిర్వహించారు. కారణం లేకుండా రోడ్లపై



తిరుగుతున్న ఎలాంటి పత్రాలు లేని 25 వాహనాలను సీజ్ చేసి పోలీస్ స్టేషన్కు తరలించినట్లు తెలిపారు. అర్ధరాత్రి సమయంలో ద్విచక్ర వాహనాలపై అనవసరంగా రోడ్లపై తిరిగే చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే రోడ్లపైన,గ్రౌండ్లో తిరుగుతున్న 25 మంది యువకులను పట్టుకొని, వారి తల్లిదండ్రులను పిలిపించి కౌన్సిలింగ్ చేసినట్లు తెలిపారు. ఇక నుంచి ఎవరైనా రాత్రి 10:30 గంటల తర్వాత షాప్ ఓపెన్ చేసిన, అలాగే ఎటువంటి డాక్యుమెంట్లు లేకుండా వెహికల్స్ రోడ్డు పైన తిరిగిన అర్ధరాత్రి సమయంలో ఎవరైనా వ్యక్తులు రోడ్ల పైన, గ్రౌండ్లో తిరుగుతూ అడ్డలు వేసిన వారిపైన చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో ఐదవ టౌన్ ఎస్ఐ గంగాధర్, లక్ష్మయ్య, మాక్లూర్ ఎస్ఐ రాజశేఖర్, నవీపేట్ ఎస్సై వినయ్ సిబ్బంది పాల్గొన్నారు.

## కత్తితో పొడుచుకొని వ్యక్తి ఆత్మహత్య



నిజామాబాద్ జిల్లా : ప్రతినిధి ఏప్రిల్ 09 (ప్రజా కలం)

కత్తితో పొడుచుకొని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన నగరంలోని రెండవ టౌన్ పరిధిలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్లితే... నగరంలోని హైమద్ పుర కాలనీకి చెందిన షేక్ రఫత్ (40) భార్య ముగ్గురు పిల్లలు ఉన్నారు. గత కొన్ని రోజులుగా ఆర్థిక ఇబ్బందుల తో బాధపడుతున్నట్లు తెలిపారు. ఈ మేరకు మంగళ వారం రాత్రి ఇంట్లో కత్తితో పొడుచుకొని ఆత్మ హత్యకు పాల్పడ్డాడు. ఈ మేరకు కుటుంబ సభ్యులు గమనించి హుటాహుటిన నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలిం చినట్లు తెలిపారు. చికిత్స పొందుతూ మంగళవారం అర్ధరాత్రి మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.

## నిజామాబాద్ డివిజన్ పరిధిలో రెండు కేసులలో జీవిత కారాగార శిక్ష మరియు ఓక కేసు లో సంవత్సరం పాటు శిక్షవిధించిన జిల్లా జడ్జి

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 09 (ప్రజా కలం)

రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో కర్రతో కొట్టగా చనిపోయిన వ్యక్తి కేసులో జీవితకాల కారాగార శిక్ష విధించిన జిల్లా జడ్జి తేది:14.02.2024 రోజున జరిగిన హత్య కేసు లో మృతుడు జలీల్ ఖాన్ ను నిందితుడు తంగళవాడి నర్సింగ్ఏ సోనూ చంద్రశేకర్ కాలనీలో గల కల్లుబట్టి వద్ద జరిగిన గొడవలో మృతుడినీ కర్రతో కొట్టాగా, మృతుడు అక్కడికక్కడే చనిపోవడం జరిగినది, ఈ కేసును సౌత్ రూరల్ CI సురేష్ కుమార్ విచారణ చేపట్టి కోర్టు కు పంపగా, కోర్టులో వాదోపవాదాలు నడిచిన తర్వాత గౌరవ కోర్టు వారు కేసు ను విచారించి నిందితునికి జీవితకాల కారాగార శిక్షను విధించడం జరిగినది.

## ముగ్పాల్ పిఎస్ పరిధిలో ఎస్ఐ పై తిరగబడి విధులకు ఆటంకపరిచిన వ్యక్తికి ఒక సంవత్సరం పాటు జైలు శిక్ష విధిస్తూ తీర్పునిచ్చిన జడ్జి!!

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 09 (ప్రజా కలం)

మోపాల్ గ్రామంలోని బహిరంగ ప్రదేశంలో మద్యం తాగుతున్న ఇద్దరు వ్యక్తులపై మోపాల్ SI సతీష్ చర్యలు తీసుకునే క్రమంలో మద్యం తాగుతున్న వ్యక్తులు మద్యం మత్తులో ఎస్సై పై దురుసుగా ప్రవర్తించడమే కాకుండా విధులకు ఆటంకపరచడంతో, అట్టి వ్యక్తులపై ఎస్ఐ కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపిన అనంతరం, కోర్టులో వాదోపవాదాలు నడిచిన తర్వాత గౌరవ కోర్టు వారు అట్టి వ్యక్తులకు ఒక సంవత్సరం పాటు జైలు శిక్ష విధిస్తూ ఈరోజు తీర్పునిచ్చారు.

# వీడీసీ అక్రమ కార్యకలాపాలపై ఉక్కుపాదంతో అణచివేస్తాము : సీపీ

నిజామాబాద్ జిల్లా ఏప్రిల్ 09 (ప్రజా కలం)

పోలీస్ కమిషనర్ పి సాయి చైతన్య పత్రిక ప్రకటన విడుదల చేస్తూ గ్రామాలలో జరిగే అన్యాయాలపై ఉక్కు పాదం మోపారు ఈ గ్రామాభివృద్ధి కమిటీలు , మత పెద్దల, కుల పెద్దల కమిటీలు అనుకుంటా దిక్కులేని వారికి పీడిస్తూ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న కమిటీలపై చర్య తీసుకున్నారు.. పోలీస్ కమిషనర్ పి సాయి చైతన్య మాట్లాడుతూ గత 15 సంవత్సరాలక్రితం కొన్ని గ్రామాలలో గ్రామాభివృద్ధి కోసం గ్రామభివృద్ధి కమిటీలు ఏర్పాటు చేసుకోవడం జరిగింది. గ్రామాలలో గ్రామాభివృద్ధి అవసరాలకు ప్రభుత్వం నుండి సహాయ సహకారాలు పొందకుండా తమ అవసరాలను తీర్చుకోవడం కోసం గ్రామాభి వృద్ధి కమిటీలను ఏర్పాటుచేసుకున్నారు. కాలక్రమేణ ఈ గ్రామాభివృద్ధి కమిటీ పేరుతో అభివృద్ధి కార్యక్రమాలను కాకుండా గ్రామాలలో జరిగే సివిల్ తగాదాలు, భూ తగాదాలు, వివాహ సంబంధ తగాదాలు అన్నద మ్ముల తగాదాలు, భార్యభర్తల తగాదాలలో వారిని పిలిపించి, అట్టి పంచాయితీలలో వారు విననియెడల వారికి దండుగా వేసి, చట్టం చేయవలసిన పనిని వారి చేతులోనికి తీసుకొని, వాళ్ళను పోలీస్ స్టేషన్ కు, న్యాయ స్థానాన్ని ఆశ్రయించకుండా గ్రామ ప్రజలను తాము చెప్పినవిధంగా వినాలని ఎవ్వరూకూడా పోలీస్ స్టేషన్, న్యాయస్థానాన్ని ఆశ్రయించరాదని లేనియెడల మా మాట వినని వారిని ఆ గ్రామం నుండి వెలివేస్తాము అని ,భయ బ్రాంతులకు గురిచేసి, గ్రామంలో డబ్బులు వసూలు చేయడానికి గ్రామాభివృద్ధి కమిటి పేరుతో బెల్టుషాపులు, కూల్ డ్రింక్ షాపులు, కిరాణ షాపు మరియు కోడిగ్రుడ్డు ధర పై యాక్షన్ (వేలం వేయడం) వేయడంలో ఎవరు ఎక్కువధర చెల్లిస్తారో ఆ వ్యక్తి మాత్రమే ఆ గ్రామంలో ఆ వస్తువులను అమ్మేటట్లు నియమముగా పెట్టి డబ్బులు వసూళ్ళు చేస్తారు. ఆ గ్రామంలో ఎప్పుడైన పంచాయితీలు నిర్వహించినప్పుడు ఇరువర్గాల నుండి డబ్బులు వసూళ్లు చేసి పంచాయితీలను నిర్వహిస్తారు. అట్టి డబ్బును విచ్చలవిడిగా ఖర్చుచేస్తారు. కావున గ్రామాభివృద్ధి కమిటి నిర్వహించే కార్యకలాపాలు పూర్తిగా చట్టవ్యతిరేకం. భాతర దేశంలో గల ఏ వ్యక్తి అయిన భారత ప్రభుత్వం చట్టాలను గౌరవించి ఆ చట్టాలకు లోబడే తమ కార్యకలాపాలు నిర్వహించాలి. ఎవ్వరికైన ఎలాంటి సమస్యలు వచ్చిన సంబంధిత శాఖలను సంప్రదించి ఆ శాఖ నుండి సహాయ సహకారాలు పొందాలి. కాని గ్రామాభివృద్ధి కమిటి వారు వాళ్లు చెప్పిందే శాసనం అని, చట్టం అని చెప్పి ప్రజలను భయబ్రాంతులకు గురిచేసి తప్పుద్రోవ పట్టిస్తున్నారు. ఎవ్వరికైనా ఈ గ్రామాభివృద్ధి కమిటీల వలన ఎలాంటి



ఇబ్బందుల వచ్చిన వారు తమ దగ్గరలోని పోలీస్ స్టేషన్ అధికారిని సంప్రదించగలరు. కావున భవిష్యత్తులో ఎవ్వరయిని ఇలాంటి బహిష్కరణలు చేసినట్లయితే వారిపై చట్టరిత్య కఠిన మైన చర్యలు తీసుకోబడును, ఎవ్వరిని కూడా ఉపేక్షించేది లేదు అని పోలీస్ కమిషనర్ పి సాయి చైతన్య హెచ్చరించారు.

# నిజామాబాద్‌లో డిజిటల్ లైబ్రరీ ప్రారంభం

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) ఏప్రిల్ 09: జిల్లా కేంద్ర గ్రంథాలయంలో నూతనంగా అందుబాటులోకి తెచ్చిన డిజిటల్ లైబ్రరీ విభాగాన్ని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు బుధవారం లాంఛనంగా ప్రారంభించారు. పోటీ పరీక్షలకు సన్నద్ధం అవుతున్న విద్యార్థిని, విద్యార్థులు, నిరుద్యోగ యువత కోసం ఇంటర్నెట్ సేవలతో కూడిన డిజిటల్ లైబ్రరీ కోసం కలెక్టర్ ప్రత్యేకంగా రూ. ఐదు లక్షల నిధులను సమకూర్చారు.

ఈ నిధులతో ఇంటర్నెట్ సదుపాయంతో కూడిన పది కంప్యూటర్లతో డిజిటల్ లైబ్రరీని నెలకొల్పారు. దీనిని ప్రారంభించిన సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పోటీ పరీక్షలకు సన్నద్ధం అవుతున్న అనేక మంది నిజామాబాద్ జిల్లాకు చెందిన యువతీ యువకులతో పాటు ఇతర జిల్లాల నుండి కూడా నగరానికి వచ్చి జిల్లా కేంద్ర గ్రంథాలయం సేవలను వినియోగించుకుంటున్నారని అన్నారు.
దీనిని దృష్టిలో పెట్టుకుని వారికి డిజిటల్ లైబ్రరీ కూడా అందుబాటులో ఉంచాలనే ఉద్దేశ్యంతో దీనిని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోటీ



పరీక్షలు, వివిధ ఉద్యోగ నియామకాలకు సంబంధించిన పరీక్షల మెటీరియల్ ను ఆన్లైన్ ద్వారా సేకరించుకునేందుకు డిజిటల్ లైబ్రరీ ద్వారా వీలు కలిగిందన్నారు. ఉద్యోగార్థులు దీనిని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ హితవు పలికారు. విద్యార్థులు, నిరుద్యోగ యువతకు అవసరమైన మరిన్ని బుక్స్, జర్నల్స్ ను సమకూర్చడంతో పాటు డిజిటల్ లైబ్రరీలో అదనపు కంప్యూటర్లను ఏర్పాటు చేయిస్తామని అన్నారు. జిల్లా గ్రంథాలయంలో స్థలం సరిపోవడం లేదని, ఈ సమస్యను అధిగమించేందుకు తక్షణమే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేపట్టేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ఇప్పటికే పాత డీఈఓ కార్యాలయంలోని పలు గదులను రీడిరగ్ రూమ్ గా వినియోగించుకోవడం జరుగుతోందని గుర్తు చేశారు. పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న వారి కోసం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, తదితరులు చొరవ చూపి గత నెలలో మధ్యాహ్న భోజన సదుపాయం సమకూర్చడం అభినందనీయమని అన్నారు. జిల్లా గ్రంథాలయం సేవలను వినియోగించుకుని ఇటీవలే సుమారు 160 మంది వరకు యువతీ యువకులు పోటీ పరీక్షలలో ప్రతిభను చాటి వివిధ శాఖలలో ప్రభుత్వ కొలువులు సాధించడం పట్ల కలెక్టర్ హర్షం వ్యక్తం చేశారు. ప్రస్తుతం డిజిటల్ లైబ్రరీ కూడా అందుబాటులోకి వచ్చినందున పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుంటూ మరింత మంది పోటీ పరీక్షలలో ప్రతిభ కనబరచాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా డిజిటల్ లైబ్రరీలో అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించిన కలెక్టర్, యువతీ, యువకులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, నిజామాబాద్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నగేష్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బుగ్గారెడ్డి, అధికారులు, సిబ్బంది రాజారెడ్డి, నరేష్ రెడ్డి, తారకం, రాజేశ్వర్, శ్రీకాంత్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నిజామాబాద్‌కు రూ.30 లక్షల విలువచేసే అంబులెన్స్




నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) ఏప్రిల్ 09:

అథాంగ్ టోల్ ప్లాజా వారు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద నిజామాబాదు జిల్లా మెడికల్, హెల్త్ డిపార్ట్మెంట్ వారికి 30 లక్షల విలువ చేసే అంబులెన్సు వాహనమును జిల్లా కలెక్టర్ అద్వర్యంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అంబులెన్సు జిల్లా ప్రజలకి ఉపయోగ పడేలా వినియోగించుకోవాలని డిఎం హెచ్ఓకు తెలిపారు. వీరి విధంగా మరిన్ని కంపెనీలు ముందుకు వచ్చి సిఎస్ఆర్ కింద ప్రజలకి ఉపయోగపడేలా కార్యక్రమాలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంత్, జిల్లా రవాణా శాఖ అధికారి ఉమా మహేశ్వర్, జిల్లా ఆరోగ్య శాఖా అధికారి రాజశ్రీ, జిల్లా ఇన్ఫర్మాటిక్స్ అధికారి మధు, ఐరాడ్ మేనేజర్ వర్ష, టోల్ గేట్ మేనేజర్ అనిల్, వారి సిబ్బంది విరాజ్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన సమస్యలు పరిష్కరించండి

### - గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమావత్ అంజయ్య నాయక్

**మహేశ్వరం, ఏప్రిల్ 09,(ప్రజా కలం)**

తెలంగాణ గిరిజన సమాఖ్య హైదరాబాద్ జిల్లా మహాసభ హిమాయత్ నగర్ లోని మగ్దు భవన్,రాజ్ బహదూర్ గౌర్ హాల్ లో గిరిజన సమాఖ్య రాష్ట్ర సీనియర్ నాయకులు రాత్లావత్ శంకర్ నాయక్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా తెలంగాణ గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమావత్ అంజయ్య నాయక్, సిపిఐ పార్టీ హైదరాబాద్ నగర సహాయ కార్యదర్శి యాదగిరి, గిరిజన సమాఖ్య రాష్ట్ర నాయకులు చందు నాయక్, గిరిజన సమాఖ్య రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి జర్పుల శివప్రచండ లు పాల్గొన్నారు... ఈ సందర్భంగా గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమావత్ అంజయ్య నాయక్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనులకు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను నెరవేర్చాలని గిరిజన సమస్యల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని దేశవ్యాప్తంగా గిరిజన చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం తీసుకువచ్చి సంపూర్ణంగా అమలు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం ఎస్టీ కమిషన్ ఏర్పాటు చేయాలని, ఖాళీగా ఉన్న ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని గిరిజన రిజర్వేషన్ సంపూర్ణంగా



అమలు చేయాలని గిరిజనులో ఉన్న అశాస్త్రీయ భావాలను రూపుమాపాలని గిరిజన సంస్కృతి సాంప్రదా యాలను కాపాడాలని పేర్కొన్నారు. ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ రుణాలు గిరిజనులకు అందడం లేదని సబ్సిడీ రుణాలు అందించి యువతకు ఉపాధి కల్పించాలని, విద్యార్థులకు ఇవ్వాల్సిన బకాయిలు విడుదల చేయాలని, గిరిజనులు ఉత్పత్తి చేసే ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించాలని తండాలలో, గూడెంలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని అభివృద్ధి కార్యక్రమాలతో పాటు మౌలిక వసతులు కల్పించాలని కోరారు... హైదరాబాద్ నగరంలో అనేకమంది గిరిజనులు అద్దె ఇంట్లో నివసిస్తూ కాలం గడుపుతున్నారని వారికి రేషన్ కార్డులతో పాటు ప్రభుత్వం ఇండ్లు, ఇండ్ల స్థలాలను ఇవ్వాలని లేకపోతే గిరిజన సమాఖ్య ప్రధాన పాత్రగా కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో హైదరాబాద్ నగరంలో భూ పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు.. గోర్ బోలి భాష పై రాష్ట్ర ప్రభుత్వం తీర్మానం అసెంబ్లీలో చేసి కేంద్రానికి పంపిందని వెంటనే కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగంలో ఎనిమిదో షెడ్యూల్లో చేర్చి న్యాయం చేయాలని లేకపోతే ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని గిరిజన సమస్యలపై పోరాడేందుకు సిద్ధంగా ఉండాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

అనంతరం మహాసభలో హైదరాబాద్ జిల్లా గిరిజన సమాఖ్య నూతన కమిటీ ని ఏకగ్రీ వంగా ఎన్నుక

గిరిజన సమాఖ్య హైదరాబాద్ జిల్లా అధ్యక్షులుగా నేనావత్ రూప్ సింగ్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా రమావత్ హరి నాయక్, జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులుగా నారాయణ , జిల్లా ఉపాధ్యక్షులుగా సేవ్యనాయక్, నేనావత్ రాజు నాయక్, శ్రీను నాయక్ సహాయ కార్యదర్శులుగా దస్రునా యక్, శీను నాయక్, జిల్లా కౌన్సిల్ సభ్యులుగా హరి నాయక్, కమ్లిబాయి, విజయ బాయి, అచ్చాలి బాయి లతో కూడిన 12 మందిని జిల్లా మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది..

## బెట్టింగ్‌లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

### - జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి

మెదక్ ఏప్రిల్ 09(ప్రజాకలం ప్రతినిధి)జిల్లాలో ఎవరైన క్రికెట్, ఇతర బెట్టింగ్‌లకు పాల్పడిన ప్రోత్సహించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వ్యవహరిస్తామని జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి హెచ్చరించారు.సులభంగా డబ్బు సంపాదించాలనే ఆలోచనతో యువత అధికంగా క్రికెట్ బెట్టింగ్ యాప్‌ల మోజులో పడి వారి బంగారు భవిష్యత్తును అంధకారం చేసుకోవడమే కాకుండా అప్పుల పాల్కె ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. ఈ రోజుల్లో ప్రపంచ వ్యాప్తంగా సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి సాధించడంతో ప్రతి ఒక్కరికి ఇంటర్‌నెట్ అందుబాటులోకి



రావడంతో పాటు, సోషల్ మీడియా సైతం యువతకు మరింత చేరువ అయింది. తద్వారా మోసగాళ్ళ మోసపూరితమైన ప్రకటనలు, సందేశాలకు యువత ఆకర్షితుల్కె సులభంగా డబ్బు సంపాదించాలనే లక్ష్యంగా ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్ ద్వారా క్రికెట్ బెట్టింగ్ లతో పాటు, ఇతరత్రా బెట్టింగ్‌ల వైపు యువత తొంగిచూడమే కాకుండా ఇంటి సభ్యులకు తెలియకుండా బెట్టింగ్ లో పెట్టుబడులు పెట్టి ఆర్థికంగా నష్టపోవడంతో పాటు కొన్ని సందర్భాల్లో యువత బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. ఈ బెట్టింగ్ భూతాన్ని కట్టడి చేయాల్సిన బాధ్యత మనందరిపై వుందని. దేశంలో ఐపియల్ సిజన్ ప్రారంభం అయింది. ఇది దృష్టిలో వుంచుకోని తల్లిదండ్రులు సైతం తమ పిల్లలపై నిఘా పెట్టాలని, క్రికెట్ మ్యాచ్‌లు ప్రసారం అయ్యే సమయాల్లో వారి ప్రవర్తతో పాటు, వారు సెల్‌ఫోన్లలో మాట్లాడే సంభాషణపై తల్లిదండ్రులు దృష్టి పెట్టాలని, పిల్లల ప్రవర్తనను గమనిస్తూ ఉండాలని సూచించారు. జిల్లా పరిధిలో బెట్టింగ్‌లను కట్టడి చేసేందుకు గాను పెద్దఎత్తున చర్యలు చేపట్టడం జరిగిందని, ఇందుకోసం ప్రస్తుతం పోలీసులకు అందుబాటులో వున్న టెక్నాలజీని వినియోగించుకోవడంతో పాటు, టాస్క్‌ఫోర్స్‌తో పాటు ఇతర ప్రత్యేక బృందాలను వినియోగించుకొవడం జరుగుతోందని తెలిపారు. జిల్లాలో ఎవరైన బెట్టింగ్‌లకు పాల్పడిన, పోత్సహించిన వారి పట్ల కఠినంగా చర్యలు తీసుకుంటామని,ఎవరైన బెట్టింగ్‌లకు పాల్పడినట్లుగా సమాచారం అందితే తక్షణమే స్థానిక పోలీసులకుగాని లేదా డయల్ 100కు జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712657888 సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ సూచించారు.సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.




## బడ్జెట్ లో బ్లాక్‌బస్టర్ స్మార్ట్ మొబైల్ పోకో సీ 71

హైదరాబాద్, ఏప్రిల్ 9 (ప్రజాకలం ప్రతినిధి):

ప్రముఖ టెక్ బ్రాండ్ పోకో లెటెస్ట్ వరిషన్, బడ్జెట్ స్మార్ట్‌ఫోన్ పోకో సీ 71 ను లాంచ్ చేసింది.అందరికి నచ్చేలా అతక్కువ ధరలో వినియోగ దారులకు అభిరుచులకు అనుగుణంగా ఈ ఫోన్ అందుబాటులోకి తీసుకు వచ్చినట్లు మార్కెటింగ్ హెడ్ దిగ్విజయ్ సింగ్ స్పష్టం చేశారు. కేవలం 6,499 ధరకు అత్యున్నత ఫీచర్లతో ఈ ఫోన్ మార్కెట్‌ను షేక్ చేసేలా ఉందని. పోకో సీ 71, 120Hz అడాప్టివ్ రిఫ్రెష్ రేట్ మరియు TUV రెయిన్‌ల్యాండ్ ట్రిపుల్ ఐ ప్రొటెక్షన్ కలిగిన భారీ 6.88 HD డిస్‌ప్లేతో సెగ్మెంట్‌లోనే బెస్ట్ వ్యూయింగ్ అనుభవాన్ని అందిస్తోంది. వెట్ టచ్ టెక్నాలజీ వల్ల తడి చేతులతోనైనా స్పష్టమైన టచ్ రెస్పాన్స్ అందుతుంది.శక్తివంతమైన ఆక్టా-కోర్ ప్రాసెసర్ తో పాటు 12GB డైనమిక్ రామ్ (**6GB** ఫిజికల్ +6GB వర్చువల్) వలన మల్టీటాస్కింగ్ సజావుగా సాగుతుంది. పోకో సీ 71, ఆండ్రాయిడ్ 15 అవుట్ ఆఫ్ ది బాక్స్ తో వస్తోంది. 4 ఏళ్ళ సెక్యూరిటీ,2ఏళ్ల అప్‌డేట్లు ఈ ఫోన్ ప్రత్యేకం అన్నారు. ఫోటో లవర్స్ కోసం 32 ఎంపీ డ్యూయల్ రియర్ కెమెరా, 8ఎంపీ ఫ్రంట్ కెమెరా ఈ ఫోన్ ప్రత్యేకం, కాగా పవర్ యూజర్ల కోసం 5200mAh బ్యాటరీ, 15 వాట్స్ ఫాస్ట్ ఛార్జింగ్ మరో అద్భుతం అన్నారు. ఇది IP52 స్ప్లాష్, డస్ట్ రెసిస్టెంట్ తో వినియోగదారులకు నమ్మకం పెంచుతోంది. ఇక డిజైన్ పరంగా, స్టైలిష్ గోల్డెన్ రింగ్ కెమెరా డెకో, స్ప్లిట్ గ్రిడ్ డిజైన్ తో ఆకట్టుకుంటోంది. బంగారం, నీలం, నలుపు రంగుల్లో అందుబాటులో ఉంది. కేవలం 8.26ఎంఎం సన్నని బాడీతో రూపొందించారు.పోకో ఇండియా కంట్రీ హెడ్ హిమాన్షు టాండన్ మాట్లాడుతూ, "పవర్, పనితీరు, ప్రైస్ ఈ మూడు పరంగా పోకో సీ 71 వినియోగదారులకు అసలైన విలువను అందిస్తుంది అన్నారు. ఆన్ లైన్ లో కూడా అందుబాటు లో ఉందని వెల్లడించారు.ఈ ఫోన్‌తో బడ్జెట్ కు స్టైల్, పవర్ రెండూ బోనస్‌గా రాబోతున్నాయి!

## 13 వ వార్డు లో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర



గజ్వేల్:09 ఏప్రిల్ 2025 ( ప్రజా కలం ప్రతినిధి) గజ్వేల్- ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ లోని 13వ వార్డులో మాజీ కౌన్సిలర్ షహనాజ్ సమీర్ మాజీ మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ సమీర్ ఆధ్వర్యంలో ఘనంగా జై బాపు జై భీమ్ జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర బుధవారం గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 13వ వార్డులో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ శాసనసభ్యులు డిసిసి అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు తూంకుంట ఆంక్ష రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగంపై చేస్తున్న దాడిని ఖండిస్తూ అఖిలభారత కాంగ్రెస్ దేశవ్యాప్తంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో మహాత్మా గాంధీ గారి శాంతియుత బాటలో బాబా సాహెబ్ అంబేద్కర్ చెప్పినట్టుగా అందరూ ఒక్కటే అందరికీ సమాన హక్కులు ఉండాలి అందరికీ స్వతంత్రంగా జీవించే హక్కు ఉంది అని చెప్పే రాజ్యాంగం యొక్క ఔన్నత్యం గురించి అందరికీ తెలియజేయాలని మతాల పేరున మనుషులను విడగొట్టకుండా అందరిని ప్రేమపూర్వకంగా కలిపే విధంగా రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రను కూడా చేపట్టారని ఆ యాత్రస్ఫూర్తిగానే గజ్వేల్ మున్సిపల్ లోని 13వ వార్డులో రాజ్యాంగ పరిరక్షణ యాత్రను చేయడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పేద ప్రజలకు ఎన్నో విధాలుగా ఆదుకుంటుందని ఎన్నో సంక్షేమ పథకాలను తీసుకువచ్చి ఇచ్చిన మాటను మన రేవంతన్న సర్కార్ నిలబెట్టుకుంటుందని పేదవాడి ఆకలికి ఆత్మగౌరవ ప్రతీకగా నేడు బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టారని రాబోయే రోజుల్లో ప్రజా సంక్షేమ పథకాలతో స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ భానుప్రియ, కరుణాకర్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు మొనగారి రాజు మండల అధ్యక్షులు సుఖేందర్ రెడ్డి యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రెసిడెంట్ అజహర్ టౌన్ ప్రెసిడెంట్ నేత నాగరాజు లతోపాటు గాడి పల్లి శ్రీనివాస్, కన్నా యాదవ్, పంజాల రాజు గౌడ్, సయ్యద్ షాహిద్, ఉడేమ్ శ్రీనివాస్ చెప్పియాల శేఖర్, కొండల్ రెడ్డి, జహంగీర్ , ఆంజనేయులు,వార్డు సభ్యులు మొహమ్మద్ ఉస్మాన్, చారి, నర్సింలు, కంశెట్టి కిషన్, సతీష్, బాబు జానీ ఉపేందర్, జమీల్, సమీర్, గుల్లపల్లి ప్రవీణ్, బాబా గౌడ్, జంగం గణేష్ గౌడ్, సాయి సంతోష్, మహేష్, బాలు, ఖాజా, లక్ష్మణ్ తో పాటు వార్డు మహిళలు ఉన్నారు

## పెంచిన వంట గ్యాస్ ధరను ఉపసంహరించుకోవాలి: సిపిఎం.




ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) కేంద్ర బీజేపీ ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ ధరను వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఎం కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం షాపూర్ నగర్ కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ బండపై రూ. 50ని వెంటనే ఉపసంహరించుకోవాలని మండల కమిటీ సభ్యులు, కామ్రేడ్ బి సత్యం కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. షాపూర్ రైతుబజార్ నుండి శుభం హెూటల్ వరకు నిరసన ర్యాలీ అనంతరం షాపూర్ ప్రధాన రోడ్ పై నిరసన వ్యక్తం చేస్తూ రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ ధర రూ: 50కి పెంచడం మూలంగా గ్యాస్ ధర రూ:876 నుండి రూ: 905 పెరగడం మూలంగా పేద, మధ్యతరగతి ప్రజలపై తీరని భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 11 సంవత్సరాల కాలం నుండి పెట్రోల్, డీజిల్ ధరలతో పాటు గ్యాస్ ధరను ఇష్టానుసారం పెంచడం వల్ల ప్రజలపై మోయలేని భారం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే అనేక నిత్యవసర వస్తువులు పెరిగిన ధరలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలపై ములిగే నక్కపై తాటి పండు పడ్డ చందంగా ధరల మీద ధరలు పెరిగి తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలపై గ్యాస్ బండ భారం మోపటం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. అంతర్జాతీయ వ్యాప్తంగా ఆయిల్ ధరలు తగ్గుముఖం పట్టినప్పటికీ దానికి అనుగుణంగా పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను తగ్గించాల్సిన మోడీ ప్రభుత్వం ఆయిల్ కంపెనీల లాభాల కోసం ప్రజలపై భారాలు మోపుతున్నారని ఆరోపించారు. పెంచిన గ్యాస్ ధరలను తగ్గించేంతవరకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు ఈ.దేవదానం డి.కరుణాకర్, రావుల స్వాతి, ఖలీల్, జి వెంకన్న, భాష దుర్గనాయక్, యాదవరెడ్డి, నర్సింహులు, గోపి, సాధులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్ఎస్ యూఐ 55వ ఆవిర్భావ వేడుకలు:గొల్ల జాన్



ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి)తెలంగాణ ఎన్.ఎస్.యూ.ఐ 55వ ఆవిర్భావ దినోత్సవాన్ని కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఐడిపిఎల్ చౌరస్తాలో విద్యార్థి నాయకుడు గొల్ల జాన్ ఆధ్వర్యంలో ఎన్.ఎస్.యూ.ఐ స్థాపకులు, భారత మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ చిత్రపటానికి పుష్పార్చన చేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా బొంగునూరి కిషోర్ రెడ్డి మాట్లాడుతూ... ఎన్.ఎస్.యూ.ఐ 55 ఏళ్ల చరిత్రలో విద్యార్థుల హక్కుల కోసం, సామాజిక సేవల కోసం ఎన్నో పోరాటాలు చేసిందన్నారు. ఆ తత్వాన్ని అనుసరిస్తూ మనం యువతగా సమాజంలో మార్పు తీసుకురావాలన్నారు. ఈసందర్భంగా గొల్ల జాన్ మాట్లాడుతూ...మొదట విద్యార్థుల సమస్యలే పరిష్కారం ఏజెండాగా పెట్టుకొని పని చేస్తున్న కార్యకర్తలకు, విద్యార్థులకు మరియు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న ప్రతి ఒక్క ఎన్ ఎస్ యుఐ సైనికులకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈచారిత్రాత్మక రోజున, విద్య, సమానత్వం ప్రజాస్వామ్య ఆదర్శాల ద్వారా విద్యార్థులను శక్తివంతం చేయడానికి దివంగత ఇందిరా గాంధీ దృష్టి నుండి పుట్టిన నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా (NSUI) స్థాపనను మేము జరుపుకుంటున్న అందుకు మాకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. అందరికీ సరసమైన, మరియు నాణ్యమైన విద్య కోసం ఎల్లప్పుడు పోరాడుతూ భారతదేశ విద్యార్థుల గొంతుగా NSUI నిలుస్తుంది అని తెలిపారు. అలాగే, విద్యా రంగంలో విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ఎన్.ఎస్.యూ.ఐ ఎల్లప్పుడూ ముందుండిందని, నిరుద్యోగ సమస్య, ఫీజుల భారం, విద్యా నాణ్యత వంటి అంశాలపై పోరాటం కొనసాగుతుందని గొల్ల జాన్ తెలిపారు. "ఎన్.ఎస్.యూ.ఐ ఒక్క రాజకీయ వేదిక కాదు, ఇది ప్రతి విద్యార్థి కోసం ఉన్న న్యాయ పోరాట వేదిక," అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బొంగునూరి కిషోర్ రెడ్డి, తెలంగాణ ఎన్ఎస్‌యుఐ నాయకులు కె.పృధ్వీ, ఎం.సాయి కిరణ్, అనూప్ ఉనియాల్, కుత్బుల్లాపూర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మౌనీష్ యాదవ్, ఉపాధ్యక్షుడు అరుణ్ కుమార్ గౌడ్, సీనియర్ యువజన కాంగ్రెస్ నాయకులు వెంకటేష్ బిల్లా, శ్రీశైలం యాదవ్, టోనీ తదితరులు పాల్గొన్నారు.

## పి. జె.కుటీరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభించిన జగద్గిరిగుట్ట ఇన్స్పెక్టర్ కె.నరసింహ

ప్రజాకలం/కుత్బుల్లాపూర్ (ప్రతినిధి)

వేసవి తాపాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజలకు చల్లటి త్రాగునీరు అందించడమే లక్ష్యంగా పి.జె. కుటీరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం కైలాష్ హిల్స్ కమాన్ వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా జగద్గిరిగుట్ట సిఐ నరసింహ విచ్చేసి చలివేంద్రాన్ని ప్రారంభించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రజల దాహార్తి తీర్చడమే లక్ష్యంగా ఏర్పాటు చేసిన చలివేంద్రం ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు, ఎస్. ఐ.అప్పారావు మాట్లాడుతూ.. యువత సమాజిక సేవా కార్యక్రమాల్లో ముందు ఉండాలని ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని పిజి కుటీరం ఫౌండేషన్ సభ్యుల సేవలను అభినందించారు. ఈకార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు వాసాల సాయితేజ, ముత్యపాగ శ్రీశైలం, నామా మోహన్, శ్రీకాంత్, ప్రవీణ్ రెడ్డి, దుర్గతో పాటు ధాత రంజిత్ రెడ్డి, స్థానిక పాత్రికేయులు వాసాల బాలరాజ్, ఎల్లంపల్లి నర్సింహులు, రాగాల ఆనంద్, జెల్ల శివ, గోపిశెట్టి అనిల్, సోమిరెడ్డి, బబ్లూ తదితరులు పాల్గొన్నారు.



## జగద్గిరిగుట్ట డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ బదిలీ

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్లో డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న ఇన్స్పెక్టర్ ఎమ్. అంజయ్య బదిలీపై ఎస్ఓటి రాజేంద్రనగర్ జోన్ కు బుధవారం బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో సైబర్ క్రైమ్ లో పనిచేస్తున్న ఇన్స్పెక్టర్ పి.నరేందర్ రెడ్డి జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ కు డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ గా రానున్నారు. సైబరాబాద్ కమిషనర్ ఆఫ్ పోలీస్ అవినాష్ మహంతి ఈ మేరకు బదిలీ ఉత్తర్వులు జారీచేశారు. నగరంలో మొత్తం 11 మంది ఇన్స్పెక్టర్లను బదిలీ చేసినట్లు పోలీస్ కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు.

## నవీపేట్ పీఎస్ పరిధిలోని భర్తను హత్య చేసిన భార్యకు జీవిత ఖైదు విధించిన జిల్లా జడ్జి

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 09 (ప్రజా కలం)

నవిపేట్ మండలం జన్నపల్లి గ్రామానికి చెందిన ముక్కల సాయిలు, భార్యపై అనుమానంతో, నిత్యం శారీరక, మానసిక చిత్రహింసలకు గురిచేసేవాడు. రోజు మద్యం తాగివచ్చి, మద్యం మత్తులో భూతులు తిడుతు మానసిక ప్రశాంతలేకుండా చేసేవాడని భావించిన భార్య, భర్తను కడతేర్చాలని నిర్ణయించుకుని 11.04.2024 రాత్రి పదకొండు గంటల సమయంలో మద్యమ్మత్తులో నిద్రిస్తున్న భర్తను రెండు చేతులతో గొంతు నులిమి హత్యచేసింది. చీరతో ఉరి వేసి ఆత్మహత్యగా చిత్రీకరించింది. సాక్షుల వాంగ్మూలాలు నమోదు చేసిన సేషన్స్ కోర్టు, ఇతర దృవీకరించుకున్న పత్రాలు, వస్తుగత సాక్ష్యం ను పరిగణలోకి తీసుకుని ముద్దాయి మక్కల రేఖ తన భర్తను హత్య చేసిందని నిర్ధారిస్తు హత్య నేరంకుగాను ఆమెకు జీవితకాల కారాగార శిక్ష, సాక్ష్యాలను తారుమారు చేసినందున సెక్షన్ 201 ప్రకారం ఏడేళ్ళ కఠిన జైలుశిక్ష విధించారు. రెండు శిక్షలు ఏకకాలంలో అనుభవించాలని జడ్జి ఆశాలత తీర్పులో పేర్కొన్నారు.

# మన చరిత్ర, రాజ్యాంగాన్ని మార్చే కుట్ర

## జైబాపు జైభీమ్ జైసంవిధాన్ కార్యక్రమంలో పాల్గొన్న మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణానాయక్ బొక్క జంగారెడ్డి, ఏనుగు జంగారెడ్డి

కందుకూరు, ఏప్రిల్ 09,(ప్రజా కలం)

భారత అత్యున్నత రాజ్యాంగాన్ని మార్చేందుకు బీజేపీ కుట్ర చేస్తుందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ నేతలు ఆరోపించారు.మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి



కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు కందుకూరు మండలం కొత్తగూడ, జైతారం, పులిమామిడి గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి జైబాపు జైభీమ్ జైసంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణానాయక్, బొక్క జంగారెడ్డి, ఏనుగు జంగారెడ్డి, బొక్క జంగారెడ్డి, వెంకటేష్ గౌడ్, రాణాప్రతాప్ రెడ్డి, డైరెక్టర్లు విష్ణువర్ధన్ రెడ్డి, ప్రశాంత్, సురేందర్, సులేమాన్ పాల్గొన్నారు.మహేశ్వరం మండలం చిన్నతూర్ప, పెద్దమ్మతండా, నల్లచెరువుతండా, మాణిక్యమ్మగూడ గ్రామాల్లో జరిగిన జైబాపు జైభీమ్ జైసంవిధాన్ కార్యక్రమాల్లో జిల్లా మాజీ ఛైర్మన్ తీగల అనితారెడ్డి, మార్కెట్ కమిటీ వైఎస్ చాకలి యాదయ్య, డైరెక్టర్లు అల్లె భిక్షపతి, ఆలయ చైర్మన్ అల్లె కుమార్, ఆవుల యాదయ్య, నందిగామ నరసింహ, విఠల్ నాయక్, పొలెపల్లి శ్రీనివాస్, మంత్రి అంజయ్య పాల్గొన్నారు.

# హైదరాబాద్ లో రీనల్ డినర్వేషన్ థెరపి సెంటర్,హై బీపీ కి వైద్యం

## - కిమ్స్ సన్ షైన్,మెడ్ట్రానిక్ ఇండియా మధ్య ఒప్పందం



సికింద్రాబాద్: ఏప్రిల్ 9 ప్రజా కలంప్రతినిధి

హై బీపీ కారణంగా అనారోగ్యం తప్పదని వైద్యులు చెబుతున్నారు. బీపీ సమస్య ఉంటే సైలెంట్ కి వెళ్ళారని ప్రాణాలకు ప్రమాదాలు పొంచి ఉందని డాక్టర్లు హెచ్చరించారు. బీపీ సమస్య కారణంగా కిడ్నీలు ఇతర అవయవాలపై తీవ్ర ప్రభావం చూపి ప్రాణాలు పోయే ప్రమాదం పొంచి ఉందన్నారు. సమస్యకు పరిష్కారం చెప్పేందుకు వైద్యులు కొత్త సేవలను అందుబాటులోకి తీసుకొచ్చారు. హై బీపీ కారణంగా కిడ్నీలపై ప్రభావం చూపకుండా లేజార్ ట్రీట్మెంట్ చేసి అక్కడి నరాలను చతికిల పడేలా చేయడమే ఈ వైద్యం ప్రత్యేకత. మై డ్రానిక్ ఇండియా కిమ్స్ ఆస్పత్రి సంయుక్తంగా ఈ వైద్య సేవలు అందిస్తున్నట్లు కిమ్స్ డైరెక్టర్లు డాక్టర్ భాస్కర్ డాక్టర్ గురువారెడ్డి వెల్లడించారు. బీపీ సమస్య ఉన్నవారు 4 అంతకంటే ఎక్కువ మందులు వినియోగించడం వలన ఆ సమస్యను అధిగమించలేక పోయే సందర్భంలో మాత్రమే ఈ వైద్యము అందిస్తామని స్పష్టం చేశారు. కేవలం కిడ్నీ వద్ద నరాలకు లేజర్ ట్రీట్మెంట్ చేసి శరీరంలోని మిగతా అవయవాలపై ఎటువంటి ప్రభావం లేకుండా ఉండేలా చూడడమే ఈ వైద్యం ప్రత్యేకత. ఈ వైద్యానికి సుమారు తొమ్మిది లక్షల ఖర్చు అవుతుందని వైద్యులు వెల్లడించారు. ఈ వైద్యం ఒక రకమైన తెరపి అని భారత దేశంలో తొలిసారిగా కిమ్స్ సన్ షైన్ ఆసుపత్రి ఆధ్వర్యంలో రోగులకు అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. ఐసిఎంఆర్ లెక్కల ప్రకారం 30 శాతం మంది యుక్త వయసు పై పడిన వారిలో హై బీపీ సమస్య కనిపిస్తోందని తెలిపారు. మందులతో బీపీని కంట్రోల్ చేయలేని పరిస్థితుల్లో మాత్రమే ఈ వైద్యానికి వెళ్లాల్సి వస్తుందని డాక్టర్లు సూచించారు. ఈ కార్యక్రమంలో మెట్రోనిక్ వైస్ ప్రెసిడెంట్ మన్దీప్ సింగ్ కుమార్, కిమ్స్ ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్లు డాక్టర్ భాస్కరరావు, డాక్టర్ గురవారెడ్డి శ్రీధర్ వారి బృందం పాల్గొన్నారు.

# మంతుర్ గ్రామంలో శ్రీ నల్ల పోచమ్మ విగ్రహ ప్రతిష్ట

## మొక్కలు చెల్లించుకున్న గ్రామస్తులు

సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి ఏప్రిల్ 09.

పోచమ్మ తల్లి దేవాలయం నూతనంగా నిర్మించి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం గత మూడు రోజులుగా అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. రాయపోల్ మండలం మంతూర్ గ్రామంలో శ్రీ పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట ఉత్సవాలను అంగరంగ వైభవంగా ఆలయ కమిటీ నిర్వహిస్తున్నారు. చివరి రోజైన మూడవ రోజు బుధవారం ఉదయం 9:30 గంటలకు ఆవాహిక దేవతాపూజ, జపాసనం, గర్తసంస్కారం, ఉదయం 9:47 నిమిషాలకు యంత్ర ప్రాణ ప్రతిష్ట కళాన్యాగం, న్యాసహవనం, బలిప్రధానం, జయాదులు దృక్ బలి, పూర్ణాహుతి, మంగళ హారతులు, తీర్థ ప్రసాదం, మరియు అన్నదాన కార్యక్రమం జరుపబడినవి. సాయంత్రం బోనాలు తీయుట, పోతరాజుల విన్యాసాలతో కోలాహలంగా ఉత్సవాలు నిర్వహించారు. ఈ ఉత్సవాలలో



భక్తులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని పోచమ్మ తల్లికి వారి మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామ ప్రజలందరూ పాడిపంటలతో, ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషంగా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పేరుకే చలివేంద్రం నీళ్లు లేని వైనం

## ప్రచారం అర్బటమే,పరువు తీసేలా? చలివేంద్రం







కంటోన్మెంట్: ఏప్రిల్ 9 ప్రజా కలం ప్రతినిధి..

వేసవి తాపం నుంచి ఉపషమనం కావాలి అంటే కాస్త చల్లని నీళ్లు తాగాలి. అందుకోసం చలి వేంద్రాలు ఏర్పాటు చేసి ప్రయాణికులు,స్థానికుల దాహం తీర్చుతున్నారు. ఇక కాటోన్మెంట్ నియోజక వర్గంలో స్థానిక కాంగ్రెస్ చోటా నేత చలివేంద్రం ఏర్పాటు చేసి పెద్ద ఎత్తున ప్రచారం చేశారు. ఆయన చేసే ఈ పనిని స్థానిక ఎమ్మెల్యే శ్రీ గణేష్ సైతం మద్దతు తెలిపి చలివెంద్రాలను ప్రారంభించారు. పట్టుమని పదిరోజులు గడవక ముందే ఆ చలివేంద్రంలో తాగేందుకు నీళ్లు లేవని స్థానికులు మండిపడ్డారు. చలివేంద్రంలో ఏర్పాటు చేసిన వాటర్ క్యాన్ లను చూసిన పాదాచారునికి చేదు అనుభవం ఎదురైంది. పేరుకు మాత్రం పెద్ద ఎత్తున ప్రచారంచేసుకుని, కబోయే కార్పొరేటర్ అని చెప్పుకుంటున్న ఆయన దాహం తీర్చలేక విఫలం అయ్యారని ఆరోపనలు వెళువెత్తున్నాయి. ఇక ఎమ్మెల్యే ప్రారంభించిన ఈ చలి వేంద్రాల్లో దాగునీరు లేదన్న అవపవాడు సైతం అయనకు తప్పడం లేదు. ఈ గల్లీ నేత చేసిన పనికి ఎమ్మెల్యే జవాబు చెప్పే పరిస్థితి నెలకొన్నదని స్థానిక కాంగ్రెస్ నేతలు సైతం మండిపడుతున్నారు.. అయ్యా మీరు చేసిన ఈ పనికి మీరే బాద్యులు కావాలి కానీ ఎమ్మెల్యే కు చెడ్డపేరు తీసుకురావొద్దని స్థానిక కాంగ్రెస్ కార్యకర్తు డిమాడ్ చేస్తున్నారు.

# రాజ్యాంగ పరిరక్షణ మా ధ్యేయం - ఉజ్మా షకీలా

కూకట్ పల్లి, ఏప్రిల్ 09, ప్రజా కలం ప్రతినిధి:

రాజ్యాంగ పరిరక్షణ తమ ధ్యేయమని, రాజ్యాంగ మార్పులు ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోమని కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఏఐసిసి ఇచ్చిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్, కార్యక్రమాన్ని బుధవారం కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ ఆధ్వర్యంలో కెపిహెచ్ బి కాలనీ లో ఘనంగా నిర్వహించారు. ముందుగా రోడ్ నెంబర్ వన్ లో ఉన్న గాంధీజీ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అక్కడినుంచి రమ్య గ్రౌండ్ వరకు పెద్ద ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి, మల్కాజ్గిరి పార్లమెంటు ఇన్చార్జి పట్నం సునీత రెడ్డి, కార్యక్రమం ఇంచార్జ్ ఉజ్మా షకీలా మాట్లాడుతూ రాజ్యాంగ పరిరక్షణ తమ ధ్యేయమన్నారు. మహాత్మా గాంధీని రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ను అవమానిస్తూ కేంద్ర హెూం మంత్రి అమీషా చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకొని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మోడీ పాలనలో సామాన్యుడు బతికే పరిస్థితి లేదని ధ్వజమెత్తారు. రాజ్యాంగ పరిరక్షకులు గా ఉండాల్సిన మోడీ రాజ్యాంగాన్ని మారుస్తానని చెప్పడం హాస్యాస్పదమన్నారు. ఈ కార్యక్రమం తో పాటు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను తెలంగాణ వ్యాప్తంగా ఇంటింటికి తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమం సంవత్సరం పాటు కొనసాగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు టిపిసిసి అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం, ఏ బి బ్లాక్ పట్లోళ్ల నాగిరెడ్డి, తూము వేణు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, దండగులు యాదగిరి, పుష్ప రెడ్డి, ప్రతాప్ రెడ్డి, మరియు డివిజన్ అధ్యక్షులు మరియు బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ మహిళ అధ్యక్షురాలు, కాంగ్రెస్ యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## కంటోన్మెంట్ లో ఏరులై పరుతున్న మురుగు నీరు

# స్వచ్ఛ అవార్డు అందుకేనా?



కంటోన్మెంట్: ఏప్రిల్ 9 ప్రజా కలం ప్రతినిధి..

కంటోన్మెంట్ బోర్డు పనితీరుకు అవార్డులో ఎందుకు ఇస్తారో తెలుసా? ఇదిగో ఇలా మురుగునీరు పారినందుకు స్వచ్ఛ అవార్డులు ఇస్తున్నట్లు తెలుస్తోంది? పరిశుభ్రత పచ్చదనం కోసం ఇవ్వాల్సిన అవార్డులు, ఈ మురుగు నీరుకు దక్కుతాయి అని అనుమానం రేకెత్తిస్తోంది? కంటోన్మెంట్ నియోజకవర్గం ఏడో వార్డు పరిధిలోమురుగు ఏరులయి పారుతోంది. స్థానిక ఏడో వార్డులో కనిపిస్తున్న మురుగునిరే అందుకు నిలువెత్తు నిదర్శనం. రోడ్డుపై ఏరులై పారుతున్న ఈ మురుగు నీరుకు పరిష్కారం లేదా అని స్థానికులు కంటోన్మెంట్ బోర్డ్ అధికారులను ప్రశ్నిస్తున్నారు? ఇక కంటోన్మెంట్ నియోజకవర్గంలో సానిటైజేషన్ అధికారులు నిద్రమత్తులో ఉన్నారని ఈ మురుగునీరు స్పష్టంగా చెబుతోంది. ఏరులై పారుతున్న ఈ మురుగునీరుకు కంటోన్మెంట్ సానిటేషన్ అధికారులకు ఎటువంటి సంబంధం లేనట్లు అధికారులు వ్యవహరిస్తున్నారని తెలుస్తోంది. ఇలా మురుగునీరు పారుతూ వీధుల్లో కంపు కొడుతున్న అధికారులకు మాత్రం చీమకుట్టినట్లు అనిపించడంలేదా అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. మరోవైపు నెల రోజుల క్రితమే ఇక్కడ రోడ్డు వేసి రాకపోకలకు సౌకర్యం కల్పించారు, కానీ ఇప్పుడు ఆ రోడ్లు మురుగునీరు పారేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందని స్థానికులు ఆరోపించారు. గతంలో గృహాలక్ష్మి కాలనీలో డ్రైనేజీ సమస్య పరిష్కరిస్తే,ఆ సమస్య కాస్త స్థానిక మహేంద్ర హిల్స్ లోని ప్రభుత్వ బిసి బాలుర వసతి గృహానికి తాకిందని తెలుస్తోంది. బాలుర వసతి గృహంలోనికి డ్రైనేజీ నీరు పొంగిపొర్లడం దుర్వాసన రావడం తో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ దుర్గంధం వలన బాలురు ప్రభుత్వ పాఠశాలలో నివసించే పరిస్థితి లేదని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు మురుగునీరు మరొకవైపు దుర్గంధంతో పిల్లలు రోగాల బారిన పడుతున్నారని ఉపాధ్యాయులు అధికారులకు ఫిర్యాదు చేశారు. ఇక కంటోన్మెం ట్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తీసుకొస్తామని గొప్పలు చెప్పిన ప్రజా ప్రతినిధులు అటువైపు ఒక్క అడుగు కూడా వేయలేదు. వారు చెబుతున్నది మాటలు, పన్నుల్లో చూపడం లేదని తెలుస్తుంది. గతంలో నామినేటెడ్ మెంబర్గా పనిచేసిన రామకృష్ణ సుమారు 300 కోట్ల రూపాయలతో కంటోన్మెంట్ నియోజకవర్గంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఆ పనులు ఎక్కడ దాకా వచ్చినాయో కూడా తెలియని పరిస్థితి. ఆ నిధులు ఎక్కడికి మళ్ళించారు ఏం చేశారన్న విషయం పై అధికారులు వివరణ ఇవ్వాల్సి ఉంది. ఇక కంటోన్మెంట్ బోర్డుకు స్వచ్ఛత అవార్డ్స్ ఎలా వస్తున్నాయి అంటే ఈ మురుగునూరు అని చెప్పాల్సి వస్తుంది. స్వచ్ఛ భారత్ మిషన్ అవార్డ్స్ నిర్వాహకులు ఈ మురుగునీరును చూస్తే అవార్డ్స్ ను వెనక్కి తీసుకోక తప్పదని తెలుస్తుంది. స్వచ్ఛభారత్ అవార్డ్స్ లో కూడా కంటోన్మెంట్ సానిటైజేషన్ అధికారులు తప్పుతోవ పట్టిస్తున్నాని ఇస్తున్నారా? అన్న అనుమానం తరిమీదికి వస్తుంది. ఇప్పటికైనా అధికారులు,ప్రజా ప్రతినిధులు ఈ మురుగు నీటి సమస్యలకు పరిష్కారం చూపాల్సిన అవసరం ఉందని కోరుతున్నారు. లేదంటే కంటోన్మెంట్ బోర్డు ముందే ఈ మురుగును దుర్గం దాన్ని వేసి నిరసన చెప్పేందుకు అటు విద్యార్థులు ఇటు స్థానికులు సిద్ధమవుతామని హెచ్చరించారు.



## బి జె ఆర్ నగర్ లో జై బాపూ జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం

# హాజరైన మైనంపల్లి



మల్కాజిగిరి,ఏప్రిల్09(ప్రజా కలం ప్రతినిధి)

ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని బి జే ఆర్ నగర్ లో కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం జై బాపూ జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు,ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఎం ఎ ఫహీం లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను వివరిస్తూ పేదలకు 500 కే గ్యాస్ సిలిండర్ ను, ఉచిత కరెంటును,ఎన్నికల ముందు చెప్పని విషయమైనా పేద బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం సన్నబియ్యం అందించడం,రైతు భరోసా, రైతు రుణమాఫీ ఇలాంటి కార్యక్రమాలను సంవత్సర కాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు అశోక్ రెడ్డి,బీకే శ్రీనివాస్,సత్యమూర్తి,బాబు, సత్యనారాయణ,డివిజన్ అధ్యక్షులు ఉమేష్ సింగ్, సంపత్ గౌడ్,ప్రవీణ్,వినోద్ యాదవ్,పిట్టల శ్రీనివాస్,సంతోష్ రాందాస్, యాదవ్,ఫరీద్,ఇస్తారి,ఆశ, ప్రభ,రోజారమణి శారద,లాస్య,రాహుల్, కిషోర్, రంగమ్మ,,నరేష్ పార్థసారథి,సలీమ్,ఎండి అక్తర్,ఏం డీ మసీద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల దాహాన్ని తీర్చేందుకే చలివేంద్రాలు

## - మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు





మల్కాజిగిరి,ఏప్రిల్ 09 (ప్రజాకలం ప్రతినిధి)

ప్రజల దాహాన్ని తీర్చేందుకే చలి వేంద్ర అల్లా ఏర్పాటు అని మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు తెలిపారు. మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని మల్కాజిగిరి చౌరస్తాలో గోగికర్ అరుణ్ కుమార్,మేరేజ్మెంట్ డివిజన్ పరిధిలోని మధుర నగర్ లో శంకర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాలను మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు బుధవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చలివేంద్రా లను ప్రజల దాహం తీర్చేందుకు బాటసారుల కోసం ఏర్పాటు చేయడం ఎంతో అభినందిం చదగ్గ విషయమని, శంకర్ గత 30 సంవత్సరా లకు పైబడి చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందిస్తున్నా నని తెలిపారు. ఈ కార్యక్రమం లో కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్,మల్కాజ్ గిరి ఇంచార్జ్ లక్ష్మీకాంత్ రెడ్డి,ఎ బ్లాక్ ప్రెసిడెంట్ అశోక్ రెడ్డి,బికె శ్రీనివాస్ సీనియర్ నాయకుడు చంద్రశేఖర్, డివిజన్ ప్రెసిడెంట్లు సంపత్ గౌడ్,వినోద్ యాదవ్,పిట్టల శ్రీనివాస్, శంకర్, ఆలేటి సాయి బాబా,యువరాజ నాయకులు చరంజీత్ గౌడ్,సాయికిషోర్,సురేష్ సింగ్, సయ్యద్ మబ్బు,పిట్టల నాగరాజు, నిరుగొండ వినయ్, సంజు, నిరుగొండ నరేందర్, ఇస్తారు, పార్థసారథి, నరేష్, కృష్ణ,మహిళ నాయకులు శారద, నజియా,లక్ష్మి,శారద, తదితరులు పాల్గొన్నారు.

# కోచ్చెరువు తండాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ



మెదక్ ఏప్రిల్ 09 (ప్రజాకలం ప్రతినిధి)

మెదక్ జిల్లా హవేలీ ఘణపూర్ మండలంలోని కోచ్చె రువు తండాలో ఎమ్మెల్యే మైనపల్లి రోహిత్ రావు బుధవారం పర్యటించారు. తండాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ చేసి అనంతరం తండాలోని ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మెదక్ పట్టణం ఆటోనగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన బాలాజీ హాస్పిటల్ ను ఎమ్మెల్యే మైనపల్లి రోహిత్ రావు ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోహిత్ రావు మాట్లాడుతూ నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం చాలా సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులో మెదక్ నియోజకవర్గని మరింత అభివృద్ధికి కృషి చేస్తానని వారు తెలిపారు.







## మార్పు తీసుకొస్తామన్న కాంగ్రెస్ స్పష్టమైన

# మార్పు తీసుకొచ్చిందా?

### -వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చలేక పోతున్న ప్రభుత్వం

### - మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

మహేశ్వరం, ఏప్రిల్ 09,(ప్రజా కలం)

మార్పు తీసుకొస్తామన్న కాంగ్రెస్ స్పష్టమైన మార్పు తీసుకొచ్చిందా? అని మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ప్రశ్నించారు. మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మహేశ్వరం నియోజకవర్గంలోని ఆర్కేపురం డివిజన్, ఎన్టీఆర్ నగర్ (జిహెచ్ఎంసి పరిధి 20 వ డివిజన్ )లో గడచిన 10 సంవత్సరాలుగా మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికీ నీరు నిరంతరంగా అందింది. కానీ కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, గడిచిన 3 నెలలుగా నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడిందని అన్నారు. ఈ మండువేసవిలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుండగా, అధికారులు నిర్లక్ష్యం వహించడం బాధాకరం. ప్రజలు నిలదీసిన తర్వాతే అధికారులు స్పందించాల్సి వస్తుందా? అని అన్నారు. ప్రజల ఆకాంక్షల మేరకు మార్పు తీసుకొస్తామన్న ప్రభుత్వం, కనీసంగా తాగునీటి లాంటి ప్రాథమిక అవసరాలను కూడా తీర్చలేని పరిస్థితిలో ఉంది. అయినా ఇప్పుడు అయినా అధికార యంత్రాంగం కళ్లతెరిచి, తక్షణమే తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్కే పురం డివిజన్ సంబంధించిన పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కన్నవారికి బరువైన కాశమ్మ

## ముదిమి వయస్సులో వేదన



కంటోన్మెంట్: ఏప్రిల్ 9 ప్రజా కలం ప్రతినిధి..

కన్నవారు కాదన్నారు, అందరూ ఉన్నా అనాధలా మారిన ఆ తల్లి అనాధలా మారింది. ఆ తల్లి గోసను పట్టించుకునే నాధుడే లేరు. సొంత వాళ్లే వద్దనుకున్నారు, పేగు బంధానికి పోలీస్ స్టాప్ పెట్టారు. ప్రాణాలు ఉన్నప్పుడే నరకం ఏంటో చూపిస్తున్న ఆ కసాయి బిడ్డలు తల్లిని ఒంటరిని చేసి హైదరాబాదు నడిబొడ్డున వదిలేసి వెళ్లారు. కన్న కొడుకులు కాదని మనవడి నుంచి హైదరాబాదు గాంధీ ఆస్పత్రి ముందు వదిలేసి వెళ్లిన వైనం అందరిని కంటతడి పెట్టిస్తోంది. ముదిమి వయసులో అండగా ఉండాల్సిన ఆ తల్లిని ఒంటరిని చేసి కన్నీరే మిగిల్చారు. దీనితో దిక్కులేని ఆ తల్లి రోడ్డు మీదే జీవనం సాగిస్తోంది. తినడానికి తిండి లేదు తాగడానికి నీళ్లు లేవు శరీరం సహకరించని పరిస్థితి ఆ తల్లి వేదనను చూసిన స్థానికులు అండగా నిలిచి ఆహారాన్ని పెడుతూ,తాగునీరు ఇవ్వడంతో కాస్త ఓపికగా మాట్లాడుతూ తన వివరాలను పంచుకుంది. నా అన్న వారే తనను వదిలేసారని అందరూ ఉండి అనాధగా మారిన కాశమ్మ నారాయణఖేడ్ పట్టణానికి చెందిన మహిళగా చెప్పుకుంటుంది. తనను వదిలేసిన కుటుంబ సభ్యులు తిరిగి తనను తీసుకెళ్లేందుకు వస్తారని కళ్ళు కాయలు కాసేలా ఎదురుచూసిన వారు రావడం లేదు, తన సమస్య తీర్చేవారు లేరని వాపోయింది.

ప్రాణం విడిచిన తర్వాత చితికి అగ్గి పెడతారని తెలుసు కానీ ప్రాణం ఉండగానే తన శరీరానికి అగ్గిపెట్టి ప్రాణాలు తీస్తున్నట్లు ఆమె బోరున విలపించింది. తల్లిదండ్రులు సంపాదించిన ఆస్తి కోసం పోరాటం చేసిన వారు వారిని కాపాడుకొని చివరి క్షణాల్లో అండగా నిలిచి వారి ఆశల నెరవేర్చిన వారు ఇలా రోడ్లపై వదిలేసి దిక్కులేని పక్షుల చేయడం ఏ మేరకు సమంజసమని సమాజం ప్రశ్నిస్తోంది. నీ తల్లి సమస్యను చూసిన స్థానికులు ఆమెకు అండగా నిలిచి సేవలంది స్తున్నారు, తోచిన సాయం చేస్తున్నారు. కన్నవారే కర్కషంగ వ్యవహరిస్తున్న వారిపై ప్రభుత్వ అధికారులు కఠినంగా చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. మరోవైపు దీనస్థితిలో ఉన్న ఈ తల్లి పై దయచూపి తలదాచుకునేందుకు అవకాశం కల్పించాలని కోరుతున్నారు. చివరి క్షణాలను సంతోషంగా గడిపేందుకు కావలసిన సాయం అందించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **Kalakonda Ramakrishna**, Printed at M/s. Swetha Offset Printers, H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State and Published from H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State, Editor: **Kalakonda Ramakrishna**, RNI. Regn.No. TELTEL/2010/33275, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com